Pubilshed from VIJAYAWADA

PRGI NO : APTEL/2012/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




VIJAYAWADA | సంపుటి : 14 | సంచిక : 252 | గురువారం | ఫిబ్రవరి 5, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 14 | Issue No :252 | Thursday | 5 FEBRUARY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన రద్దు

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం**

**న్యూఢిల్లీ :** గతేడాదిలో మణిపూర్‌లో విధించిన రాష్ట్రపతి పాలన రద్దైంది. బుధవారం రాష్ట్రపతిపాలన రద్దు చేస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేశారు. ఈమేరకు బుధవారం తాజా ప్రకటన వెలువడింది. 'రాజ్యాంగంలోని ఆర్టికల్ 356లోని క్లాజు (2) ద్వారా ఇచ్చిన అధికారాలను వినియోగించుకుని భారత రాష్ట్రపతి అయిన నేను (ద్రౌపది ముర్ము) ఫిబ్రవరి 13, 2025 మణిపూర్ రాష్ట్రానికి సంబంధించి ఆ ఆర్టికల్ కింద జారీ చేసిన ప్రకటనను నేను ఫిబ్రవరి 4న 2026న రద్దు చేస్తున్నాను' అని ప్రకటన పేర్కొంది.

- మిగతా 2లో..



## మైక్రో ఎంట్రప్రెన్యూర్లుగా వెనుకబడిన వర్గాలు

**సాస్కీ నిధులతో బీసీ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం**

- ఆదరణ -3 ద్వారా ఆధునిక పరికరాల పంపిణీకి చర్యలు
- బీసీ సంక్షేమశాఖ పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :** వెనుకబడిన వర్గాలను మైక్రో ఎంట్రప్రెన్యూర్లుగా, ఎంఎస్ఎం ఈలుగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ తయారుచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఆదరణ 3 పథకం ద్వారా కులవృత్తుల వారీగా ఆధునిక పరికరాలను పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. సచివాలయంలో బుధవారం బీసీ సంక్షేమశాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్ల నిర్మాణంతో పాటు అక్కడ సురక్షిత తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రూ.60 కోట్ల సాస్కి నిధులతో రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్ల నిర్మాణం చేపట్టాలని సీఎం సూచించారు. 814 బీసీ సంక్షేమ హాస్టళ్లలో రూ.17 కోట్ల వ్యయంతో మార్చిలోగా ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. దీంతో పాటు హాస్టళ్లలో శానిటేషన్‌తో పాటు విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యా బోధన సహా అన్ని అంశాల్లోనూ బెస్ట్ ప్రాక్టీసెస్ అనుసరించాలని సూచనలు ఇచ్చారు.

2 లో

## బిజెపి అధ్యక్షురాలిగా ఒక్క మహిళ లేదు

**రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే**



**న్యూఢిల్లీ :** రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వంపై రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. సభలో బుధవారం ఆయన మణిపూర్‌పై మాట్లాడారు. మణిపూర్ రాష్ట్రంలో 200 మంది చనిపోయారు. 70 వేల మంది నిరాశ్రయులయ్యారు. మణిపూర్‌ను ఓ మిలటరీ జోన్‌గా మార్చేశారు అని ఖర్గే ఆరోపించారు. ఈ సందర్భంగా ఖర్గే మోడీని ఎద్దేవా చేశారు. 'పోర్చుగల్ నుంచి భారతదేశానికి రావడానికి వాస్కోడిగామాకు 11 నెలలు పట్టిందని చరిత్ర చెబుతుంది.

- మిగతా 2లో..

## జమ్మూకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

**ఇద్దరు ఉగ్రవాదులు మృతి**



**జమ్మూకాశ్మీర్ :** జమ్మూకాశ్మీర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు మృతి చెందారు. వారు జైషే మహ్మద్‌కు చెందినవారుగా అధికారులు గుర్తించారు. అధికారులు తెలిపిన వివరాల మేరకు ... జైషేకు చెందిన ఇద్దరు ఉగ్రవాదులకు సంబంధించి నిఘా సమాచారం అందడంతో భద్రతా దళాలు, సీఆర్‌పీఎఫ్ బలగాలు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో ఎన్‌కౌంటర్ ప్రారంభమైంది. అనంతరం మిలిటెంట్లు పారిపోయారు. ఉదంపూర్ ప్రాంతంలోని గుహల్లో వారు ఉన్నట్టు సమాచారం అందడంతో మళ్లీ గాలింపు చేపట్టారు. గుహలో ఉన్న వారిపై కాల్పులు జరపడంతో ఇద్దరు మిలిటెంట్లు చనిపోయారని, వారిలో ఒకరు పాక్ జాతీయుడు కాగా మరొకరు స్థానిక వ్యక్తి అని పేర్కొన్నారు. వారి నుంచి ఎం4 కార్బైన్ రైఫిల్స్, ఏకే-47 రైఫిల్స్, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.



## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే గెలిపించండి

- మున్సిపల్ ఎన్నికల తరవాత రైతుభరోసా
- రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం
- తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్
- తెలంగాణ తల్లి మన సోనియమ్మ
- మిర్యాలగూడ ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి

**ప్రజాభూమి ప్రతినిధి, మిర్యాలగూడ :** రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదు.. విజయాన్ని అడ్డుకోలేరని అన్నారు. మిర్యాలగూడ మండలం గూడూరులో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన - ప్రజా విజయోత్సవ' సభలో సీఎం ప్రసంగించారు. రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్ల పాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి. ప్రస్తుతం రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నాం. సన్న బియ్యం వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్‌కే ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

- మిగతా 2లో..

## చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ భేటీ



- తాజా రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చ
- వైకాపా కుట్ర రాజకీయాలను తిప్పికొట్టడంపై దృష్టి

**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** ఏపీ సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ భేటీ ముగిసింది. సుమారు రెండున్నర గంటలపాటు వారిద్దరూ సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న తాజా రాజకీయ పరిణామాలపై చంద్రబాబు, పవన్ మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. కుల రాజకీయాలను వైకాపా రెచ్చగొడుతోందని.. ఆ కుట్రలను ఎదుర్కొనేందుకు, ఆ పార్టీ ట్రాప్‌లో పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని నేతలిద్దరూ నిర్ణయానికి వచ్చారు. దీనికోసం అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు.

2 లో

## రాష్ట్రంలో జంగిల్ రాజ్యం నడుస్తోంది

- అంబటి, జోగి రమేష్ ఇళ్లపై దాడులే నిదర్శనం
- ఏడాదిన్నర కాలంగా ప్రజలను మభ్యపెడుతున్న బాబు
- తిరుమల నెయ్యిలో జంతువు కొవ్వు అంటూ దుష్ప్రచారం
- దేవుడంటే భయం, భక్తి లేకుండా రాజకీయాలు
- కులమతాలను రెచ్చగొట్టేలా ఫ్లెక్సీల ఏర్పాటు అభ్యంతరకరం
- అంబటి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సిఎం జగన్



2 పేజీలో..

## బడ్జెట్ కసరత్తులో ఆర్థిక మంత్రి పయ్యావుల

- వివిధ శాఖల అధికారులతో ప్రీ-బడ్జెట్ సమాలోచనలు
- ఐదుశాఖలకు చెందిన మంత్రులతో రసు భేటీలు
- 14న బడ్జెట్ సమర్పణకు ముమ్మరంగా కసరత్తు

2 లో..



**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** ఈనెల 14వ తేదీన 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ కసరత్తు ముమ్మరంగా సాగుతోంది. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నేతృత్వంలో ఆ శాఖ అధికారులు ఈ ప్రక్రియను వేగవంతం చేశారు. బడ్జెట్ కసరత్తులో భాగంగా ఆర్థిక మంత్రి వరుసగా ప్రీ-బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నారు.

# సంపాదకీయం

### గాడితప్పుతున్న పార్లమెంట్

## సమావేశాలు !



పార్లమెంట్ సమావేశాలు గాడి తప్పాయి. సభలో చర్చలకు ఆస్కారం లేదు. రూల్స్ పాటించడం లేదు. అటు ప్రభుత్వం, ఇటు విపక్షం రెండు పక్షాలు కూడా పంతాలకు పోతూ ప్రజాధనాన్ని, సమయాన్ని వృధా చేస్తున్నాయి. పోడియంలోకి దూసుకుని రావడం, అరవడం, కేకలు పెట్టటం సభనుంచి వెళ్లిపోవడం ఏ రకమైన ప్రజాస్వామ్యమో కాంగ్రెస్ చెప్పాలి. గత మూడు రోజులుగా ఇదే తంతు సాగుతోంది. గతంలో లాగానే ఈ బడ్జెట్ సమావేశాల్లో కూడా ఇది కనిపిస్తోంది. సమస్యలను చర్చించడానికి ఉన్న పద్ధతులను వదిలేసి కాంగ్రెస్ సభాస్తంభన అస్త్రాన్ని ఉపయోగించుకుంటోంది. కేవలం సభా కార్యక్రమాలకు అవరోధం లేదా, అంతరాయం కల్పించడం ద్వారా సభా కార్యక్రమాలు సాగకుండా చేస్తోంది. గతంలో అనేక సందర్భాల్లో ఇదే పద్ధతిని అవలంబించింది. సాధారణంగా బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ, ఆ తరవాత బడ్జెట్‌పై చర్చలు ప్రధానంగా ఉంటాయి. ఈ సందర్భంగా ఏదేని అంశాన్ని చర్చించే అవకాశం ఉంటుంది. కానీ కాంగ్రెస్ చర్చ కోరుకోవడం లేదు. కేవలం రచ్చనే కోరుకుంటోంది. దీంతో ప్రచారం వస్తుందన్న ధీమాలో ఉంది. ఇకపోతే ప్రధానంగా మాజీ ఆర్మీ చీఫ్ నరవణె పుస్తకం ఆధారంగా చైనా సరిహద్దుల్లో పరిస్థితులు, అమెరికాతో ఒప్పందం పైనా చర్చించాలని రాహుల్ లేదా కాంగ్రెస్ కోరుకుం టోంది. అయితే దీనికి కొన్ని రూల్స్ ఉన్నాయి. ఈ మేరకు చర్చకు ప్రతిపాదించి, చర్చ చేయవచ్చు. ఇకపోతే అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రభుత్వం ప్రకటన చేయకముందే కాంగ్రెస్ యాగీ చేస్తోంది. ఇంతకాలం ట్రేడ్ డీల్ జరగనందుకు మోడీపై దుమ్మెత్తి పోసారు. మన సమస్యలపై పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పుడు ట్రేడ్ డీల్ కుదరగానే అదేదో ద్రోహం జరిగినట్లుగా లేదా మోడీ అమెరికాకు అమ్ముడు పోయినట్లుగా ఆరోపిస్తున్నారు. పార్లమెంటులో ప్రభుత్వం ప్రకటనకు సిద్దంగా ఉన్న సమయంలోనే సమావేశాల్లో రచ్చ చేయడం కాంగ్రెస్÷-కే చెల్లింది. అమెరికా -భారత్ మధ్య వాణిజ్య ఒప్పందం జరిగిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్సోషల్ మీడియాలో ప్రకటించటం, ఆ తరువాత మన ప్రధాని మోడీ అవునన్నట్టుగా ట్రంప్‌నకు ధన్యవాదాలు చెప్పకోవటం జరిగింది. భారతదేశ ఆత్మగౌరవాన్ని, ఆర్థిక ప్రయోజనాలను పరిరక్షించేదిగా ఉన్నదీ లేనిదీ చర్చిస్తే తెలుస్తుంది. ఏకపక్షంగా అదనపు సుంకాలు విధించటం దగ్గర నుంచి మన ఆర్థిక వ్యవస్థను అవహేళన చేయటం దాకా ట్రంపు సాగించిన బెదిరింపులపై భారత్ ఓపిక పట్టింది. యూరోపియన్ యూరియన్‌తో ఒప్పందం కుదరగానే ఇప్పుడు ట్రంప్ దిగివచ్చారు. అయితే దీనిని సానుకూలంగా చూడాల్సి విపక్షాలు ప్రభుత్వం లొంగిపోయిందని విమర్శలకు దిగడం ఎంతవరకు సమంజసమో సమాధానం చెప్పాల్సిందే! దేశ అవసరాలను బట్టి, అవకాశాలను బట్టి మనం వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు చేసుకోవటం సాధారణ విసయం. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఇదే చేస్తుంది. నిజానికి అహంకారపూరితంగా అమెరికా అధ్యక్షుడు బెదరింపు ధోరణితో వ్యవహరించారు. మన దేశం చౌకగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుంటే- వద్దని అడ్డం పడ్డాది. మన దేశ రైతాంగాన్ని దారుణంగా దెబ్బ తీసేవిధంగా తన వ్యవసాయోత్పత్తులను దిగుమతి చేసుకోవాలని ఒత్తిడి తెచ్చారు. మనం ఏయే దేశాలతో వాణిజ్య సంబంధాలను కలిగి ఉండాలో, కూడదో అదే నిర్దేశించాలని చూశారు. . ఇలాంటి తలబిరుసు పెత్తనానికి భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ తలవొంచకూడదని నిర్ణయించి, ఇంతకాలం ట్రేడ్ డీల్‌ను పక్కన పెట్టింది. పాకిస్తాన్-ఇండియా యుద్ధాన్ని తానే ఆపానని ట్రంప్ అనేకసార్లు ప్రకటించుకున్నా, భారత్‌పై సుంకాలను భారీగా విధించినా, అక్రమ వలసల పేరిట భారతీయులకు సంకెళ్లు వేసి, దేశంలో దించిపోయినా- భారత్ ఓపిక పట్టింది. ఇప్పుడు కూడా ట్రంప్ ప్రకటించేదాకా ఒప్పందంపై మనం ముందుకు రాలేదు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి ఎన్నికయ్యాక- తన దారిలోకి రాని దేశాలపై ఎడాపెడా సుంకాలు విధించటం ఒక వ్యూహంగా ఎంచుకున్నాడు. కెనడా, బ్రిటన్, దక్షిణ కొరియా వంటి మిత్రదేశాలపైనా, రష్యా, చైనా వంటి పోటీ దేశాలపైనా విరుచుకుపడ్డాడు. సుంకాల విధింపుతో ఆయా దేశాల వాణిజ్యానికి తాత్కాలికంగా నష్టం కలిగించారు. అయితే ధరలు పెరిగి అమెరికా పౌరులకు కూడా అంతే సమస్య ఎదురవుతుంది. దీంతో, ట్రంప్ దూకుడుకు వ్యతిరేకంగా అమెరికాలోనూ పెద్దఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. సుంకాలు ఎదుర్కొన్న అనేక దేశాలు సైతం అదే పద్ధతిలో సమాధానం చెప్పాయి. నీకు మేమంత దూరమో మాకు నువ్వూ అంతే దూరం అని సమాధానం ఇచ్చాయి. భారత్ కూడా అదే పద్ధతిని అవలంబించింది. మోడీ ప్రభుత్వం ఏ మాత్రం లొంగుబాటుకు ఒప్పకోలేదు. మనపట్ల అమెరికాలోనే సానుకూలత వ్యక్తం అయ్యింది. అమెరికాలో ఒత్తిడి తట్టుకోలేక ట్రంప్ భారత్‌తో ఓ రకంగా కాళ్ళ బేరానికి వచ్చాడని చెప్పకోవాలి. అంతేగానీ భారత్ పరువు పోయిందని, మోడీ లొంగిపోయాడని విమర్శించే వారికి అంతర్జాతీయ వ్యవహారాలు తెలియవను కోవాలి. ఈ విషయంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు ముందున్నారు. ట్రంప్ బెదరింపులకు లొగివుంటే ఎప్పడో ఒప్పందం ఖరారు అయ్యేది. అయితే ఇవన్నీ చర్చించాల్సిన అంశాలే. కాదని ఎవరూ అనడం లేదు. పార్లమెంటులో చర్చకు ముందే గలాభా సృష్టించడం ద్వారా కాంగ్రెస్ రాజకీయ పైత్యాన్ని చాటుకుంది. మోడీ ప్రకటన చేసే వరకు ఆగాలి. తాము కోరుకున్నట్లు ఇప్పడే..ఈ క్షణమే చర్చ జరగాలని అనుకోవడం దుర్మార్గం తప్ప మరోటి కాదు. పార్లమెంటులో సమస్యలపై చర్చించకుండా, జారుకోవడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి.

### బడ్జెట్ కసరత్తులో

## ఆర్థిక మంత్రి పయ్యావులు

ఇప్పటివరకు ఐదు శాఖలకు చెందిన మంత్రులతో సమావేశాలు పూర్తయ్యాయి. మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, గొట్టిపాటి రవి కుమార్, నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, అనితలతో వరుస సమావేశాలు జరిపారు. ఈ సమావేశాల్లో ఆయా శాఖలకు నిధుల కేటాయింపులు, ప్రాధాన్యతలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. వివిధ శాఖల మంత్రులు తమ ప్రతిపాదనలను ఆర్థిక మంత్రికి సమర్పించారు. సంక్షేమం, అభివృద్ధికి సమపాళ్లలో నిధులు కేటాయించేలా ఆర్థిక శాఖ కసరత్తు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్‌ను రూపొందిస్తున్నారు. ఈసారి బడ్జెట్‌లో ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఉత్తరాంధ్ర-రాయలసీమ ప్రాంతాల అభివృద్ధి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించేలా బ్జడెట్ కూర్పు సాగుతోంది. పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక కేటాయింపులు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పారిశ్రామిక ప్రోత్సాహకాల చెల్లింపులకు ఎస్క్రో ఖాతాలు తెరుస్తామని స్పష్టం చేశారు. ఈ బ్జడెట్‌లో సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు సమాచారం. తల్లికి వందనం, దీపం-2.0, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వంటి పథకాలకు ప్రత్యేక నిధులు కేటాయించే అవకాశం ఉంది. వివిధ వర్గాలకు అందించే సంక్షేమ పథకాలకూ రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించనున్నట్లు తెలుస్తోంది. రోడ్ల



అభివృద్ధిపైనా ఈ బ్జడెట్‌లో ప్రత్యేక దృష్టి సారించనున్నారు. పాత హోల్స్ రోడ్లు, కొత్త రోడ్ల నిర్మాణానికి ఫోకస్ పెట్టే అవకాశం ఉంది. హార్టికల్చర్ రంగ అభివృద్ధికి ప్రత్యేక కేటాయింపులు, లాజిస్టిక్స్ సెక్టార్ వృద్ధిపై సర్కార్ ప్రత్యేక ఫోకస్ పెట్టనుంది. అంతేకాకుండా, జల్ జీవన్ మిషన్ పథకాన్ని వేగవంతం చేసేందుకు తగిన ప్రణాళికలు, నిధుల కేటాయింపులు జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే బ్జడెట్ కేటాయింపులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మంగళవారం (ఫిబ్రవరి 3) చర్చలు జరిపారు. అలాగే మిగిలిన శాఖల మంత్రులతోనూ త్వరలో సమావేశాలు జరిగే అవకాశం ఉంది.

### రాష్ట్రంలో జంగిల్

## రాజ్యం నడుస్తోంది

ప్రజాభూమి ప్రతినిధి, గుంటూరు,సీఎం చంద్రబాబు ఏడాదిన్నరగా కావాలనే ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమం చేపట్టారని సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మండిపడ్డారు. తిరుమల లడ్డు నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందని రకరకాలుగా ప్రచారం చేశారని, చివరికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా అసత్య ప్రచారం చేశారని అసహనం వ్యక్తం చేశారు. దేవుడంటే ఏమాత్రం భయం, భక్తి లేకుండా రాజకీయాలు చేశారని ఫైర్ అయ్యారు. అంబటి రాంబాబు, జోగి రమేష్, విడదల రజని మీద దాడులు చేశారని.. వారు చేసిన తప్పేంటి? అని ప్రశ్నించారు. ఇదే ప్రభుత్వం ఎప్పుడూ ఉండదని, వచ్చే మూడేళ్లలో తమ ప్రభుత్వం వస్తుందని వైఎస్ జగన్ అన్నారు. టీడీపీ నేతల దాడిలో ధ్వంసమైన మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటికి వెళ్లి.. ఆయన కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించారు.వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ? 'రాష్ట్రంలో జంగిల్ రాజ్యం నడుస్తుంది. భయానక వాతావరణంలో పాలన జరుగుతుంది. అంబటి, జోగి రమేష్ ఇళ్లపై దాడులు చూస్తే జంజిల్ రాజ్యం ఏ స్తాయిలో ఉందో తెలుస్తుంది. అంబటి, జోగి, కాకాణిలు చేసిన తప్పేంటి?. ప్రశ్నిస్తున్నారని మా వాళ్ళపై దాడులు చేస్తున్నారు. సీఎం చంద్రబాబు కుట్ర పూరితంగా జంతువుల కొవ్వు అని తప్పుడు ప్రచారం చేసాడు. ఆవు, పంది, చేప కొవ్వు అంటూ ఉద్దేశ్య పూర్వకాలంగా దేవుడి ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేసారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ గారికి దేవుడంటే భయం భక్తి లేవు. దుర్మార్గంగా తప్పుడు ప్రచారం చేశారు. కేంద్ర ల్యాబ్లు ఎలాంటి జంతువుల కొవ్వు లేదని రిపోర్ట్ ఇచ్చాయి. సీబీఐ అదే విషయాన్ని సుప్రీం కోర్టుకి రిపోర్ట్ ఇచ్చింది. తప్పు చేసి ఉంటే వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి పేర్లు సీబీఐ ఎందుకు చేర్చలేదు. సీబీఐ వాళ్లకు క్లీన్ చిట్ ఇచ్చింది. అసలు సీబీఐ విచారణ కావాలని సుప్రీమ్ కోర్టును కోరిందే వైవీ సుబ్బారెడ్డి. చంద్రబాబు, లోకేష్, పవన్లు చెంపలేసుకుని క్షమాపణ కోరాలి. క్షమాపణ చెప్పకుండా మళ్లీ అదే దుర్మార్గపు అపార్థాలను ప్రచారం చేస్తున్నారు' అన్ని ÷ర్ అయ్యారు.'సిగ్గు లేకుండా ప్లెక్సీలు వేయిస్తున్నారు. కుల మతాలను రెచ్చగొట్టే ప్లెక్సీలు పెట్టడం రాజ్యాంగ విరుద్ధం కాదా. ఇలానే మేము సూపర్ సిక్స్ అమలు చెయ్యలేదని ప్లెక్సీలు వేస్తే ఒప్పుకుంటారా. ప్లెక్సీలు పెట్టి ప్రజల్లో బావోగ్వేదాలు రెచ్చగొట్టేలా చెయ్యడం తప్పు కాదా?. ఇలాంటి దుర్మార్గాలను ప్రశ్నిస్తే మా వాళ్ళపై దాడులు చేయిస్తారా?. సీఎం



చంద్రబాబుకి మంచి బుద్ది ప్రసాదించాలని దేవుణ్ణి కోరి గుడి నుండి వస్తుంటే దాడులు చేసారు. అంబటి రాంబాబుని పోలీసుల సమక్షంలో కర్రలు పట్టుకుని కారుపై దాడికి పాల్పడ్డారు. కారులో ఉన్న రాంబాబుని దారుణమైన భూతులు తిడుతూ దాడి చేసారు. ఒక్కడే ఉండటం వల్ల అంబటి ఆగ్రహానికి గురయ్యారు. అలాంటి సమయంలో నోట్లో నుండి రెండు తిట్లు వచ్చాయి. ప్రాణం మీదకి వచ్చినప్పుడు వచ్చిన తిట్లే తప్ప ఉద్దేశ్య పూర్వకంగా తిట్టలేదు. సంస్కారం ఉన్న వ్యక్తి కనుక ఆ మాటలు రావడంపై బాధపడి.. వివరణ ఇచ్చాడు. తిట్లు వచ్చినందుకు చింతిస్తూ వెనక్కి తీసుకున్నాడు. అలాంటి సంస్కారం ఉన్న అంబటిని చేతనైతే పొగడాలి.. కానీ దుర్మార్గంగా హత్య చెయ్యడానికి ప్రయత్నించారు. ఏకంగా 8 గంటల పాటు హత్యకు ప్రయత్నించారు. ఎమ్మెల్యే గల్లా మాధవి ఆధ్వర్యంలో పోలీసుల సమక్షంలో దాడి చేశారు. ఇంట్లో మహిళలను ఇష్టం వచ్చినట్లు తిడుతూ ఫర్నీచర్ పగలగొట్టారు. కార్లు ధ్వంసం చేసి.. ఆఫీస్ కి నిప్పు పెట్టారు. పోలీసులు బాధ్యతగా వ్యవహరించి ఉంటే ఇలాంటి దాడులు జరిగేవా?. డీజీపీ ఆఫీస్ కూతవేటు దూరంలో ఉంది.. పక్కనే బెటాలియన్ ఉంది.. కంట్రోల్ చెయ్యలేరా?. అధికారులకు ఫోన్లు చేసినా ఒక్కరు ఎత్తలేదు.. పక్కా ఎ÷-లాన్ ప్రకారం హత్యాయత్నం చేసారు' అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### మైక్రో ఎంట్రప్రెన్యూర్లుగా

## వెనుకబడిన వర్గాలు

బీసీ విద్యార్థులకు విద్యాపరమైన అంశాల పర్యవేక్షణకు అపార్ ఐడీలను నమోదు చేసి అనుసంధానం చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న బీసీ భవనాలను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న 6 మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూళ్లను జూనియర్ కాలేజీలుగా మార్చాలని సీఎం ఆదేశించారు. బీసీ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో నెట్ జీరో కాన్సెప్టు కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ నియోజకవర్గంలోనూ బీసీ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో బీసీ స్టడీ సర్కిళ్లను తదుపరి స్థాయికి తీసుకెళ్లేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. వెనుకబడిన వర్గాలకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని వారికి ప్రయోజనం కలిగేలా పథకాలు రూపొందించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

### మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

## రద్దు



కాగా, రాష్ట్రపతి పాలన రద్దు చేసే ఒకరోజు ముందే అంటే మంగళవారమే మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను రద్దు చేస్తూ కేంద్ర హోంమంత్రిత్వశాఖ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి పేరును కూడా బిజెపి మంగళవారమే ప్రకటించింది. రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన యుమ్నం ఖేమ్‌చంద్ సింగ్‌ను కాబోయే ముఖ్యమంత్రిగా బిజెపి వెల్లడించింది. రాష్ట్రపతి పాలనను రద్దు చేయమని బిజెపి ఎమ్మెల్యేలు కూడా పట్టుబడుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఆ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేలతో జరిగిన సమావేశం తర్వాత రాష్ట్రపతి పాలన రద్దు చేసే దిశగా ప్రయత్నాలు జరిగాయి.

### బిజెపి అధ్యక్షురాలిగా

## ఒక్క మహిళ లేదు

స్పెయిన్ నుంచి ఉత్తర అమెరికాకు చేరుకోవడానికి కొలంబస్‌కు రెండు నెలలు పట్టింది. కానీ విషాదమేమిటంటే దేశంలో ఉన్న మణిపూర్ రాష్ట్రానికి చేరుకోవడానికి మన ప్రధానికి రెండేళ్లు పట్టింది' అని ఖర్గే చురకలంటించారు. అలాగే ఆయన సభలో కులగణన అంశాన్ని లేవనెత్తారు. కులగణనకు సంబంధించి ఇప్పటివరకు రోడ్‌మ్యాప్ లేదు. ఏ రాజకీయ పార్టీలను, రాష్ట్రాలను లేదా నిపుణలను సంప్రదించలేదు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎస్టీ, ఎస్టీల పరిస్థితిని మెరుగుపరచడానికి చర్యలు తీసుకున్నాయి. ఇప్పుడు అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం ఎస్టీ,ఎస్టీల అభివృద్ధి కోసం చేపట్టిన పథకాల్ని నీరుగార్చింది. ఈ పథకాలకు బడ్జెట్‌లో నిధులు తక్కువగా కేటాయించింది. కేటాయించిన డబ్బు కూడా ఖర్చు చేయడం లేదు అని ఖర్గే ఆరోపించారు. బిజెపికి ఒక్క మహిళ కూడా పార్టీ అధ్యక్షురాలిగా లేరు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉండి 60 సంవత్సరాలు అయింది. ఆ కాలంలో చాలామంది మహిళలు మహిళాసాధికారతకు చిహ్నాలుగా మారారు. బెజెపి పార్టీ అధ్యక్షురాలిగా ఒక్క మహిళను కూడా ఎన్నుకోలేదు. వంద సంవత్సరాలలో ఆర్ఎస్ఎస్‌కు మహిళా చీఫ్ లేరు అని ఖర్గే ఎత్తిచూపారు.



### చంద్రబాబుతో

## పవన్ కళ్యాణ్ భేటీ

కిందిస్థాయిలో తెదేపా, జనసేన క్యాడర్ మధ్య చిచ్చుపెట్టేలా వైకాపా చేస్తున్న కుట్రలకు చెక్ పెట్టేలా పలు నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం. త్వరలో ఖాళీ కానున్న 4 రాజ్యసభ స్థానాలపైనా చంద్రబాబు, పవన్ ప్రాథమికంగా చర్చించినట్లు తెలుస్తోంది. పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీపైనా సమావేశంలో చర్చ జరిగినట్లు సమాచారం. బుధవారం ఉదయం సీఎం నివాసానికి చేరుకున్నాక ఇద్దరి మధ్య సమావేశం మొదలైంది. ప్రస్తుత రాజకీయ పరిణామాలు, సున్నితమైన అంశాలపై విపక్షం రెచ్చగొట్టే ప్రయాత్నాలు, తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే రాజ్యసభ ఎన్నికలు, నియామక పదవులు, కూటమి పక్షాల సమన్వయం, వైసీపీ విషప్రచారాన్ని తిప్పికొట్టడంపై చర్చించనున్నట్లు సమాచారం.తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ఈ సమావేశంలో చర్చ జరుగనున్నట్లు తెలుస్తోంది. తిరుమలకు ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఉన్న నేపథ్యంలో.. వారి మనోభావాలను గౌరవించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎన్‌డీడీబీ ఇచ్చిన నివేదిక ఆధారంగానే గతంలో సీఎం మాట్లాడటం, విచారణకు ఆదేశించడం, అలాగే ఈ అంశంపై సుప్రీం కోర్టుకు పలువురు వెళ్లగా సీబీఐ నేతృత్వంలో సిట్ ఏర్పాటై ఈ వ్యవహారంపై విచారించడం జరిగింది. నెయ్యి కల్తీ జరగడం వాస్తవమని తేలడంతో.. ఇందులో ఎవరు సూత్రధారులు అనేదానిపై కేబినెట్‌లో చర్చించడంతో పాటూ కల్తీకి ఆస్కారం ఇచ్చిన వారంతా బాధ్యులే అని సమావేశంలో నిర్ణయించినట్లు సమాచారం.



### మున్సిపల్ ఎన్నికల్లో

## కాంగ్రెస్‌నే గెలిపించండి

వరి ఉత్పత్తిలో మిర్యాలగూడ ఆసియాలోనే ముందుంది. మిర్యాలగూడ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ బీఫాం మీద పోటీ చేస్తున్న ఆడబిడ్డలకు కూడా ఆర్టీసీలో ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించాం. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా వివక్ష చూపలేదు. రైతు రుణమాఫీ కింద 25.35 లక్షల మందికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశాం. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం. రైతు భరోసా కింద రూ.6వేల చొప్పున రూ.9వేల కోట్లు ఇచ్చాం. మున్సిపల్ ఎన్నికలు ముగిశాక రైతు భరోసా నిధులు జమ చేస్తాం. దేశంలో అత్యధికంగా రైతుల కోసం రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేశాం. ఏప్రిల్‌లో కొత్త బ్జడెట్‌లో లక్షలాది ఇళ్లు పేదలకు ఇస్తాం. పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యత తీసుకుంటాం.



నల్గొండ జిల్లాపై కోపంతో ఎస్ఎల్‌బీసీని పక్కనపెట్టారు. ఎస్ఎల్‌బీసీ ఆగిపోతే మామ, అల్లుళ్లు దావతు చేసుకున్నారు. నల్గొండ ప్రజలు ఫ్లోరైడ్ నీళ్లు తాగడానికి కారణం బీఆర్ఎస్. రెండేళ్లలో పూర్తి చేసే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ పనులు చేపట్టాం. కేసీఆర్‌కు పోలీసులు నోటీసు ఇస్తే.. తెలంగాణ జాతికి ఇచ్చినట్టు చెబుతున్నారని సీఎం విమర్శించారు. గత ప్రభుత్వం సంక్షేమ పథకాలను మార్చి, అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని సీఎం విమర్శించారు. సన్నబియ్యం పొందుతున్న లబ్దిదారులంతా కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలని కోరారు. ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతు భరోసా అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు పథకం నిజంగా వరంగా మారిందని, ఆర్టీసీ బస్సుల్లో టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న మహిళలు కాంగ్రెస్‌కు ఓటేస్తే.. బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతు అవుతుంది అంటూ వ్యాఖ్యానించారు. అలాగే ఇతర నాయకులకు కూడా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందుతుందని, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి వివక్ష లేదని స్పష్టం చేశారు. 10 ఏళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్‌కు పేదవాళ్లకు ఇళ్లు ఇవ్వాలనే ఆలోచన రాలేదని సీఎం విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం డిమాండ్ ఉందని, రాబోయే బడ్జెట్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భారీగా నిధులు కేటాయించి పేదల ఆత్మగౌరవాన్ని కాపాడతామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం నల్లగొండ జిల్లా ప్రజలపై కోపంతో ÷ూఒఃఅ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ÷ూఒఃఅ ప్రమాదంలో 8 మంది మృతి చెందితే మామ?అల్లుళ్లు సంబరాలు చేసుకున్నారని ఇంట్రెస్టింగ్ వ్యాఖ్యలు చేశారు. గంజి గతి లేని నాయకులు బెంజ్ కార్లు కొనుగోలు చేశారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో మిగితా నేతలు డబ్బులు ఇస్తే తీసుకోండి, కానీ ఓటు మాత్రం కాంగ్రెస్‌కే వేయాలని పిలుపునిచ్చారు.

గత ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిందని సీఎం ఆరోపిస్తూ.. జాతిపిత ఎవరన్న ప్రశ్నకు సమాధానంగా, తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్‌నే జాతిపిత అని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీనే తెలంగాణ తల్లి అని స్పష్టం చేశారు. రెండేళ్లలో జరిగిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయాలని సీఎం పిలుపునిచ్చారు. మరో ఎనిమిదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేస్తూ, 'కాంగ్రెస్ గెలిస్తే పేదవారు గెలుస్తారు' అని సీఎం అన్నారు.

# రాజధాని పనుల్లో కీలక భాగస్వాములు కావాలి!

**- మౌలిక వసతుల పనులకు మైన్స్ శాఖ కృషి అవసరం**
**- క్వారీ లీజుల దరఖాస్తులపై సమన్వయ శాఖలు దృష్టిపెట్టండి**
**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
నవ్య రాజధాని అమరావతి పనులు శరవేగంగా జరుగుతున్నాయని.. మౌలిక వసతులకు సంబంధించిన పనుల వేగవంతానికి మైన్స్ శాఖతో పాటు రెవెన్యూ, అటవీ, పర్యావరణం వంటి సమన్వయ శాఖల కృషి కూడా కీలకమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన జిల్లాస్థాయి ప్రత్యేక కమిటీ సమావేశం జరిగింది. మైన్స్‌తో పాటు రెవెన్యూ, అటవీ, సీఆర్‌డీఏ, పర్యావరణం తదితర విభాగాల అధికారులు హాజరైన ఈ సమావేశంలో రాజధాని పనులు-జిల్లా సమన్వయ శాఖల భాగస్వా మ్యం, ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలు, డిజైన్లతో రాజధాని నిర్మాణ



పనులు చకచకా జరుగుతున్నాయని.. పర్యావరణ హితంగా రహదారుల నిర్మాణాలకు విశేష కృషి జరుగుతోందని.. అయితే వీటి పనులకు అవసరమైన గ్రావెల్ వంటి వాటికి కొరత లేకుండా చూడాల్సిన అవసరముందన్నారు. ప్రస్తుతమున్న లీజులను సమీక్షించుకుంటూ కొత్తవాటి క్వారీ లీజుల దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. ఇందుకు మైన్స్ శాఖ.. రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో కూడిన బృందాలు జాయింట్ ఇన్‌స్పెక్షన్ ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో కార్యకలాపాలు చేపట్టాలని సూచించారు. కీలకమైన నిరభ్యంతర పత్రాల (ఎన్‌వోసీ) జారీకి రెవెన్యూ, అటవీ, పీసీబీ అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలని స్పష్టం చేశారు. రాజధాని అమరావతి అభివృద్ధి కీలకమైన ప్రాజెక్ట్ కావడంతో, అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వ విధానాలు, చట్టాలు, పర్యావరణ నిబంధనలను పూర్తిగా పాటిస్తూ అభివృద్ధి పనులు ముందుకు సాగేందుకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ అంశాన్ని జిల్లా స్థాయిలో అత్యంత ముఖ్యమైన కార్యాచరణగా పరిగణించి అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని అధికారులకు కలెక్టర్ లక్ష్మీశ దిశానిర్దేశం చేశారు.సమావేశంలో మైన్స్ డిప్యూటీ డైరెక్టర్ ఎ.శ్రీనివాస్ కుమార్, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, సీఆర్‌డీఏ ఇంజనీరింగ్ అధికారి బి.శ్రీనివాసరావు, పీసీబీ ఈఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు వైద్య పరీక్షలతో క్యాన్సర్ నివారణ : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
ముందస్తు వైద్య పరీక్షలతో క్యాన్సర్ ను అరికట్టగలమని, దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు.బుధవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ, మచిలీపట్నం జీజీహెచ్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని కోనేరు సెంటర్ నుండి బెల్ కంపెనీ వరకు వైద్య కళాశాల విద్యార్థులు, వైద్యాధికారులు, వైద్యులు తదితరులతో కలసి నిర్వహించిన అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఖైనీ గుట్కా నమలొద్దు.. క్యాన్సర్ బారిన పడొద్దు, ముందస్తు పరీక్ష .. క్యాన్సర్ కు రక్ష, కలిసి పోరాడు దాం.. క్యాన్సర్ ను ఓడిద్దాం అంటూ జిల్లా కలెక్టర్ వారి చేత పలు నినాదాలు చేయిస్తూ ర్యాలీగా సాగారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం, నివారించడం, చికిత్స చేయడం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4వ తేదీన ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం పాటిస్తామని తెలిపారు.క్యాన్సర్ దేశంలో అతి వేగంగా వ్యాప్తి చెందుతున్న



ప్రమాదకరమైన జబ్బు అని పేర్కొంటూ అసంక్రమిత వ్యాధులు (నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్) అంటే ఒక వ్యక్తి నుండి మరొకరికి నేరుగా సంక్రమించని గుండె జబ్బులు, క్యాన్సర్, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, మధుమేహం వంటి వ్యాధులలో ఇది ప్రథమ స్థానంలో ఉందన్నారు. ముందస్తు పరీక్ష ద్వారా ఈ క్యాన్సర్ ను అరికట్టగలమని చెబుతూ, తరచుగా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్ బారిన పడితే గనుక అభివృద్ధి చెందిన అత్యాధునిక వైద్య చికిత్స పద్ధతులతో రోగి జీవితకాలం గణనీయంగా పెంచవచ్చన్నారు. అలాకాకుండా అవగాహన రాహిత్యంతో క్యాన్సర్ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరిస్తూ తొలి దశలోనే గుర్తించి ప్రాణాలను కాపాడుకోవాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత సంవత్సరం బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి కృషి, బెల్ కంపెనీ వారి సౌజన్యంతో క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం ఒక ప్రత్యేక మొబైల్ బస్సును ఏర్పాటు చేశామని, ఇది ఇప్పటికే జిల్లాలోని పలు మండలాల్లోని గ్రామాలలో 31 ప్రాంతాలలో తిరిగి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా ఇప్పటి వరకు దాదాపు రెండు వేలకు పైగా వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో 110 మందిని హయ్యర్ సెంటర్ కు రిఫర్ చేయడం జరిగిందని, వారిలో 28 మందికి క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయిందని, వ్యాధి చివర దశలో ఉన్న వారందరికీ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా చికిత్స అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో మచిలీపట్నం జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆశాలత, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ఆర్ ఎం ఓ డాక్టర్ నిరంజన్, నర్సింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వరలక్ష్మి, ఎంబిబిఎస్ కళాశాల వసతి గృహ వార్డెన్ డాక్టర్ నవీన్ చౌదరి, వైద్య కళాశాల విద్యార్థులు, వైద్యులు, వైద్య సిబ్బంది, ఫిజికల్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాయల సీమకు అసలు ద్రోహి జగన్ రెడ్డే

**నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

ప్రజాభూమి, ఒంటిమిట్ట:
అధికారంలో ఉన్న గత ఐదు సంవత్సరాలు, అవినీతికే ప్రాధాన్యత ఇస్తూ రాయలసీమను పట్టించుకోని జగన్ రెడ్డి నేడు దొంగ దీక్షలు చేస్తున్నారని, అసలు సిసలైన రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డే అని రాజంపేట టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. బుధవారం ఒంటిమిట్టలో విలేకరుల సమావేశం నిర్వహిం చారు. జగన్



రెడ్డి దొంగ దీక్షలపై చమర్తి జగన్ మోహన్ రాజు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన 190 రోజుల్లోనే దాదాపు 6లక్షల ఎకరాలకు తాగునీరు అందించే సాగునీరు అందించే హంద్రీనీవాను పూర్తి చేశామని, నేడు రాయలసీమలోని అన్ని ప్రాజెక్టులు చెరువులు కళకళలాడుతున్నాయని తెలిపారు. రాయలసీమలో కరువు లేకుండా నాడు ఎన్టీఆర్ చర్యలు ప్రారంభిస్తే, నేడు చంద్రబాబు దానిని సార్థకం చేశారని రాయలసీమలోని, తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు నగిరి, వెలుగోడు, కెసి కెనాల్, ఎస్ ఆర్ టి సి పలు ప్రాజెక్టుల వెనక ఎన్టీఆర్ చంద్రబాబుల సంకల్పం ఉందని చమర్తి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట జెడ్పిటిసి ముద్దు క్రిష్ణారెడ్డి పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట రంగనాయక స్వామి వారి ఆలయ వంశపారంపర్య ధర్మకర్తగా డాక్టర్ శ్రీరాం సంజయ్ కృష్ణ పదవి స్వీకార ప్రమాణం



**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీ రాం రాజగోపాల్, పలువురు ప్రముఖులు**

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి
జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీ రంగనాయక స్వామి వారి దేవస్థానంలో నూతన వంశపారంపర్య ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త గా డాక్టర్ శ్రీరామ్ సంజయ్ కృష్ణ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ పదవీ స్వీకార ప్రమాణ మహోత్సవంలో ఆలయ నూతన వ్యవస్థాపక ధర్మకర్తగా శ్రీరాం బదరీ నారాయణరావు కుమారుడు డాక్టర్ శ్రీరాం సంజయ్ కృష్ణ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) హాజరై నూతన ధర్మకర్తకు శుభాకాంక్షలు తెలిపారు. రంగనాయక స్వామి



దేవస్థానం ఈవో జయప్రకాశ బాబు పదవి స్వీకార ప్రమాణం చేయించారు. అనంతరం ఆలయ అర్చకులు తిరునగరి రామకృష్ణ చార్యులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనాన్ని అందించారు. ఈ సందర్భంగా శాసనసభ్యుల శ్రీరామ్ రాజగోపాల్ మాట్లాడుతూ ఎంతో ప్రాశస్తం గల శ్రీ రంగనాయక స్వామి వారి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వపరంగా అన్ని విధాల సహకారం అందిస్తామని ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని అన్నారు. నూతనంగా పదవి స్వీకార ప్రమాణం చేసిన డాక్టర్ సంజయ్ కృష్ణ మాట్లాడుతూ ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తగా ఆలయ వైభవానికి పెద్దల సహకారంతో కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో షరాబు వర్తక సంఘం అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు , ప్రముఖులు శ్రీరాం రామకృష్ణ , శ్రీరాం బద్రి నారాయణ గ (బంక్), శ్రీరామ్ చినబాబు ,ప్రముఖ వైద్యులుడాక్టర్ యోగిరాం , శ్రీరాం రాంబాబు , శ్రీరాం కనకదుర్గప్రసాద్ , శ్రీరామ్ వివేకానంద ,నూకల కుమార్ రాజా , పెనుగొండ రాజీవ్ , చేగు బదరి నారాయణతదితర ప్రముఖులు పట్టణ ప్రముఖులు పలువురు నేతలు పాల్గొని నూతన ధర్మకర్త గా ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ సంజయ్ కృష్ణకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# వన్‌స్టాప్ సెంటర్లతో మహిళల భద్రతకు భరోసా

**- బాధిత మహిళలకు గౌరవం, న్యాయం కల్పించేందుకు కృషి**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
వన్ స్టాప్ సెంటర్లు (ఓఎస్‌సీ).. మహిళల భద్రతకు భరోసా కల్పిస్తున్నాయని.. బాధిత మహిళలకు గౌరవం, న్యాయం కల్పించేందుకు కృషిచేస్తున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.బుధవారం జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో ఇగ్నైట్ సెల్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. సఖి వన్ స్టాప్ సెంటర్‌కు కేటాయించిన ప్రత్యేక వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మహిళలపై హింసను అరికట్టడం, బాధిత మహిళలకు తక్షణం, సమగ్ర సహాయం అందించడంలో సఖి - వన్ స్టాప్ సెంటర్ కీలకపాత్ర పోషిస్తోందన్నారు. బాధిత మహిళలకు ఒక్కచోటే అవసరమైన అన్ని సేవలు పొందేలా ఈ కేంద్రాలు చేయూతనిస్తున్నాయని పేర్కొన్నారు.

ఈ ప్రత్యేక వాహనంతో బాధితులకు త్వరితగతిన కౌన్సిలింగ్, వైద్య సేవలు, పోలీసు సహాయం, న్యాయ సహాయం వంటి సేవలను మరింత వేగవంతంగా అందించేందుకు వీలవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతతో పాటు అన్ని విధాలా అభివృద్ధి చెందేందుకు వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అమలుచేస్తోందన్నారు. మహిళా సాధికారతతో పాటు మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా చేసేందుకు అహర్నిశలు కృషిచేస్తోందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి రుక్సానా సుల్తానా బేగం, విజయవాడ అర్బన్ సీడీపీవో జ్యోత్స్న, మిషన్ శక్తి కోఆర్డినేటర్, సూపర్వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, జిల్లా బాలల సంరక్షణ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సూపర్ కప్ 2026 గెలుచుకున్న సిటాడెల్ గోదావరి లెజెండ్స్




అనంతపురం ప్రజాభూమి ప్రతినిధి
అనంతపురం ఆర్‌డీటీ స్టేడియంలో బుధవారం జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్‌లో సిటాడెల్ గోదావరి లెజెండ్స్ ఎఫ్‌సీ ఏపీ సూపర్ కప్ ఫుట్‌బాల్–2026ను సొంతం చేసుకుంది. అదనపు సమయం తర్వాత జరిగిన పెనాల్టీ షూటౌట్‌లో కోరమండల్ ఎఫ్‌సీపై 3–0 గోల్స్‌తో విజయం సాధించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన ఈ ఫైనల్ మ్యాచ్‌లో ఇరు జట్లు సమానంగా పోటీపడ్డాయి. నిర్దేశిత సమయంలోనూ, అదనపు సమయంలోనూ గోల్స్ నమోదు కాలేదు. దృఢమైన రక్షణాత్మక ఆటతో ఇరు జట్ల డిఫెండర్లు ప్రత్యర్థులకు స్పష్టమైన గోల్ అవకాశాలను ఇవ్వకుండా అడ్డుకున్నారు. దీంతో విజేతను నిర్ణయించేందుకు మ్యాచ్ పెనాల్టీ షూటౌట్‌కు చేరింది.పెనాల్టీ షూటౌట్‌లో సిటాడెల్ గోదావరి లెజెండ్స్ ఎఫ్‌సీ ఆటగాళ్లు అప్రమత్తంగా ఆడి మూడు పెనాల్టీలను గోల్స్‌గా మార్చారు. రాజా దేబ్‌నాథ్, విగ్నేష్ వెల్ మురుగన్, రమేశోర్ మీతే గోల్స్ సాధించారు. గోల్‌కీపర్ సచిన్ ఝా రెండు కీలక పెనాల్టీలను అడ్డుకొని జట్టు విజయంలో హీరోగా నిలిచాడు. ఈ విజయం ద్వారా సిటాడెల్ గోదావరి లెజెండ్స్ ఎఫ్‌సీ ప్రతిష్ఠాత్మక ఏపీ సూపర్ కప్‌ను గెలుచుకోవడంతో పాటు రూ.10 లక్షల ప్రైజ్ మనీని కూడా అందుకుంది. భారీ ప్రైజ్ మనీతో పాటు నాణ్యమైన పోటీ కారణంగా ఏపీ సూపర్ కప్ దేశంలోని ప్రముఖ ఫుట్‌బాల్ టోర్నమెంట్లలో ఒకటిగా గుర్తింపు పొందింది.ఈ టోర్న మెంట్‌లో కోరమండల్, కొల్లేరు, పెన్నా, గోదావరి, విశాఖ, వంశధార, నల్లమల, తుంగభద్ర జట్లు పాల్గొన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించిన ఈ ఎనిమిది జట్ల మధ్య రౌండ్ రాబిన్ పద్ధతిలో మ్యాచ్‌లు నిర్వహించి, అనంతరం నాకౌట్ దశల ద్వారా విజేతను నిర్ణయించారు. ఇది రాష్ట్రస్థాయి ప్రతిభకు మంచి వేదికగా నిలిచింది. ఈ విజయం సిటాడెల్ గోదావరి లెజెండ్స్ ఎఫ్‌సీ స్టార్ ఆటగాడు, సహ యజమాని పృథ్వికి వ్యక్తిగతంగా కూడా ఒక కీలక మైలురాయిగా మారింది. క్లబ్‌ను క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతలు చేపట్టిన ఆయన, సరైన ప్రాక్టీస్ మైదానాలు లేకపోవడం, స్పాన్సర్ల కొరత వంటి సమస్యలను ఎదుర్కొన్నారు. స్వంత పొదుపు ధనం వెచ్చించి, అప్పులు తీసుకుంటూ క్లబ్‌ను ముందుకు నడిపించిన ఆయన కృషి ఈ విజయంతో ఫలించింది. ఏపీ సూపర్ కప్ విజయం సిటాడెల్ గోదావరి లెజెండ్స్ ఎఫ్‌సీ పట్టుదల, జట్టు సమిష్టి శ్రమ, సంకల్పానికి నిదర్శనంగా నిలుస్తూ, మైదానం వెలుపల కూడా స్ఫూర్తినిచ్చే విజయగాథగా నిలిచింది.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

గురువారం 5, ఫిబ్రవరి 2026


తడికలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో

## జిల్లా పోలీసులకు ఫైరింగ్‌లో శిక్షణ



ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట

పోలీస్ సిబ్బందికి ఫైరింగ్ శిక్షణ కార్యక్రమం ఏ ఆర్ అదనపు ఎస్పి ఏ ఆర్ ముని రాజా శిక్షణ కార్యక్రమం నిర్వహింప చేశారు. కామవరపు కోట మండలం తడికలపూడి పోలీస్ ఫైరింగ్ కేంద్రం వద్ద బుధవారం నిర్వహించారు. ఫైరింగ్ ప్రాక్టీస్ లో వివిధ కేటగిరీలలో తర్ఫీది ఇచ్చారు. జిల్లా ఆర్మడ్ రిజర్వ్ పోలీసులు పునశ్చరణ కార్యక్రమంలో సిబ్బందికి వివిధ రకాల ఆయుధాల వినియోగం, వివిధ రకాల విధుల నిర్వహణ గురించి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఆర్మడ్ రిజర్వు పోలీసులు కీలక పాత్ర పోషిస్తారని ఏఆర్ అదనపు ఎస్పీ జీ. ముని రాజా అన్నారు. జిల్లా నలుమూలల నుండి శిక్షణ పొందే పోలీసులు పాల్గొన్నారు.

## " కోట" మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




ప్రజాభూమి ప్రతినిధి–కామవరపుకోట

కామవరపుకోట మండలం తాడిచర్ల, సాగిపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమమునకు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ షేక్ హబీబ్ భాషా మరియు చింతలపూడి సహాయ వ్యవసాయ సంచాలకులు వై సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి వారు మాట్లాడుతూ పొలం పిలుస్తుంది కార్యక్రమము ద్వారా రైతులకు వ్యవసాయ మరియు అనుబంధ శాఖల నుండి అందిస్తున్న నూతన సాంకేతిక వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక సమాచారం, ప్రభుత్వం ద్వారా అందిస్తున్న వివిధ రకాల పథకాలు గూర్చి తెలియజేయడం జరుగుతుందని. తద్వారా రైతులు వ్యవసాయంలో ఇటువంటి సమాచారాన్ని వినియోగించుకొని ముఖ్యంగా ఖర్చును తగ్గించుకొని మంచి నాణ్యమైన దిగుబడులు, ద్వారా నికర ఆదాయం పొందుతారని చెప్పారు. తాడిచర్ల గ్రామ సర్పంచ్ పసుమర్తి పార్థసారథి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే వివిధ పథకాలు సేవలు ప్రతి రైతు కూడా తప్పనిసరిగా పొందాలని, అధికారుల సలహాలు సూచనలు తెలుసుకొని వ్యవసాయంలో మంచి దిగుబడులు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి ముత్యాల రావు, ఉద్యానవ అధికారి రత్నమాల, వ్యవసాయ సహాయకులు, ప్రకృతి సేద్య సిబ్బంది, పశుసంవర్ధక శాఖ, గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

## గూడపాటి వారి ఓణీల ఫంక్షన్‌లో పాల్గొన్న కూటమి నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెం గ్రామానికి చెందిన కూటమి నాయకులు గుడపాటి అరుణ్ కుమార్ కుమార్తె ఓనిల ఫంక్షన్ కు హాజరై కుమార్తె ను ఆశీర్వదించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు .ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, గ్రామ అధ్యక్షులు బండారు అనిల్ కుమార్,కూటమి నాయకులు చిర్రి శ్రీనివాస్, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, టిడిపి జిల్లా రైతు మాజీ ఉపాధ్యక్షులు ఉండవల్లి సోమనుందరం, కోలా మధు, పులమోలు శివాజీ,మరియు ఉప్పల సత్యనారాయణ,బండారు సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12 సమ్మెకు పిలుపు



ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెం కుశలవ కంపెనీ గేటు వద్ద మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులు, ఉద్యోగులకు పిలుపునిచ్చి కరపత్రాలు, పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి డీఎన్‌వీడీ ప్రసాదు, కార్యవర్గ సభ్యులు కె.వి.కె. ప్రసాదు, ఆగిరిపల్లి మండల కన్వీనర్ రాజులపాటి చంటి పాల్గొని లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ సమ్మెలో అందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుశలవ కార్మికులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ కళాశాల వేదికగా రక్షణ శాస్త్ర సదస్సు




ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా అగిరిపల్లి గ్రామ సమీపంలోని ఎన్ఆర్ఐ విద్యా సంస్థల్లో రక్షణ శాస్త్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు సంస్థ చైర్మన్ డా. ఆర్. వెంకట్‌రావు తెలిపారు. ఎన్ఆర్ఐ సాంకేతిక విద్యా సంస్థతో పాటు హైదరాబాద్‌కు చెందిన ఆధునిక శాస్త్ర సాంకేతిక కేంద్రం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గురువారం బాబాయ్ ఉదయం 9.30 గంటలకు రక్షణ పరిశోధనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, నీతి ఆయోగ్ సభ్యులు డా. విజయ్ కుమార్ సరస్వత్ ముఖ్య అతిథిగా హాజరై సదస్సును ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఫిబ్రవరి 5న యువ శాస్త్రవేత్తల సదస్సు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. సి. నాగ భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అణుశక్తి పరిశోధన కేంద్రం మాజీ డైరెక్టర్ డా. బి. వెంకట్రామన్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని, యువ శాస్త్రవేత్తలు, విద్యార్థులు వాచిక ప్రదర్శనలు, గోడపత్రికల ద్వారా తమ పరిశోధన ప్రతిభను ప్రదర్శించనున్నారని చెప్పారు. ఆధునిక శాస్త్ర సాంకేతిక కేంద్రం కార్యదర్శి సి.ఎల్. నరసింహ రావు మాట్లాడుతూ డా. సూరి భగవంతం వర్ధంతి సందర్భంగా ఈ సదస్సు నిర్వహించడం విశేషమని, యువతలో రక్షణ రంగ పరిశోధనపై ఆసక్తి పెంపొందించడమే లక్ష్యమన్నారు. కళాశాల సీఈఓ ఎం. సాయి తేజ్ ప్రకారం యువ శాస్త్రవేత్తల సదస్సులో రాకెట్ ప్రయోగ కార్యక్రమం ప్రధాన ఆకర్షణగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

భీమడోలు ఉన్నత పాఠశాలలో

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన జడ్పీ చైర్ పర్సన్



ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినీ-విద్యార్థులతో స్నేహపూర్వకంగా ముచ్చటించి, వారి విద్యా ప్రగతిపై ఆరా తీశారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి, పాఠశాలలో అమలవుతున్న 100 రోజుల ప్రణాళిక ప్రకారం తరగతులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అనే అంశంపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వ పథకాలలో భాగంగా బాలికలకు అందిస్తున్న ఐరన్ టాబ్లెట్లు, రాగి జావను క్రమం తప్పకుండా తీసుకుంటున్నారా లేదా అన్న విషయాలపై విద్యార్థులతో చర్చించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజన నాణ్యత, నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థుల సంక్షేమానికి చేపడుతున్న చర్యలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలి

-డిప్యూటీ ఎంపీడీఓ ఆనంద్‌బాబు



ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని ఈదర గ్రామపంచాయతీని డిప్యూటీ ఎంపీడీఓ ఆనంద్‌బాబు సందర్శించి యూఎఫ్ఎస్ సర్వే, పన్ను వసూళ్ల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆగిరిపల్లి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు మార్చి 20వ తేదీ లోపు తమ ఇళ్ల పన్నులను తప్పనిసరిగా చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. పన్నుల వసూళ్ల ద్వారా మౌలిక సదుపాయాల కల్పన మరింత వేగవంతమవుతుందని తెలిపారు. అలాగే గ్రామ ప్రజలందరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, రోడ్లపై చెత్త వేయకుండా సహకరించాలని సూచించారు. గ్రామాల్లో అభివృద్ధికి సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే ప్రత్యక్షంగా కలవాలని లేదా 9963630149 నంబర్‌కు సమాచారం అందించాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు అందరూ సమన్వయంతో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## "ఆశ్రం ఛాలెంజర్స్ ట్రోఫీ" ప్రారంభం

### ఆంధ్రప్రదేశ్ వర్సెస్ తెలంగాణ అంధుల క్రికెట్ ద్వైపాక్షిక సిరీస్



ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు ఏలూరు

క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ ఆంధ్రప్రదేశ్ మరియు విజువల్లీ ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల ఫిబ్రవరి 4 నుండి 6వరకు ఏలూరులోని ఆశ్రమం మెడికల్ కాలేజ్ క్రికెట్ మైదానంలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల మధ్య 3 టీ20 మ్యాచ్ల అంధుల క్రికెట్ ద్వైపాక్షిక సిరీస్ నిర్వహించనున్నారు. ఈ మేరకు అసోసియేషన్ కార్యదర్శి జి.రవీంద్ర బాబు తెలియచేశారు. ఈ టోర్నమెంట్ వివరాలను ఆయన వెల్లడిస్తూ అంధ క్రీడాకారులలోని ప్రతిభను వెలికితీసేందుకు, వారిని ప్రోత్సహించేందుకు ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక్య అతిథిగా అర్జున అవార్డు గ్రహీత తన సారధ్యంలో మూడు సార్లు అంధుల ప్రపంచ క్రికెట్ కప్ ను పాకిస్థాన్ పై గెలిచి భారతదేశానికి అందించిన భారత అంధుల క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్,అర్జున అవార్డు గ్రహీత ఐ. అజయ్ కుమార్ రెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గున్నారు. ఈ క్రీడా పోటీలకు క్రీడాభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై అంధులైన క్రీడాకారులను ఉత్సాహపరచాలని కార్యదర్శి జి.రవీంద్రబాబు కోరారు. మొదటి మ్యాచ్లో తెలంగాణ క్రికెట్ జట్టుపై ఆంధ్రప్రదేశ్ క్రికెట్ జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో విజువల్లీ ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏలూరు జిల్లా సెక్రెటరీ కె మదన్, కె జయరాజ్ పాల్గొన్నారు

## ప్రజారోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుంది

### ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షుడు, ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

ప్రజారోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధకనపరుస్తోందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఇవాల్టివరకూ అవసరార్థులకు సహాయం అందించడంలో ఎంతో సమర్థవంతంగా స్పందించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఏలూరు పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో అనారోగ్యంతో బాధపడుతోన్న 32మంది బాధితులకు మంజూరైన 19లక్షల, 84వేల, 56 రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, 2లక్షల, 87వేల, 336 రూపాయల విలువైన రెండు ఎల్‌వోసీ కాపీలను తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు పంపిణీ చేశారు. వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి మీడియాతో మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతోన్న వారికి తక్షణ సాయం అందించే విషయంలో సీఎం చంద్రబాబు సూచనల మేరకు ప్రత్యేక శ్రద్ధవహిస్తున్నామన్నారు. సంక్షేమం, అభివృద్ధితో పాటూ ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించే బాధ్యతను కూడా ఎంతో సమర్థవంతంగా ముందుకు తీసుకెళున్నామన్నారు. దీంతో ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడేందుకు అవకాశాలు పుష్కలంగా లభిస్తాయని,ఆ దిశగానే తాము అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నామని ఎమ్మెల్యే చంటి వెల్లడించారు. కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, డిప్యూటీ మేయర్ కర్రి శ్రీనివాస్, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డి నాగరాజు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, డివిజన్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

## కొత్తపేట నియోజకవర్గానికి ఎమ్జీఎన్ఆర్జీఈఎస్ నిధులు మంజూరు

- నియోజకవర్గంలో నాలుగు మండలాలకు, 54 పనులకుగాను రూ.13.85 కోట్ల నిధులు మంజూరు.
- ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషితో కొత్తపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు ఎమ్జీఎన్ఆర్జీఈఎస్ కింద రూ.13.85 కోట్ల నిధులు మంజూరయ్యాయి. మొత్తం 54 అభివృద్ధి పనులకు ఈ నిధులు కేటాయించినట్లు ఆయన బుధవారం తెలిపారు. వివరాల ప్రకారం ఆత్రేయపురం మండలానికి రూ.3.15 కోట్లు, రావులపాలెం మండలానికి రూ.3.60 కోట్లు, కొత్తపేట మండలానికి రూ.3.22 కోట్లు, ఆలమూరు మండలానికి రూ.3.88 కోట్లు మంజూరయ్యాయి. కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిధుల మంజూరుకు సహకరించి న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఈ పంట నమోదుని పరిశీలించిన డీఏఓ ఎం. వి.రామారావు



ప్రజాభూమి ప్రతినిధి–మామిడికుదురు

మామిడికుదురు మండలంలోని మామిడికుదురు గ్రామంలో జరుగుతున్న ఈ పంట నమోదు కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయాధికారి యమ్. వి. రామారావు పరిశీలించడం జరిగింది. ఈ నెల 20 వ తేదీ లోపు ఈ పంట నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతు యొక్క పంట వివరాలు నమోదు పూర్తయినట్లుగా ధృవీకరణ సంక్షిప్త సందేశం రైతు యొక్క మొబైల్ కు పంపబడుతుందని తెలియజేశారు.

ఈ పంట నమోదు ప్రక్రియను రైతులు స్వయంగా తమ మొబైల్ ద్వారా చేసుకునే విధానం కూడా అమలులో వుందని, కావున రైతులు తమ మొబైల్ ద్వారా కూడా సొంతంగా పంట నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు. మండల వ్యవసాయాధికారి యస్. వి. వి. సత్యనారాయణ మాట్లాడుతూ మామిడికుదురు మండలంలో 2520 ఎకరాలలో వరి నాట్లు పూర్తి కాగా, 1942 ఎకరాలలో ఈ పంట నమోదు ప్రక్రియ పూర్తయ్యింది అని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తర ణాధికారి ఆర్. శివ రామకృష్ణ, వ్యవసాయ సహాయకులు బి.ఎస్. చంద్ర శేఖర్, రైతులు నయనాల రామ కృష్ణ, బైరిశెట్టి సూర్యనారాయణ, కంచి రమణ మొదలగువారు పాల్గొన్నారు.



### బుట్టాయిగూడెం మండల పరిషత్ అధ్యక్షురాలిగా తెల్లం రమణ.

ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం.

కొట్టాయగూడెం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలిగా తెల్లం రమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో ఎంపీపీగా పనిచేసిన కారం శాంతి పై అవిశ్వాస తీర్మానం ప్రకటించడంతో ఆమె ఎంపీపీగా పదవిని కోల్పోయారు. దీంతో మనలో పరిషత్ అధ్యక్ష పదవికి ఎన్నిక అనివార్యమయింది. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో బుట్టాయిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ ఆధ్వర్యంలో మండల పరిషత్ అధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో బుట్టాయగూడెం ఎంపీటీసీ సభ్యురాలు తెల్లం రమణను మండల పరిషత్ అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక గౌడ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాలతో మండల పరిషత్ అధ్యక్ష పదవికి బుధవారం ఎన్నికల నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల ప్రశాంతంగా జరిగాయని ఎంపీటీసీ సభ్యులు బుట్టాయిగూడెం ఎంపీటీసీ సభ్యురాలు తెల్లం రమణను మండల పరిషత్ అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. ఎంపీపీగా ఎన్నికైన తెల్లం రమణ మాట్లాడుతూ సభ్యులందరి సహకారంతో మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఆర్డీవో ఎస్.వెంకటరమణ, ఎంపీడీవో కె. జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## బిల్లులు లేకుండా ఇసుక తరలింపు

**అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎంపీటీసీ హరిబాబు**



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం ఇసుక రీచ్ నుండి బిల్లులు లేకుండా ఇసుక రవాణా జరుగుతోందని రావూరుపాడు ఎంపిటిసి వీరా హరిబాబు ఆరోపించారు. తాను వేగేశ్వరపురం రీచ్ లో కి వెళ్ళి నప్పుడు లారీలు బిల్లు లేకుండా వెళుతున్నాయని, సాంకేతిక లోపం వల్ల బిల్లింగ్ మెషిన్ పని చెయ్యటం లేదని అందువల్ల బిల్లులు లేవని నిర్వాహకులు చెప్పటం ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఒక లారీ వెళ్లిపోగా మరో లారీ అన్ లోడ్ చేసారని తాళ్లపూడి తహసిల్దార్ కు పిర్యాదు చేయగా సంబంధిత వి.ఆర్.ఓ ను రీచ్ లోకి పంపారు. పర్మిషన్స్ ఉన్నాయన్నట్లు తెలుపుతున్నప్పటికి బిల్లులు లేకుండా ఇసుక రవాణా నిబంధనలకు విరుద్ధమే కాబట్టి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## లింగంపర్తిలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం..

ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలంలోని లింగంపర్తి గ్రామములో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం నిర్వహించుతున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఏవి రాజేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా హాజరవు తారన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదగా బ్రోమోడియోలీన్ అనే ఎలుకల మందు వరి నుకలలో కలిపి రైతులుకి ఇవ్వడం జరుగుతుందని అయన తెలిపారు. లింగంపర్తి గ్రామ రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పంటలను ఎలకల బారి నుంచి కాపాడుకోవాలని ఏ.ఓ సూచించారు.

## పేదలకు భరోసా సిఎం సహాయ నిధి

- కార్మిక శాఖ మంత్రి వాశంశెట్టి సుభాష్.
- రూ.20.68 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు 29 మందికి పంపిణి



ప్రజాభూమి ప్రతినిధి– రామచంద్రపురం

పేదల కష్టకాలంలో భరోసాగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఆదుకుంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి స్పష్టం చేశారు. బుధవారం మంత్రి సుభాష్ క్యాంపు కార్యాలయంలో 29 మంది లబ్ధిదారులకు రూ. 20 లక్షల 68 వేల 996 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను మంత్రి సుభాష్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ, ప్రజల కష్టాలను అర్థం చేసుకుని తక్షణ సాయం అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనారోగ్యాలు, ప్రమాదాలు, అత్యవసర వైద్య ఖర్చుల సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల జీవితాలకు ఆర్థిక ఊరటగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రజలు దళారుల మాటలు నమ్మకుండా నేరుగా ప్రజాప్రతినిధులు, అధికారులను సంప్రదించాలని సూచించారు. సీఎంఆర్ఎఫ్ నిధుల పంపిణీ పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని, ప్రభుత్వ సంక్షేమ విధానాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## చేసిన పాపం కప్పిపుచ్చుకునేందుకే కులాల మధ్య చిచ్చు

**కోలంక సొసైటి అధ్యక్షులు వెంకట నరసింహనాయుడు**

ప్రజాభూమి ప్రతినిధి– కాజులూరు

పవిత్ర మైన తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం అపవిత్రం చేసిన వైసీపీ పార్టీ, దాని నుంచి తప్పించుకోడానికి కులాలు మధ్య చిచ్చు పెడుతున్నారని కోలంక సొసైటి అధ్యక్షులు బొండా వెంకట నరసింహనాయుడు అన్నారు. ఈమేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో అసలు నెయ్యే వినియోగించకుండా 68 లక్షల కేజీల కల్తీ కెమికల్ నెయ్యి వినియోగం జరిగిందని పరిశోధనలో తెలిసిందని కోట్లాది మంది శ్రీవారి భక్తుల మనోభావాలు,విశ్వాసాలను మంట కలిపి, వారి ఆరోగ్యాన్ని గాలికొదిలేసి దాదాపు రూ250 కోట్లు దోచేసిన వైసీపీ నాయకులు, గత పాలక మండలి సభ్యులనీ తప్పకుండా శిక్షించాలి అని డిమాండ్ చేసారు..తిరుమల లడ్డు నెయ్యి విషయంలో కల్తీ జరిగిందని స్వయంగా సిబిఐ నేతృత్వంలోని సిట్ నిర్ధారణ చేసినప్పటికీ వైసీపీ పార్టీ నేతలకి తప్పు తెలియకపోవడం శోచనీయమన్నారు. తిరుమల పవిత్రతను కాపాడండి అంటూ గళమెత్తిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న వైసీపీ నాయకులను తప్పక శిక్షించాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## ప్రజా సమస్యలకు పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదర్బార్.

- కార్మిక శాఖ మంత్రి వాశంశెట్టి సుభాష్.
- ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించిన మంత్రి సుభాష్



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ నిర్వహించి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను నేరుగా మంత్రికి సుభాష్‌కు వివరించారు. దీంతో ఆయన సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీలపై నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులో పరిష్కారం చూపాలని అధికారులకు మంత్రి సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలతో ప్రత్యక్ష సంభాషణ ద్వారానే సుపరిపాలన సాధ్యమని మంత్రి పేర్కొన్నారు. ప్రజా దర్బార్ ద్వారా వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి న్యాయం చేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు

**–క్యాన్సర్‌పై విజయం – స్క్రీనింగ్‌తో సాధ్యం**



ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగిరిపల్లి ఈదర, సగ్గూరు ప్రాథమిక వైద్యశాలల ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు జగన్‌మోహన్‌రావు, సంధ్యారాణి, మంజుల దేవి మాట్లాడుతూ ఆరోగ్యకర జీవనశైలి, ముందస్తు పరీక్షలతో క్యాన్సర్‌ను నివారించవచ్చని, "మేమున్నాము మీకెందుకు" కార్యక్రమంలో భాగంగా ఇంటింటా వచ్చే క్యాన్సర్ స్క్రీనింగ్ బృందాలకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమావేశాల్లో డాక్టర్ జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిస్థాయి చికిత్స సాధ్యమని తెలిపారు. విద్యార్థులకు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకర ఆహారం, నిత్య వ్యాయామంతో క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవచ్చని సూచిస్తూ గర్భాశయ ముఖద్వార, నోటి, స్తన క్యాన్సర్లపై అవగాహన కల్పించారు. క్విజ్ పోటీల్లో విజేతలకు ఏలూరు ఎన్‌సీడీసీడీ విభాగం ద్వారా బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొంటూ, ఎన్‌సీడీసీడీ 4.0 సర్వే సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్‌ఎం బివీఎస్ లక్ష్మి, హెచ్ఎస్ రమణ, మరియు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాంజలితో పాఠశాలలో సౌకర్యాలు మెరుగు




ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

శ్రీ మద్దుకూరి వేణుగోపాల కృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మలకపల్లి నందు బుధవారం విద్యాంజలి 2.౦ కార్యక్రమంపై ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి.1 సి.హెచ్ బాలామణి మాట్లాడుతూ విద్యాంజలి కార్యక్రమం పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూపొందించ బడింది. పాఠశాల అభివృద్ధిలో సమాజాన్ని మమేకం చేయడం, స్వచ్ఛంద సంస్థలను రిటైర్ ఉద్యోగులను ఎన్.ఆర్.ఐ లను దీనిలో భాగస్వామ్యం చేయడం తద్వారా పాఠశాల అవసరాలు తీర్చుకొనేందుకు ఇది మంచి కార్యక్రమం అని ఆమె అన్నారు. మండల విద్యాధికారి.2 నెహ్రూజి మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు అందరూ ఈ పోర్టల్ లో పాఠశాల అవసరాలను నమోదు చేసి దాతల ద్వారా వాటి ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు హాజరయ్యేరు. ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డి.దుర్గారావు, రాజారత్నం, భాస్కర్, శోభన్ బాబు, ప్రసాద రావు, భద్రాచలం, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్, శ్రీవాసవి, నాగేంద్ర రావు , సుబ్బలక్ష్మి, రాధిక ఉన్నారు

## వాడపాలెం-పలివెల గ్రామాల్లో టీడీపీ గ్రామస్థాయి సమావేశం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయానికి సమన్వయంతో ముందుకు సాగాలి
- టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

కొత్తపేట నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు గనిశెట్టి వీరేష్ ఆధ్వర్యంలో వాడపాలెం, పలివెల గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ గ్రామస్థాయి సమావేశం నిర్వహించారు. వాడపాలెం టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు పప్పులు బుజ్జి, పలివెల గ్రామ పార్టీ అధ్యక్షుడు వై.వి. కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయానికి అన్ని పార్టీలతో సమన్వయంతో పనిచేయాలని, ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో చురుకుగా వ్యవహరించాలని



పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్ మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో సమావేశాలు నిర్వహిస్తూ స్థానిక సమస్యలపై చర్చిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో నెలకు ఒకసారి సమావేశాలు నిర్వహించి, సమస్యలను మండల, జిల్లా నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇకపై ప్రతి నెల ఒకటో తేదీన గ్రామ స్థాయి సమావేశాలు నిర్వహించి గ్రామాల్లోని సమస్యలపై చర్చించుకుంటామని, ఏవైనా సమస్యలు ఉంటే మండల, జిల్లా నాయకుల రెడ్డి శ్రీను, కంఠంశెట్టి శ్రీను, పల్లి కుమార్ రాజ్ ప్రధానకార్యదర్శి కడలి భీమ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

## ర్యాలి గ్రామంలో కోడిపందాలపై పోలీసుల దాడి

**ఆత్రేయపురం పీఎస్ పరిధిలో 12 మంది అరెస్ట్, నగదు--కోడిపుంజులు స్వాధీనం.**



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ర్యాలి గ్రామ శివారు మైనర్ సత్తిబాబు మకాం వద్ద కోడిపందాలు జరుగుతున్నాయనే సమాచారంతో ఎస్ఐ, సిబ్బంది తో కలిసి శుక్రవారం దాడి నిర్వహించారు. ఈ దాడిలో కోడిపందాలు ఆడుతున్న 12 మంది వ్యక్తులను పట్టుకుని, వారి వద్ద నుంచి రూ.15,000 నగదు, నాలుగు కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆత్రేయపురం పోలీసులు వెల్లడించారు. అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఎస్సై రాము హెచ్చరించారు.

## వాడపల్లి వెంకన్న సన్నిధిలో సినీ నటుడు రాజ్ తరుణ్ ప్రత్యేక పూజలు

**రాజమండ్రి ఇంటెలిజెన్స్ ఎస్పీ కె.ఎన్. రావు కుటుంబ సమేతంగా దర్శనం.**

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట



కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని రాజమండ్రి ఇంటెలిజెన్స్ ఎస్పి కె.ఎన్. రావు కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అదేవిధంగా ప్రముఖ తెలుగు సినీ నటుడు రాజ్ తరుణ్ కూడా బుధవారం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ప్రముఖులను ఆలయ అధికారులు సాదరంగా స్వాగతించి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన శ్రీ స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెనాలి సత్యనారాయణ చౌదరి, గట్టం మాణిక్యాలరావు, చప్పిడి సత్యనారాయణ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



## దేవరపల్లి-కేతరాజుపల్లి-వేదిరేశ్వరం గ్రామాల్లో టీడీపీ సమావేశాలు

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయానికి సమన్వయంతో ముందుకు సాగాలి
- మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి ప్రసాద్.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.





కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో దేవరపల్లి, కేతరాజుపల్లి, వేదిరేశ్వరం గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ గ్రామస్థాయి సమావేశాలు బుధవారం నిర్వహించారు. దేవరపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు మట్టపర్తి మణికంఠ, కేతరాజుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండేపూడి రామకృష్ణ, వేదిరేశ్వరం గ్రామ పార్టీ అధ్యక్షుడు సరిపెల్ల వెంకట శ్రీనివాస రాజు అధ్యక్షతన ఈ సమావేశాలు జరిగాయి. సమావేశాలకు జిల్లా, మండల స్థాయి టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరుకాగా, వేదిరేశ్వరం గ్రామంలో మహిళల భాగస్వామ్యం విశేషంగా కనిపించింది. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం గత 18 నెలల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయానికి అన్ని పార్టీలతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇకపై ప్రతి నెల ఒకటో తేదీన గ్రామస్థాయి సమావేశాలు నిర్వహించి, గ్రామ సమస్యలను చర్చించి, అవసరమైతే మండల, జిల్లా నాయకుల దృష్టికి, తదుపరి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, మాసాబత్తుల ఆనందరావు, కాసా సాగర్, జక్కంపూడి బాలాజీతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## తీరనున్న విద్యుత్ లోవోల్టేజ్ సమస్య

**రూ 5 కోట్లతో నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్ మంత్రి సుభాష్ ప్రారంభం.**

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం



వేసవిలో విద్యుత్ లో ఓల్టేజ్ సమస్యలతో సతమతమయ్యే గ్రామాలకు శాశ్వత పరిష్కారం చూపించారు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్. ద్రాక్షారామ గ్రామపంచాయతీ పరిధిలోని లేఔట్--4లో ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో రూ. 3.05 కోట్లతో నిర్మించిన 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్, రూ.2 కోట్లతో చేపట్టిన విద్యుత్ ఆధునీకరణ పనులను మంత్రి వాసంశెట్టి సుభాష్ బుధవారం ప్రారంభించారు. దీంతో ఏళ్ల తరబడి 15 గ్రామాల్లో ఉన్న లో వోల్టేజ్ సమస్య కష్టాలు తీరనున్నాయి. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ఈ నూతన సబ్ స్టేషన్ ప్రారంభంతో ద్రాక్షారామతో పాటు వెలంపాలెం,జగన్నాయకులపాలెం, ఆదివారపు పేట, వెల్ల, వెల్లసావరం, ఏరుపల్లి, గొల్లలచెరువు, వాటర్ వర్క్స్, కందులపాలెం, హసన్‌బాద్ ఉండూరు, భీమక్రోసుపాలెం, తోటపేట, అన్నాయిపేట, వేగాయమ్మపేట, వెంకటాయపాలెం తదితర గ్రామాలకు శాశ్వత లో వోల్టేజ్ సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారం, అగ్రికల్చరల్ సర్వీసులకు 9 గంటల విద్యుత్ లభిస్తుందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి విద్యుత్ మౌలిక వసతులు కీలకమన్నారు. ఈ సబ్ స్టేషన్ ద్వారా గృహాలు, వ్యవసాయం, వాణిజ్యం, పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వచ్చి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే ద్రాక్షారామ సెక్షన్ పరిధిలో విద్యుత్ పోల్స్ ఎత్తు పెంచడం, కొత్తగా 19 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు, పాడైన పోల్స్ స్థానంలో కొత్తవి ఏర్పాటు, షార్ట్ డి టి ఆర్ ఎస్, పాడైన కండక్టర్ మార్పు, ఎల్ టి ఏ బి కేబుల్ తదితర పనుల కోసం రూ. 2.01 కోట్లుతో పనులు పూర్తి చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు 8 సబ్ స్టేషన్లు మంజూరు కాగా మొదటగా ఇక్కడే ప్రారంభిం చామన్నారు. రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ద్వారా గడచిన 19 నెలల్లో 30 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రాను న్నాయని, వీటి ద్వారా 20 లక్షల ఉద్యోగాల కల్పన సాధ్యమవుతుంది అన్నారు. విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి రాజేశ్వరి మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈకార్య క్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, సర్పంచ్ కొత్తపల్లి అరుణ కూటమి పార్టీ సీనియర్ నాయకులు చింతపల్లి వీరభద్రావు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకె అన్నపూర్ణ, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు పెంకే సాంబశివరావు, మేడిశెట్టి రవికుమార్, చవ్వాకుల నారాయణ మూర్తి, పిఎసిఎస్ చైర్మన్ ముప్ప నపల్లి గణేష్, ఆకే టి కృష్ణ, బొండా వెంకన్న, బుచ్చిరాజు, కొత్తపల్లి శ్రీనుబాబు, విద్యుత్ శాఖ ఈ ఈ కే రత్నాలు రావు, ఈ ఈ టెక్నికల్ విజయానంద్,ఏ ఈ వెంకటరమణ, పలువురు అధికారులు, కూటమి పార్టీ నాయ కులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
గురువారం 05 ఫిబ్రవరి 2025

# బత్తలపల్లిలో వీబీ-జీ రాంజీ సభా ప్రాంగణాన్ని పరిశీలించిన హరీష్ బాబు

## విక్షిత్ భారత్--రోజ్‌గార్, అజీవికా మిషన్ అవగాహన సదస్సు ఏర్పాట్లను పరిశీలించిన హరీష్ బాబు





ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలంలో నిర్వహించనున్న వీబీజీ రాంజీ జాతీయ ఉపాధి కార్మికుల సభకు ప్రాంగణాన్ని బుధవారం మంత్రి కార్యాలయం ఇంచార్జ్ హరీష్ బాబు పరిశీలించారు. బత్తలపల్లి మండల కేంద్రంలో ఈ నెల 6వ తేదీన నిర్వహించనున్న విక్షిత్ భారత్--రోజ్‌గార్ మరియు అజీవికా మిషన్ గ్రామీణ పథకం ( వీబీ-జీ రాంజీ) అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా మంత్రి సత్య కుమార్ యాదవ్, టిడిపి ధర్మవరం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన ఇంచార్జ్ పాల్గొంటున్నారన్నారు. ఈ సందర్భంగా బత్తలపల్లి మండల ఎంపీడీవో నరసింహనాయుడుతో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి సభ ప్రాంగణాన్ని పరిశీలించి, సభ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు, వేదిక ఏర్పాటు, భద్రతా చర్యలు, పార్కింగ్, తాగునీటి సౌకర్యం, విద్యుత్ ఏర్పాట్లు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. హరీష్ బాబు మాట్లాడుతూ.. విక్షిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రోజ్‌గార్ మరియు అజీవికా మిషన్ గ్రామీణ పథకాలు పేదలు, యువత, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ పథకాలపై గ్రామీణ ప్రజలకు పూర్తి అవగాహన కల్పించడమే ఈ సదస్సు ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఆకులేటి భాస్కర్, టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం రమణ, బీజేపీ నాయకులు వీరనారప్ప, కావేటి మల్లికార్జున, సురేంద్ర, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీర జవాన్ కు ఘన నివాళులు.



ప్రజా భూమి, లేపాక్షి:

మండల పరిధిలోని కోడిపల్లిలో వీర జవాన్ చంద్రశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ సిఆర్పిఎఫ్ క్యాంప్ ఎస్ ఐ నాగమణి కోడి పల్లి గ్రామం చేరుకొని వీర జవాన్ చంద్రశేఖర్ రెడ్డి చిత్రపటానికి వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నక్సలైట్లు పేల్చిన బాంబుల దాడిలో చంద్రశేఖర్ రెడ్డి వీరమరణం పేర్కొన్నారు. వీర జవాన్ చంద్రశేఖర్ రెడ్డి దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గంగాధర్, మాజీ సర్పంచులు నాగరాజు, జయ కృష్ణారెడ్డి, ఎంఈఓ నాగరాజు, వీర జవాన్ మిత్రమండలి సభ్యులు, పోలీస్ అధికారులు, సచివాలయ సిబ్బంది, వీర జవాన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉల్లాస్ అక్షరాంధ్రపై సచివాలయ సిబ్బందికి అవగాహన కార్యక్రమం




ప్రజా భూమి, లేపాక్షి

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన సచివాలయ సిబ్బందికి ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా 2000 మందిని ఉల్లాస అక్షరాంధ్ర కార్యక్రమంలో ఎంపిక చేయడం జరిగిందన్నారు. వయోజనులకు ఈ కార్యక్రమం ద్వారా విద్యను నేర్పించడం జరుగుతుందన్నారు. సర్వే ద్వారా ఎంపిక చేసిన వయోజనుల జాబితాను త్వరితగతిన ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. అడల్ట్ ఎడ్యుకేషన్ డివిజన్ సూపర్వైజర్ వరప్రసాద్ మాట్లాడుతూ, ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుండి 8 గంటల వరకు వాలంటీర్లు వయోజనులకు విద్యను నేర్పించాల్సి ఉం దన్నారు. వారికి ఆడియో, వీడియో ద్వారా పాఠాలు ఏ విధంగా నేర్పించాలి, వర్క్ బుక్ ఏ విధంగా రాయాలి అన్న విషయంపై వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఏపిఎం సువర్ణ మాట్లాడుతూ, ఆయా గ్రామాల్లోని ఆనిమేటర్లు ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమంలో ఉల్లాసంగా పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ, వెలుగు ఆని మేటర్లు పాల్గొన్నారు.

# సప్పలమ్మ ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

ప్రజాభూమి, లేపాక్షి:

మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో సప్పలమ్మ ఆలయ నిర్మాణం కోసం టిడిపి నేత నాయన పల్లి వీర శేఖర్ బుధవారం కమిటీ సభ్యులకు 5016 రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆలయ నిర్మాణాలకు ధార్మిక కార్యక్రమాలకు తన వంతు ఆర్థిక సహకారం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. భాగంగానే సప్పలమ్మ ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహకారం అందజేశానన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహమూర్తి, నాయకులు చెన్నప్ప, నరసింహప్ప, హరి, గంగాధరప్ప, మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతి లడ్డు కల్తీ చేసి హిందువుల మనోభావాలు దెబ్బతీశారు.. చిలకం మధుసూదన్ రెడ్డి

## ఆవు లేకుండా పాలు, పాలు లేకుండా నెయ్యి, నెయ్యి లేకుండా లడ్డూ ఎలా వచ్చింది..

## జనసేనకు చెడ్డపేరు తెస్తే ఎంతటివారినైనా పక్కనపెట్టేందుకు పార్టీ వెనుకాడదు. చిలకం

ప్రజా భూమి, ధర్మవరం



కలియుగ దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి కల్తీ నెయ్యితోనే లడ్డూలు తయారు చేశారని, ఇది మహా పాపమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన ప్రెస్మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల వైసీపీ వాళ్ళు తిరుమల లడ్డులో కల్తి నెయ్యి చేయలేదని అసత్య ఆరోపణలు చేస్తున్నారని కల్తీ చేయకపోతే వాళ్లు అలిపిరి మెట్ల దగ్గర ప్రమాణం చేసేకి సిద్ధంగా ఉన్నారా అంటూ అదేవిధంగా కల్తీ చేశారని ప్రమాణం చేసేకి మేము సిద్ధంగా ఉన్నామని ఆయన ప్రశ్నించారు. మీరు చేసిన కల్తి నెయ్యి దోపిడీని బట్టబయలు చేశామని పవన్ కళ్యాణ్ పై లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని తిరుమల కల్తీ లడ్డు వాస్తవం అని ఇప్పటికైనా ఒప్పుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. తిరుమల దేవస్థానంలో వైసిపి ప్రభుత్వ హయంలో శ్రీవారి లడ్డు తయారీలో నెయ్యకు బదులు రసాయానాలతో కూడిన సింథటిక్ పదార్థాలు కలిగిన నెయ్యి తో కల్తీ లడ్డూలను తయారు చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. ఆవు లేదు, పాలు లేదు, పెరుగు లేదు, మరి నెయ్యి ఎలా వచ్చిందో మీరు చేసిన వ్యవహారం ప్రజలందరికీ తెలుసని వెంకటేశ్వర స్వామి భక్తులను, హిందువులను హిందూ సాంప్రదాయాలను, తిరుమల లడ్డును వైసీపీ వాళ్ళు అపవిత్రం చేశారన్నారు. ఇటీవల సిట్ దర్యాప్తులో లడ్డు తయారీలో ఒక్క చుక్క ఆవు పాలు లేకుండా, కృత్రిమ నెయ్యిని వినియోగించారని కుండబద్దలు కొట్టినట్టు చెబుతున్నప్పటికీ, వైసీపీ శ్రేణులు దీన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని, తిరుమల లడ్డు ప్రసాదం కోసం వైసీపీ హయాంలో నెయ్యి సరఫరా కాంట్రాక్టులో తీవ్రవనీతి అధర్మ చర్యలు చోటు చేసుకున్నాయని వైసీపీ పాలనలో అన్ని శాఖల మంత్రిగా ఉన్న సభ్యుల రామకృష్ణారెడ్డి ఇప్పుడు కల్తీ సహజమే అని చెబుతున్నారు. అంటే వీళ్ళకి ప్రజల మీద చట్టం మీద, ధర్మం మీద కనీస గౌరవం బాధ్యతలు అస్సలు లేవన్నారు. రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యక్తిగత అంశాలను పార్టీకి రుద్దడం సరికాదని అది ఆయన వ్యక్తిగత విషయం అయినప్పటికీ ఆయన ను పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనవద్దని పార్టీ అధిష్టానం తెలియజేసిందని ఈ మొత్తం వ్యవహారాన్ని త్రిసభ్య కమిటీ పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. జనసేనకు చెడ్డపేరు తెస్తే ఎంతటివారినైనా పక్కనపెట్టేందుకు పార్టీ వెనుకాడదని స్పష్టం చేశారు.

# పుట్లూరు మండల చెరువుకు చేరుతున్న సాగునీటీని పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం






ప్రజా భూమి, పుట్లూరు.

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆద్వర్యంలో పుట్లూరు మండలంలో ఉన్న సుబ్బారాయసాగర్ ప్రాజెక్టు ద్వారా మండల కేంద్రంలోని పుట్లూరు చెరువుకు చేరుతున్న సాగునీటిని పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులుగా ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి. రామాంజనేయులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పుట్లూరు మండల అధ్యక్షులు ఎన్ గోపాలకృష్ణ,కార్యదర్శి సత్తార్ గోపాల్ యాదవ్ మరియు మండల సమితి నాయకులు హాజరయారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు గారు మాట్లాడుతూ పుట్లూరు మండలంలో ఉన్నటువంటి పుట్లూరు చెరువు కోమటికుంట్ల చెరువు గరుగు చింతలపల్లి చెరువు బొప్పేయిపల్లి చెరువుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించే విధంగా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని గత సంవత్సరం తరహాలో అరకొరగా సాగునీరు విడుదల చేసి,పుట్లూరు మండల ప్రజలు త్రాగునీటి ఇంబందితో రైతులు సాగునీటితోను చాలా ఇంబందులు పడ్డారు కనుక, పుట్లూరు మండలంలోని అన్ని చెరువులను నింపి చివరాయకట్టు వరకు సాగునీరు అందించాలని రైతు లకు ఇబ్బంది కలిగే విధంగా కాకుండా, రైతులకు, పంటలకు,సరిపడే విధంగా పూర్తిస్థాయిలో నీరు అందించాలని కోరారు. రైతుల పట్ల రైతాంగం పట్ల మండల ప్రజల పట్ల సాగునీరు త్రాగునీరు సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షుడు బి చిన్నికృష్ణుడు యాదవ్, మండల సహాయ కార్యదర్శులు ఏ. నాగయ్య,టి.ఓబులయ్య, మండల కమిటీ నాయకులు ఎం.పూలరంగడు, బి.ఓబుల్ రెడ్డి, టీ.పెద్ద ఓబులయ్య, జీరంగి ఆంజనేయులు, రైతులు పద్మనాభరెడ్డి,టీ. పెద్దయ్య నాగలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

## -యువత మత్తుకు బానిసలు కావద్దు -డీయస్పీ కెవి మహేష్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

యువత గంజాయి, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హిందూపురం డి.ఎస్.పి. కెవి మహేష్ సూచించారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి హిందూపురం మున్సిపల్ పరిధిలోని మోతుకపల్లి ఎస్సీ కాలనీలో డి.ఎస్.పి కేవి మహేష్, వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు, సిబ్బందితో కలిసి కాలనీవాసులతో సమావేశం నిర్వహించారు. తొలుత కాలనీలోని శ్రీరాముడి దేవాలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం ప్రజలకు ముఖ్యంగా యువతకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మహేష్ మాట్లాడుతూ, యువత చెడు వ్యాసనాలకు బానిసలు కాకుండా సంపాదన చేసుకోవాలన్నారు. యువకులు ఎలా ఎదగాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. హేళన చేసిన వ్యక్తులకు మాటలతో కాకుండా ఆదర్శంగా ఎదిగి సమాధానం చెప్పాలని సూచించారు. అంతేకాకుండా ప్రతి ఏడాది వినాయక చవితి పండుగ సందర్భంగా వేలకు వేలు ఖర్చు పెట్టి డ్రెస్ లు, కళ్ళజోడ్లు లాంటివి కొనుగోలు చేసి మద్యం సేవించి అల్లర్లు సృష్టించేది జీవితం కాదన్నారు. సత్తా ఉంటే, దేవుడి మీద నమ్మకం ఉంటే ఎదిగి ఒక విగ్రహం విరాళం ఇవ్వండి, అప్పుడు నువ్వేంటో ప్రజలకు తెలుస్తుందని హితవు పలికారు. మంచి చదువులు చదువుకొని భవిష్యత్తు మీద దృష్టి పెట్టండని మహేష్ సూచించారు. అల్లరి,చిల్లరగా తిరుగకుండా తల్లిదండ్రుల మాటలు వింటూ చట్టాలను గౌరవించాలని, లేదంటే పోలీస్ పవర్ ఏంటో చూపిస్తామంటూ గట్టిగా హెచ్చరించారు. సీఐ రాజగోపాల్ మాట్లాడుతూ, మోతుకపల్లి ఎస్సీ కాలనీలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మద్యం సేవించి గొడవలు చేయడం, భార్యా భర్తల సమస్యలు, గంజాయి అమ్మడం, వాడటం లాంటి విషయాల గురించి కాలనీ వాసులను అడిగి తెలుసుకొన్నారు. అలాంటి వారు ఉంటే భయపడకుండా చట్టాన్ని చేతిలో తీసుకోకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులతోపాటు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువత నైపుణ్యతను పెంపొందించుకోవాలి

## -ఎస్.డి.జి.ఎస్ కళాశాలలో మెగా జాబ్ మేళా




ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత నైపుణ్యతను పెంపొందించుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ పేర్కొన్నారు. బుధవారం ఎస్.డి.జి.ఎస్ కళాశాల లో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకి దాదాపు 17 ప్రైవేట్ కంపెనీలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ శ్రీ సత్య సాయి జిల్లాలో నిర్వహించే నైపుణ్య కార్యక్రమాల గురించి క్లుప్తంగా వివరించారు. మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ, హిందూపురం నియోజక వర్గంలో స్కిల్ డెవలప్ మెంట్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమన్నారు. నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చదువుతో పాటు ప్రతి ఒక్కరిలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో స్కిల్ హబ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడ వెళ్లి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని యువతకు సూచించారు. యువత లక్ష్యసాధన దిశగా చిత్తశుద్ధితో కష్టపడి పని చేస్తే ఎంతటి కష్టత రమైన పని అయినా కూడా విజయవంతం అవుతుందన్నారు. జీవితంలో ఏదైనా సాధించాలనే కసి, తపన, లక్ష్యం ఉండాలని ఉద్యోగం చిన్నదా, పెద్దదా అనే ఆలోచన కంటే ముందు జీవితంలో స్థిరపడాలనే లక్ష్యం ఉండాలన్నారు. కొంత కాలం కష్టపడితే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. సమాజాన్ని తెలుసుకునేందుకు ఒక అడుగు బయటపెట్టి బాహ్య ప్రపంచాన్ని చూస్తే ఎన్నో అవకాశాలు లభిస్తాయన్నారు. నైపుణ్యాలు పెంపొందించుకుంటే మంచి అవకాశాలు లభిస్తాయని సూచించారు. అదే విధంగా సత్య సాయి జిల్లాలో రాబోయే రోజులలో కియా లాంటి పరిశ్రమలు రాబోతున్నాయని, వాటికీ అనుగుణంగా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి సూచించారు. యువతీ, యువకులకు సోలార్ రంగంలో శిక్షణలు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య మాట్లాడుతూ, హిందూపురం శాసన సభ్యులు బాలకృష్ణ ఆదేశాల మేరకు మూడు నెలలకు ఒకసారి హిందూపురం లో జాబ్ మేళాలు నిర్వహిస్తామని తెలిపారు. మరిన్ని పరిశ్రమలు రావడానికి హిందూపురం శాసన సభ్యులు ఎంతో కృషి చేస్తున్నారని తెలియజేశారు. హిందూపురం డిఎస్పీ మహేష్ మాట్లాడుతూ, యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా, డ్రగ్స్ గంజాయి వాటికి దూరంగా ఉండి, తమ చదువుపై దృష్టి పెట్టి, వారి నైపుణ్యాలు పెంపొందించుకొని, స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా ఉపాధి అవకాశాలు పొందాలని తెలియజేశారు. జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశామని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళాలో కళాశాల కరెస్పాండంట్ బైసాని రాం ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర కుమార్, వివిధ కంపెనీల ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు చేసేదే చెబుతారు చెప్పింది చేసి చూపిస్తారు

- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి
- మొత్తం 50 మందికి 63 లక్షల రూపాయల చెక్కులు అందజేత
- 19 నెలల్లో 452 మందికి రూ.4.86 లక్షలు అందించాం ఎమ్మెల్యే దగ్గుపాటి




ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసేదే చెబుతారు. చెప్పిందే చేస్తారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులును ఎమ్మెల్యే పంపిణీ చేశారు. మొత్తం 50 మందికి 63 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కష్ట సమయంలో ఆదుకున్నారని లబ్ధిదారులు ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేనివిధంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలను ఆదుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 452 మందికి రూ. 4.86 లక్షలు అందించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఇందులో మైనార్టీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేకంగా చొరవ చూపుతున్నారన్నారు. మరోవైపు ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తున్నారన్నారు. పింఛన్ల పెంపు, అన్నక్యాంటీన్లు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలను చెప్పిన మాట ప్రకారం అమలు చేస్తున్నామన్నారు. ప్రపంచం మొత్తం ఏపీ వైపు చూసే విధంగా నేడు పెట్టుబడులు వస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో గూగుల్ వంటి సంస్థలు కూడా ఏపీకి వచ్చాయన్నారు. ఓవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. హంద్రీనీవా కాలువను కేవలం 100రోజుల్లోనే వెడల్పు చేసి 40 టీఎంసీల మేర నీరు తీసుకువచ్చారన్నారు. రానున్న రోజుల్లో మరికొంత నీరు వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మార్చడంతో పాటు కొన్ని పరిశ్రమలు కూడా తీసుకొస్తున్నారని, ఇది పేదల పక్షాన నిలబడుతున్న ప్రభుత్వం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# అంగరంగ వైభవంగా వెంకటరమణుని కళ్యాణం

- వెంకటరమణ ని కళ్యాణం కమనీయం
- గోవింద నామస్మరణలతో మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం
- బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత ఆధ్వర్యంలో అన్నదానం



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణం నడిబొడ్డున కొలువై ఉన్న శ్రీ పద్మావతి సమేత వెంకటరమణని ఆలయంలో మాఘ మాసాన్ని పురస్కరించుకుని వార్షిక బ్రహ్మో త్సవాల్లో భాగంగా పద్మావతి సమేత వెంకట రమణుని కళ్యాణం కమనీయంగా వేద పండితులు బుధవారం నిర్వహించారు. ఆలయ ప్రాంగణం ఏడుకొండలవాడా వెంకటరమణా గోవిందా గోవిందా అని గోవింద నామ స్మరణతో మారుమో గాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన శ్రీవారికి పంచామృతాభిషేకం సహస్రనామార్చన గోవింద నామస్మరణ తదితర పూజ కైంకర్యాల అనంతరం కళ్యాణ వెంకటరమణుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంత రం ఉదయం 9:30 నిమిషాలకు ఉభయ దారులు బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి వి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులతో వెంకటరమణ ని కళ్యాణ మహోత్సవములో పాల్గొని స్వామివారి కళ్యాణ వేడుకలు నిర్వహిస్తూ వీక్షించారు. ఈ సందర్భంగా బి వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి సేవ చేయించుకోవడం, దేవదేవుని కళ్యాణంలో పాల్గొనడం భగవంతుడు కల్పించిన అదృష్టం అన్నారు. మాఘ మాసంలో వెంకటేశ్వరుని కళ్యాణ మహోత్సవం రోజు భక్తాదులకు అన్నదానం నిర్వ హించడం మా కుటుంబ సభ్యులకు చాలా సంతోషా న్ని కలిగిస్తోందన్నారు. అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థప్రసాదాలను ఉభయ దారులకు అందజేసి ఆశీర్వచనాలు అందించారు. అంతకుముందుగా బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత కుటుంబ సభ్యులు స్వామివారికి గజ మాలలు సమర్పించారు. స్వామివారి కల్యాణం అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాదాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నప్రసాద కార్యక్రమంలో బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి, బ్రదర్స్ కుటుంబ సభ్యులు పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు.

## హరిహరపుత్రు అయ్యప్ప కు ప్రత్యేక పూజలు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు కోతి సమాధి సమీపంలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి, ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు. బుధవా రం ఉదయాస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు సాయి, మధు, గురుస్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం, సహస్రనామార్చన, బిల్వ అర్చన, అష్టోత్ర శతనా మావళి, తదితర పూజ కైకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో కార్తీక మాసం, 365 రోజులలో ప్రతి నిత్యము బుధవార రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంగ జరుగుతోందన్నారు. ప్రతి మాసంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రంలో విశేష పూజలు కూడా నిర్వహించడం జరుగుతుం దన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పా టు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశా రు. ఈ కార్యక్ర మంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బండ్ల గణేష్ కు బ్రహ్మరథం పట్టిన కూటమి నేతలు



ప్రజాభూమి, సిద్దవటం;

ప్రముఖ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తిరుమలకు పాద యాత్రగా వస్తానన్న మట్టు క్కుబడిలో భాగంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి మట్నక్కు తీర్చుకోవడానికి పాదయాత్రగా వెళుతున్నారు అందులో భాగంగా 17వ రోజు కడప చెన్నై రహదారి మీదుగా సిద్దవటం మండలంలోకి ప్రవేశించారు ఈ సందర్భంగా పలువురు టిడిపి, జనసేన నాయకులు దారిలో బండ్ల గణేష్ కు బ్రహ్మరథం పడుతూ ఘనంగా స్వాగతం పలికి తన పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. బండ్ల గణేష్ ని కలిసి మద్దతు తెలిపి శాలువాలు, పూల మాలలు వేసిన వారిలో రాజంపేట పార్లమెంటు టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య, నియట్లజక వర్గ టిడిపి అధికార ప్రతినిధి రామ్మోహన్ నాయుడు, ఎన్నారై చలపాటి చంద్ర, దేరంగుల శ్రీకాంత్, టిడిపి మండలాధ్యక్షుడు రాజశేఖర్ యాదవ్, అవ్వారు రవిశంకర్, తెలుగు యువత పుత్తా సుధీర్, అవ్వారు రాజారాం, జింకా శ్రీనివాసులు వున్నారు. అనంతరం సాయి నగర్ మైదానంలో మధ్యాహ్నం కాసేపు సేద తీరి భోజనం తర్వాత మళ్ళీ తన పాదయాత్రను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పుత్తా ఎల్లయ్య, పుత్తా శివానంద, దాసరి వినోద్ కుమార్, బిట్టా సాయి, బాణాల హరి, సామల చెంగయ్య, వెంకటేశు, నరేష్ పలువురు చేనేత కార్మికులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం



ప్రజాభూమి, సిద్దవటం:

పోన్నవోలు కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చెంచులక్ష్మి కాలనీలో బుధవారం వైద్యురాలు పి రంగలక్ష్మి ప్రపంచ క్యాన్సర్ దినోత్స వం సందర్భంగా కాలనీ నందు మహిళలకు టీనేజ్ ఆడపిల్లలకు మరియు అక్కడి ప్రజలకు క్యాన్సర్ గురించి వివరించడం జరిగినది చిన్నవయసులో పెళ్లిళ్లు చేయడం వలన గర్భస్రావాలు జరిగి రక్తహీనత మరియు గర్భసంచి సరిగా ఎదుగుదల కాకపోవడం లాంటి కారణాల వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని కనుక సరైన సమయంలో పెళ్లి చేసుకుంటే ఇలాంటి సమస్యల నుంచి కాపాడుకోవచ్చునని లేకపోతే గర్భాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉంటాయని పాన్ గుట్కా ఇలాంటివి తీసుకోవడం వల్ల నోటి క్యాన్సర్ వస్తుందని అలాగే ఎవరికైనా రొమ్ములలో ఏవైనా చిన్నవి గాని పెద్దవి గాని కనితలు (గడ్డలు) లాంటివి ఉంటే మీరు ఆలస్యం చేయకుండా మా ఆరోగ్య కార్యకర్తలకు చెబితే వారు పరీక్షలు చేసి ఉచిత వైద్యం అందిస్తారని కాలనీలో యువత పొగాకు గుట్కా పాన్ బీడీ సిగరెట్టు లాంటి వాటికి దూరంగా ఉండాలని ఇలాంటి దుర అలవాట్లకు దూరంగా ఉండాలని దీని ద్వారా నోటి క్యాన్సర్ వస్తుందని అక్కడ పిల్లలకు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనరసమ సూపర్వైజర్ మౌలాలి ఏఎన్ఎంస్ అంజనాదేవి శారద ఆశ పద్మజ భారతి కాలనీ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## నేడు విద్యుత్ అంతరాయం



ప్రజా భూమి తొండూరు :

రేపు అనగా 05.02.2026వ తేదీ, గురువారం ఉద యం 09.30 గంటల నుండి మధ్యాహ్నం 12:00గంటల వరకు 11కెవి తొండూరు టౌన్ ఫీడర్ లైన్ షిఫ్టింగ్ వర్క్ కారణంగా 33/11కేవీ తొండూరు సబ్ స్టేషన్, పరిధిలోని తొండూరు గ్రామంలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది మరియు ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 14:00గంటల వరకు 11కెవి మదూరు టౌన్ ఫీడర్ , సైదాపురం లిఫ్ట్ ఇరిగేషన్ లైన్ షిఫ్టింగ్ వర్క్ కారణంగా 33/11కేవీ మదూరు సబ్ స్టేషన్, పరిధిలోని మదూరు, సైదాపురం కృష్ణం గారి పల్లి గుండ్లమడుగు తేలూరు మరియు తుమ్మలపల్లి గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది .దయచేసి ప్రజలు మరియు రైతులందరూ సహకరించవలసినదిగా కోరుతున్న విద్యుత్ ఏఈ వి.బాలసంజీవులు.

## అరటి సాగులో మెలకువలు పాటించి, అధిక దిగుబడి పొందండి



ప్రజాభూమి,పులివెందుల

రైతులు అరటి సాగులో తగినన్ని మెలకువలు పాటించి అధిక దిగుబడి పొందాలి అని అరటి పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త,అధిపతి డా. వి.ఎన్.పి. శివరామకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని నల్లపురెడ్డి పల్లె గ్రామంలో ఉలవందుల అరటి పరిశోధనా కేంద్రం ఆధ్వర్యంలో కనిగిరి లోని కడిరి బాబు రావు డిగ్రీ కళాశాల ఆర్ హెచ్ డబ్ల్యు ఈ పి విద్యార్థులతో కలిసి రైతు సదస్సు,అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అరటి పరిశో ధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త,అధిపతి డా. వి.ఎన్. పి. శివరామకృష్ణతో పాటు ఉద్యానవన శాఖాధి కారి రాఘవేంద్ర రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భం గా ఆధునిక అరటి సాగు పద్ధతులు, పంటల ఉత్పత్తి పెంపు మార్గాలు, రోగ నివారణ చర్యలు ప్రభుత్వ పథకాలపై రైతులకు వారు విలువైన సూచనలు అందించారు. అలాగే కడిరి బాబు రావు డిగ్రీ కళాశాల డీన్ డా. వియన్న గౌడ్, ఆర్ హెచ్ డబ్ల్యు ఈ పి ఇన్చార్జ్ అఖిల్ బాబు, ఓ.ఏ.ఎం. భారత్ ఈ కార్యక్రమంలో పాల్గొనిఆర్ హెచ్ డబ్ల్యు ఈ పి ద్వారా విద్యార్థులు పొందుతున్న గ్రామీణ అనుభవాల ప్రాధాన్యతను వివరించారు.అరటి పరిశోధనా కేంద్రానికి చెందిన శాస్త్రవేత్తలు డా. వై. సిరీష ,డా. మౌనిక రైతులకు పంటలలో వచ్చే వ్యాధులు, వాటి నియంత్రణ, పోషక యాజమా న్యం ఆధునిక సాగు సాంకేతికతలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆర్ హెచ్ డబ్ల్యు ఈ పి విద్యార్థులు డ్రోన్ టెక్నాలజీ, సేంద్రియ వ్యవసా యం, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టమ్, హైడ్రోపోనిక్స్, ఆక్వాపోనిక్స్, వర్టికల్ గార్డెనింగ్ వంటి ఆధునిక వ్యవసాయ అంశాలపై ప్రదర్శన (ఎగ్జిబిషన్) ఏర్పాటు చేసి రైతులకు వివరణ ఇచ్చారు. ఈ ప్రదర్శనలు రైతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## పొగాకు, ప్లాస్టిక్ రహిత ఆహారాలతో కాన్సర్ నియంత్రణ సాధ్యం-డాక్టర్ సుకన్య

### కాన్సర్ రహిత సమాజం నిర్మిద్దాం -ప్రిన్సిపల్ శ్రీనివాసులు




ప్రజాభూమి,పులివెందుల

పొగాకు, ప్లాస్టిక్ రహిత ఆహారాలతో కాన్సర్ నియంత్రణ సాధ్యం అని ప్రభు త్వ సర్వజన ఆసుపత్రి ప్రముఖ సర్జన్ వైద్యులు డాక్టర్ సుకన్య పేర్కొన్నారు. ప్రపంచ కాన్సర్ దినం సందర్భంగా పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 స్నేహిత అమృత హస్తం సేవాసమితిల సంయుక్త ఆధ్వర్యం లో బుధవారం విద్యార్థినిలకు కాన్సర్ పై అవగా హనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుకన్య మాట్లాడుతూ ప్రస్తుత కాలక్రమేణా మనిషి జీవన శైలి, ఆహారపు అలవాట్లు, వాతావరణ మార్పులు మానవాళి మనుగడ పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి అని, పురుషులలో ను, మహిళలలోనూ శరీరం లో వచ్చే కాన్సర్ ల రకాలను వివరించారు. కాన్సర్ వచ్చే మార్గాలు, కాన్సర్ గుర్తించే పద్ధతులు, కాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కాన్సర్ నియంత్రణ మార్గాలను వివరించారు. అనంతరం ప్రిన్సిపల్ శ్రీనివాసులు మాట్లాడుతూ కాన్సర్ ప్రాణాంతకంగా మారుతోంది అని అందుకు కారణం మనం నిత్యం తీసుకునే జంక్ ఫుడ్, ఫాస్ట్ లే ప్రధాన కారణం అని మంచి ఆహారపు అలవాట్లను అలవరచుకోవాల న్నారు. కాన్సర్ పై అవగాహనతో కాన్సర్ రహిత సమాజం నిర్మిద్దాం అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ బాలనారాయ ణ,ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ శ్రీ నిత, శ్రీనివాసులు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## హనుమద్ వాహనంపై శ్రీ రంగనాథుడు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగం గా బుధవారం రాత్రి శ్రీ రంగనాథ స్వామి వారు శ్రీదేవి భూదేవి అమ్మవారిలతో కలిసి హనుమద్ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం శ్రీ రంగనాథ స్వామి వారిని కల్పవృక్ష వాహనంపై ఊరేగించారు. ఈ సందర్భం గా భక్తులు స్వామివారిని దర్శించుకుని కాయ కర్పూరం సమర్పించి పూజలు నిర్వహించారు. సాయంత్రం హనుమ ద్ వాహనం పై కొలువుతీరిన శ్రీ రంగనా థుని ఉబయ దారులు భక్తిశ్రద్ధలతో పూజించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఈవో కె.వి రమణ ఆలయ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నా రు. శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా మంగళవారం రాత్రి డాక్టర్ నాగేశ్వరరావు బృందం సాసవల చిన్నమ్మ కథ ప్రదర్శించారు.ఈ కార్యక్ర మానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

## ఎన్పీటీఈఎల్ ట్రోఫీతో ఆర్జీయూకేటీ--ఆర్కే వ్యాలీకి జాతీయ గుర్తింపు



ప్రజాభూమి, వేంపల్లె

చెన్నై ఐఐటీ మద్రాస్లో నిర్వహించిన ఎన్పీటీఈఎల్ "ఇంటరాక్షన్ విత్ స్టార్లు" కార్యక్రమంలో ఈఈఈ విభాగంలో అత్యధిక ఎన్పీటీఈఎల్ సర్టిఫికెట్లు సాధించినందుకు ఆర్జీయూకేటీ--ఆర్కే వ్యాలీ క్యాంపస్కు ప్రతిష్టాత్మక ఎన్పీటీఈఎల్ ట్రోఫీ లభించింది. ఈ ఘనతతో విశ్వవిద్యాలయం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ డీన్ (అకడమిక్స్) డా.రమేష్ దౌండ్కర్ ఎస్పీఓసీగా పాల్గొని, స్టార్ కేటగిరీలో మూడు ఎన్పీటీఈఎల్ స్టార్ అభినందన సర్టిఫికెట్లు అందుకున్నారు. అలాగే సీఎస్ఈ విభాగానికి చెందిన అధ్యాపకుడు సత్యానంద రామ్ నందిగం తన అకడమిక్ ప్రతిభకు గుర్తింపుగా ఎన్పీటీఈఎల్ స్టార్ అభినందన సర్టిఫికెట్ను అందుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ ఏవీఎస్ఎస్ కుమార స్వామి గుప్త, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. పెనుగొండ రవి కుమార్, ఈఈఈ విభాగాధిపతి ఏ. శ్రీకాంత్ రెడ్డి, ఈసీఈ విభాగాధిపతి డా. సుధాకర్ రెడ్డి, అసోసియేట్ డీన్ నవీన్ కుమార్, భాస్కరయ్య లు హర్షం వ్యక్తం చేస్తూ అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు.

## హిందువుల మనో భావాలతో ఆటలొద్దు

### తిరుమల లడ్డూ కల్తీపై అతికారి క్రిష్ణ నిప్పులు



ఒంటిమిట్ట, ప్రజాభూమి:

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ విషయంలో వైసీపీ ఆడుతున్న దొంగ నాటకాలను జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ తీవ్రంగా తిప్పికొట్టారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో తిరుమల పవిత్రతను మంటగలిపేలా వ్యవహరించారని మండిపడ్డారు. వైసీపీ నిజాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తుందని నిప్పులు చెరిగారు. లడ్డూ తయారీలో వాడే నెయ్యి కల్తీ జరిగిందని ఆధారాలతో సహా బయటపడినా, వైసీపీ నేతలు సిగ్గులేకుండా బుకాయిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది హిందూ భక్తుల మనోభావాలతో గత వైసీపీ ప్రభుత్వం ఆటలాడుకుందని, దీనికి వారు ప్రాయశ్చిత్తం చేసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని, ప్రజల దృష్టిని మళ్లించేందుకు వైసీపీ చేస్తున్న కుట్రలను జనసేన కార్యకర్తలు, భక్తులు ఎక్కడికక్కడ అడ్డుకుంటారని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం తిరుమల పూర్వ వైభవాన్ని, పవిత్రతను కాపాడటానికి కట్టుబడి ఉందని అతికారి క్రిష్ణ స్పష్టం చేశారు. శ్రీవారి పవిత్రతను కాపాడే క్రమంలో జనసేన పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందని, వైసీపీ నేతల అవాస్తవ ప్రచారాలను ప్రజలు ఎవరూ నమ్మవద్దని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు మాడా జయక్రిష్ణ, టిడిపి రాజంపేట పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య, ఎన్నారై చలపాటి చంద్ర, దేరంగుల శ్రీకాంత్, అవ్వారు రవిశంకర్, రామ సుబ్బారెడ్డి, గంగయ్య, విజయ్, బాబి, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ టిడిపి మండలాధ్యక్షుడి మృత దేహానికి నివాళులు అర్పించిన కూటమి నేతలు



ప్రజాభూమి,ఒంటిమిట్ట:

టిడిపి మాజీ మండల అధ్యక్షుడు మామిడి శ్రీనివాసులు ఆకస్మికంగా మరణించడంతో చిన్నకొత్తపల్లి గామంలోని వారి స్వగృహంలో ఆయన పార్థివదేహానికి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయుడు, రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి క్రిష్ణ పూలమాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్దాంజలి ఘటించారు. అనంతరం శ్రీనివాసులు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి మిత్రున్ని కోల్పోయామని ఆయనతో సాన్నిహిత్యాన్ని గుర్తుచేసుకున్నారు. శ్రీనివాసులు మృతి పార్టీకి తీరని లోటని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప జనసేన పార్టీ నాయకులు జి.వి రమణ, రాజంపేట పార్లమెంటు టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య, భగవాన్ రెడ్డి, ఒంటిమిట్ట సింగిల్ విండో అధ్యక్షుడు మాడా జయక్రిష్ణ, కిరణ్ కుమార్, ఎన్నారై చలపాటి చంద్ర, దేరంగుల శ్రీకాంత్, బాబి తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిద్ధవటం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పోకల హారిక



ప్రజాభూమి, సిద్దవటం:

మండల ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ రఫి కడప తాలూక పోలీస్ స్టేషనుకు బదిలీ కాగా బుధవారం నూతనంగా పోకల హారిక బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ, మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో వుంటూ ఎప్పటికప్పుడు పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారులకు న్యాయం జరిగేలా చూస్తామని, సామాన్య ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఆమె హామీ ఇచ్చారు. ఇసుక అక్రమ రవాణా, పేకాట, మద్యం వంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. మహిళల రక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించవచ్చని ఆమె సూచించారు. సిద్ధవటం మండలంలోని చారిత్రక ప్రాధాన్యత కలిగిన సిద్ధవటం కోట మరియు పరిసర ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు.

## పులివెందుల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన మధుసూదన్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై 2 గా మధుసూదన్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. కడప విఆర్ లో ఉన్న మధుసూదన్ రెడ్డిని పులివెందుల ఎస్ఐగా నియమిస్తున్నట్లు ఉన్నతాధికారులు నియామకాలు జారీ చేశారు. బాధ్యతలు చేపట్టిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వార్డు జాబితాను వైయస్ మనోహర్ రెడ్డికి అందజేసిన నాయకులు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు కమిటీ జాబితాను మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి లకు బుధవారం 23వ వార్డు నాయకులు స్టేట్ జాయింట్ సెక్రటరీ చంద్రమౌళి, వార్డు కన్వీనర్ కొంగనపల్లె మురళి, సంపత్, కిషోర్ ప్రతాప్ లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం కోసం వార్డు కమిటీలను నియమించడం జరిగిం దన్నారు. అందులో భాగంగా 23 వ వార్డు సంబం ధించిన కమిటీలు పూర్తి చేసి ఆ జాబితాను అందజేయడం జరిగిందన్నారు. వార్డులో పార్టీ బలం కోసం, వార్డు ప్రయోజనాల కోసం కృషి చేస్తామన్నారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రి చేసుకునే అంతవరకు అహర్నిశలు పార్టీ కోసం కష్టపడి పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శివ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

## తిరుపతి,చిత్తూరు 8

గురువారం 05 ఫిబ్రవరి 2025


## వీరాస్వామి కుటుంబానికి మద్దాలి చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి జిల్లా కోట మండలం మద్దాలి చారిటబుల్ ట్రస్ట్ తరపున కోట దళితవాడలో మృతి చెందిన తీపలపూడి.వీరాస్వామి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ..2026 సంవత్సరం జనవరి ఒకటవ తేదీ నుండి మద్దాలి.సర్వోత్తమ రెడ్డి ద్వారా తామంతా సభ్యులుగా ట్రస్ట్ ప్రారంభించడం జరిగిందని ఈ ట్రస్ట్ ద్వారా ప్రస్తుతానికి కోట పంచాయతీ పరిధిలో ఎవరైనా పేద కుటుంబాల్లో వ్యక్తి చనిపోతే 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడుతూ సేవా కార్యక్రమాలు చేపట్టే పరిధిని విస్తరిస్తూ ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు తీగల.సురేష్ బాబు తూపిలి.రాధాక్రిష్ణారెడ్డి, పాలెపు సుధీర్ కుమార్ రెడ్డి, మద్రి.అనీల్, దమ్మాయి.గిరిబాబు తదితరులు పాల్గొన్నారు...

## ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు ప్రతినెల పౌష్టికాహారం పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్



నెల్లూరు జిల్లా ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో.. బుధవారం గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు పేద ప్రజలందరూ వైద్య నారాయణుడిగా భావిస్తున్న డాక్టర్ సి.ఆర్.రెడ్డి పేరు మీద డాక్టర్ సి.ఆర్.రెడ్డి ఆరోగ్య సంజీవని కార్యక్రమం ద్వారా పేద ప్రజలు డాక్టర్ దేవుళ్ళుగా పిలవబడే డాక్టర్.జనార్దన్ రెడ్డి, డాక్టర్ రోహిణి ల సంపూర్ణ సహాయ సహకారాలతో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల జీవన ప్రమాణాలు పెంచడం కోసం ఎయిడ్స్ వ్యాధి బాధితులు అయిన 30 మందికి ప్రతి నెల పౌష్టికాహారం పంపిణీ చేయడం జరిగింది. అధ్యక్షులు కడివేటి.చంద్రశేఖర్ మాట్లాడుతూ..లైఫ్ టైం ప్రాజెక్టుల్లో ఇది ఒకటైనందుకు డాక్టర్.జనార్దన్ రెడ్డి, డాక్టర్.రోహిణి ఈ మంచి కార్యక్రమాన్ని ప్రగతి సేవా సంస్థకి అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి కుటుంబ సభ్యులు పయ్యావుల.మురళి నాయుడు, రాము కుమార్ నాయుడు, పచ్చ శ్యాండిష్, నాగరాజు, మల్లికార్జున్, నాగేంద్ర, వెంకట్రావు, హాస్పిటల్ స్టాప్ సాయి, తదితరులు పాల్గొన్నారు...

## రెవిన్యూ క్లినిక్ కు ప్రజాస్పందన కరువు

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు



లినెల్లూరు జిల్లా వాకాడు మండలం తాసిల్దార్ కార్యాలయం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్ కు ప్రజాస్పందన కరువైనది. రెవెన్యూ క్లినిక్ వాకాడు, చిట్టమూరు మండలాల ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగింది. రెవెన్యూ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. 11 గంటల సమయంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, సూళ్లూరుపేట ఆర్డిఓ కిరణ్మయి వచ్చారు. బాధితుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. జెసి.గోవిందరావు ముందస్తు సమాచారం అందించలేదా అని తాసిల్దారులను ప్రశ్నించారు, సమాచారం అందించామని తాసిల్దార్ లు తెలిపారు. రెండు మండలాల నుండి రెవెన్యూ బాధితులు ఈ కార్యక్రమానికి వస్తారని ఊహించినప్పటికీ ఆశించడం మేరకు కార్యక్రమానికి ప్రజానీకం హాజరు కాకపోవడం విశేషం. రెండు మండలాల్లో రెవెన్యూ సమస్యలు లేకపోవడం కాదు, సరైన సమాచారం లేకపోవడం, రెవెన్యూ క్లినిక్ పై అవగాహన లేకపోవడం వల్లనే బాధితులు సమావేశానికి హాజరు కాలేదని తెలుస్తుంది...

## వెంకటగిరిలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

### అభివృద్ధి పనులకు వరుసగా భూమిపూజలు

### యువతకు ఓపెన్ జిమ్

### టిడ్కో కాలనీలో రూ.కోటితో అర్బన్ హెల్త్ సెంటర్

### 9వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

ప్రజాభూమి–వెంకటగిరి



తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ స్పష్టంచేశారు. బుధవారం పట్టణంలో ఆయన బుధవారం సుడిగాలి పర్యటన నిర్వహించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు వరుసగా భూమిపూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై అభివృద్ధి ప్రణాళికలను వివరించారు. వెంకటగిరి పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో టిడ్కో ఇళ్లలో నివసిస్తున్న ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో రూ.కోటి వ్యయంతో అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ కేంద్రం నిర్మాణం పూర్తయితే పరిసర ప్రాంత ప్రజలకు



నాణ్యమైన వైద్యం సమీపంలోనే లభిస్తుందని ఆయన తెలిపారు. అలాగే నియోజకవర్గంలో ఎక్కడా మట్టి రోడ్లు లేకుండా చేయాలన్న కృతనిశ్చయంతో అన్ని గ్రామాలు, వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు పూర్తి చేశామని, మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో పట్టణంలోని 9వ వార్డులో 36 లక్షలు నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. యువత ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే గారు , స్థానిక విశ్వోదయ కళాశాల క్రీడా మైదానంలో ఓపెన్ జిమ్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఈ ఓపెన్ జిమ్‌ను యువతతో పాటు మహిళలు, వృద్ధులు కూడా వినియోగించుకోవచ్చని, దీని ద్వారా ఆరోగ్య పరంగా అనేక లాభాలు చేకూరుతాయని అన్నారు. వెంకటగిరిని అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు కొనసాగిస్తామని, ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు.

# స్విమ్స్‌లో అన్ని దశల్లోని క్యాన్సర్లకు అత్యాధునిక వైద్య సేవలు

## టి.టి.డి. ఇన్‌చార్జ్ ఈ.ఓ శ్రీ వెంకయ్య చౌదరి

- అడ్వాన్స్ క్యాన్సర్ కేర్ ద్వారా క్యాన్సర్ విభాగం పూర్తిగా అభివృద్ధి
- స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్
- స్విమ్స్‌లో ఘనంగా 'ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం '
- క్యాన్సర్ అవగాహన ర్యాలీ, పోస్టర్లు, కరపత్రాల ఆవిష్కరణ








ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి– తిరుపతి.

రాయలసీమ ప్రాంత ప్రజలకు వరప్రదాయినిగా వున్న శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్)లో క్యాన్సర్ విభాగాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి క్యాన్సర్ వ్యాధి ఏ దశలో వున్నా ఉన్నత ప్రమాణాలతో అత్యాధునిక వైద్యసేవలు అందిస్తున్నారని టి.టి.డి. ఇన్‌చార్జ్ ఈ.ఓ. వెంకయ్య చౌదరి కొనియాడారు. 'ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని' పురస్కరించుకుని బుధవారం స్విమ్స్‌లో క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ, పోస్టర్లు, కరపత్రాల ఆవిష్కరణ, పోస్టర్ల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టి.టి.డి. ఇన్‌చార్జ్ ఈ.ఓ శ్రీ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ... స్విమ్స్‌లో 120 కోట్ల వ్యయంతో 300 పడకలు, 5 ఐసియూలు ఇతర అత్యాధునిక వైద్య పరికరాలతో అడ్వాన్స్‌డ్ క్యాన్సర్ కేర్ భవనాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని వెల్లడించారు. క్యాన్సర్ ప్రారంభ దశ నుండి చివరి దశ వరకు వున్న రోగులకు సమర్థవంతమైన వైద్యసేవలు అందించేందుకు నిపుణులైన వైద్య బృందం స్విమ్స్‌లో వున్నారని చెప్పారు. రెండు పింక్ బస్సుల ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలు అందిస్తున్నారని, వీటి ద్వారా ముందస్తుగా వ్యాధిని గుర్తించేందుకు వీలు కలుగుతోందని వివరించారు. పింక్ బస్సుల ద్వారా ఇప్పటి వరకు 730 క్యాంపులు నిర్వహించి 42,609 మందికి స్క్రీనింగ్ చేశారని, 3226 మందిని స్విమ్స్‌కు రెఫర్ చేసారని వీరిలో 759 మందికి పూర్తి చికిత్స అందించారని తెలియజేశారు. పేషంట్లకు విశేష సేవలు అందిస్తున్న స్విమ్స్ డైరెక్టర్ డా. ఆర్.వి.కుమార్ వైద్య బృందాన్ని అభినందించారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ... క్యాన్సర్ వ్యాధి ప్రాణాంతకమని ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. స్విమ్స్ 20 ఏళ్ళుగా క్యాన్సర్ వైద్య సేవలను అందిస్తోందని, టి.టి.డి సహకారంతో ఈ విభాగాలను ఆధునీకరించి, సర్జికల్ ఆంకాలజీ, రేడియేషన్ ఆంకాలజీ మరియు మెడికల్ ఆంకాలజీ విభాగాలలో పూర్తి స్థాయిలో శస్త్ర చికిత్సలు, వైద్యసేవలు అందిస్తున్నామని వివరించారు. వీటితో పాటు క్యాన్సర్ వ్యాధి చికిత్స దశ దాటిపోయిన వారికి ఉపశమన వైద్య సేవలు అందించేందుకు పాలియేటివ్ కేర్ విభాగాన్ని అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. క్యాన్సర్ వ్యాధి గ్రస్తులకు ఎన్.టి.ఆర్ వైద్య సేవ ద్వారా పూర్తి ఉచితంగా చికిత్స అందిస్తున్నామని అదనంగా అయ్యే వైద్య ఖర్చులను ప్రాణదానం పథకం క్రింద అందజేస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రేడియేషన్ ఆంకాలజీ విభాగాధిపతి డా. సుబ్రమణియన్, మెడికల్ ఆంకాలజీ విభాగాధిపతి డా.భార్గవి, పాలియేటివ్ కేర్ వింగ్ ప్రొఫెసర్ డా. ప్రాణబంధు దాస్ తో పాటు వైద్యులు డా. దీప్తి, డా. ఆదిత్య తదితరులు పలు రకాల క్యాన్సర్ వ్యాధులపై అవగాహన కల్పించారు. 'భయం కాదు భాద్యత ముఖ్యం' అనే అంశంతో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించేలా స్విమ్స్ కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్ ఆకట్టుకుంది. అనంతరం క్యాన్సర్ వ్యాధిపై విజయం సాధించిన పలువురు టి.టి.డి. స్విమ్స్ అందించిన వైద్య సేవలను కొనియాడారు. అదే విధంగా తమ అనుభవాలను ఇతర పేషంట్స్‌తో పంచుకున్నారు. ఇందులో భాగంగా మెడికల్ ఆంకాలజీ విభాగం ద్వారా వైద్య సేవలు అందుకుంటున్న నెల్లూరు జిల్లా, ముత్తుకూరు మండలం బండ్లపాళ్యెం గ్రామానికి చెందిన అరుదైన క్యాన్సర్ వ్యాధితో భాదపడుతున్న తుమ్మల సంధ్య (11) అనే చిన్నారికి మందుల కోసం నెలకు 2 లక్షల రూపాయలు అవుతోందని, రెండు నెలలకయ్యే ఖర్చును మెడికల్ ఆంకాలజీ విభాగాధిపతి డా.భార్గవి వ్యక్తిగతంగా సహాయంగా అందించారని చిన్నారి తల్లి – టి.టి.డి. ఇన్‌చార్జ్ ఈ.ఓ శ్రీ వెంకయ్య చౌదరి కి వివరించారు. ఇందుకోసం స్విమ్స్‌కు ఎంతో రుణపడి వున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్యాన్సర్ అవగాహన పోస్టర్ల ప్రదర్శనను సాయంత్రం వరకు విశేష సంఖ్యలో ప్రజలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్, సర్జికల్ ఆంకాలజీ విభాగాధిపతి డా. నరేంద్ర, కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డా.కె.నాగరాజ్, ఫిజియోథెరపి కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.మాధవి, త్రివేంద్రంకు చెందిన ఇంటర్నేషనల్ పెయిన్ అండ్ పాలియేటివ్ కేర్ వింగ్ అడ్వైజర్ డా. రాధ, ఆర్.ఎం.ఓ.డా. కోటి రెడ్డి, డిప్యూటి డైరెక్టర్ (ఎస్టాబ్లిష్‌మెంట్) డా. ఆదిక్రిష్ణయ్య, ఎ.డి. (పి.ఆర్) వి.రాజశేఖర్, ఎం.ఎస్.డబ్ల్యూ ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**సిద్ద క్లినికల్ రీసెర్చ్ యూనిట్ ఆధ్వర్యంలో ...**

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా స్విమ్స్ నిర్వహించిన ర్యాలీలో సిద్ధ క్లినికల్ రీసెర్చ్ యూనిట్ డాక్టర్లు పాల్గొన్నారు. అనంతరం క్యాన్సర్ పాలియేటివ్ కేర్‌కి సంబంధించిన సమాచారాన్ని తెలియజేసే కరపత్రాలు, ముడి ఔషదాలు , మిల్లెట్స్, యోగాసనాల స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రీసెర్చ్ ఆఫీసర్ డా.కె.సామ్రాజ్, మెడికల్ కన్సల్టెంట్ డా. ఆర్.తమిళసెల్వన్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెవిరెడ్డికి బెయిల్ వచ్చిందని.. అరుణాచలేశ్వరునికి మొక్కులు చెల్లింపు..!

### -- గిరి ప్రదక్షిణ చేసిన చెవిరెడ్డి కుమారులు

### -- వెంట నడిచిన చెవిరెడ్డి కుటుంబీకులు



ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ మాజీ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి బెయిల్ వచ్చిందని ఆయన కుమారులు, కుటుంబ సభ్యులు శ్రీఅరుణాచలేశ్వరునికి మొక్కులు చెల్లించారు. తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచల క్షేత్రంకు వెళ్లిన చెవిరెడ్డి కుమారులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు ముందుగా అరుణాచలేశ్వరున్ని దర్శించారు. ఆ తరువాత ప్రధాన ఆలయం ముందు నుంచి అరుణగిరి ప్రదక్షిణ చేపట్టారు. గిరి ప్రదక్షణలో వారి వెంట చెవిరెడ్డి సోదరుల కుమారులు, ఇతర కుటుంబ సభ్యులు నడిచారు. గిరి ప్రదక్షిణ చేసే మార్గంలో వచ్చే అన్ని శివలింగాలను దర్శించి నెయ్యి దీపాలను వెలిగిస్తూ తమ మొక్కులు తీర్చుకున్నారు. చెవిరెడ్డి బెయిల్ పిటీషన్ హైకోర్టులో దాఖలు చేసే సమయంలో అరుణాచల ఈశ్వరునికి మొక్కుకోవడం, ఆ తరువాత ఆయనకు బెయిల్ రావడంతో తుమ్మలగుంట నుంచి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మొక్కు తీర్చుకునేందుకు వెళ్లారు. ఆయన వెంట తన సోదరులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, చెవిరెడ్డి చేతన్, చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డిలతో పాటు ఇతర కుటుంబ సభ్యులు బయలు దేరి వెళ్లారు. ఆలయంలో స్వామి దర్శనం చేసుకుని చెవిరెడ్డి పేరిట అర్చన చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. ఈ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో మోహిత్‌రెడ్డి మిత్రులు కూడా పాల్గొన్నారు.

## బ్రహ్మదేవి కేంద్రంగా..డిఈఈ, ఈఆర్ఓ నూతన భవనాలకు శంకుస్థాపన

### రు.1.71 కోట్లతో నిర్మాణ పనులు -శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి.చంద్రమోహన్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – ముత్తుకూరు



నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు మండలం బ్రహ్మదేవి కేంద్రంగా నెల్లూరు, ముత్తుకూరు రోడ్డు మార్గంలో ముత్తుకూరు సబ్ డివిజన్ ఏర్పాటు చేస్తూ..విద్యుత్ శాఖ పరిధిలో మూడు మండలాలు ముత్తుకూరు, వెంకటాచలం, తోటపల్లి గూడూరు ప్రాంతాల విద్యుత్ వినియోగదారులకు సేవలు అందించే విధంగా అవసరమైన డిఈఈ, ఈఆర్ఓ నూతన భవనాలకు శంకుస్థాపన కార్యక్రమం బుధవారం జరిగింది. ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ నిధులు ఒక కోటి 71 లక్షల రూపాయలతో నిర్మాణం జరగనున్న ఈ రెండు కార్యాలయాలకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శంకుస్థాపన చేసినారు. మండల టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్ అధ్యక్షత వహించగా పార్టీ సీనియర్ నాయకులతో పాటు జనరల్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షుడు విష్ణువర్ధన్ రావు, నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్.అలీ ముత్తు, ఐటీ వింగ్ అధ్యక్షుడు సతీష్ నాయుడు, మండల టిడిపి మైనార్టీ అధ్యక్షుడు షేక్.కరిముల్లా, మాజీ ఎంపీపీ దీనయ్య, బీసీ నాయకులు నాగేంద్రబాబు, ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం గురించి శాసనసభ్యులు సోమిరెడ్డి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. నూతనంగా నిర్మాణం కానున్న రెండు కార్యాలయాలు మూలంగా విద్యుత్ వినియోగదారులకు సులభతరమైన సేవలు అందుతాయని శాసన సభ్యులు పేర్కొన్నారు. త్వరలోనే నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా ప్రభుత్వం చర్య తీసుకుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు 102 కోట్ల రూపాయలతో 11 గ్రామాల్లో ఆర్ డిఎస్ఎస్ పనులు జరుగుతున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు...

## శ్రీవారి లడ్డూ కల్తీ పై వైసీపీ దొంగతనం బట్టబయలు

### - జనసేన ఇన్‌చార్జి మెరుపుల మహేష్

ప్రజాభూమి ప్రతినిధి –నగరి



భక్తులు పవిత్రంగా భావించే శ్రీవారి లడ్డులో కల్తీ జరిగిందని సిట్ అధికారులు నిరూపించినప్పటికీ, వైసీపీ నాయకులు ఆ నిజాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని నగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి మెరుపుల.మహేష్ తీవ్రంగా ఆరోపించారు. బుధవారం నగరిలోని జనసేన పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. పాలు లేకుండా నెయ్యి తయారు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని విమర్శించారు. శ్రీవారి లడ్డును కల్తీ చేసి వ్యాపారంగా మార్చి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశారని తెలిపారు. కేవలం కమిషన్ల కోసమే ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. వైసీపీ పార్టీలో భక్తి భావమే లేదని అందుకే పవిత్రమైన శ్రీవారి లడ్డుపై కూడా కల్తీకి పాల్పడ్డారని విమర్శించారు. కల్తీ జరిగిందని సిట్ అధికారులు స్పష్టంగా నిరూపించినా..వైసీపీ నాయకులు కల్తీ జరగలేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ పాలనలో కల్తీ జరగలేదని నిరూపించగలరా అంటూ వైసీపీ నాయకులను ప్రశ్నించారు. వైసీపీ నాయకులకు నోటి దురుసు ఎక్కువైపోయిందని అందుకే ప్రజలు ఆ పార్టీని 11 సీట్లకే పరిమితం చేశారని తెలిపారు. దీనికి ఉదాహరణగా రెండు రోజుల క్రితం అంబటి రాంబాబు మాట్లాడిన తీరునే చూపిస్తుందని అన్నారు. గత వైసిపి పాలనా కాలంలో ప్రతి సమావేశంలోనూ, అసెంబ్లీలో కూడా వైసీపీ నాయకులు ప్రతిపక్ష నేతలను దూషించడానికే పరిమితమయ్యారని ప్రజా సమస్యలను పూర్తిగా పక్కన పెట్టారని ఆరోపించారు. నగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి రోజా రెడ్డి వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని చూపించాలని డిమాండ్ చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి రోడ్లు వేసిన విషయం గ్రామస్తులను అడిగితే తెలుస్తుందన్నారు. ఏపీఐఐసీ చైర్మన్‌గా ఉన్న రోజా రెడ్డి కోసల నగరానికి ఒక్క కంపెనీ అయినా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు...

# క్యాన్సర్‌పై భయాన్ని విడిచిపెట్టి ముందస్తు స్క్రీనింగ్ చేయించుకోవాలి

- తొలిదశలో గుర్తిస్తే క్యాన్సర్‌కు పూర్తి నయం సాధ్యం- జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్
- తిరుపతిలో అత్యాధునిక క్యాన్సర్ చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి





ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్ :

క్యాన్సర్‌పై అనవసరమైన భయాన్ని విడిచిపెట్టి ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని, తొలిదశలోనే క్యాన్సర్‌ను గుర్తిస్తే పూర్తిస్థాయి నయం సాధ్యమని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక తిరుపతి పట్టణంలో శ్రీకాళహస్తి ఇన్‌స్టిట్యూట్, స్వీకార్ టాటా క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన వాకథాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా క్యాన్సర్ కేసులు రోజు రోజుకు పెరుగుతున్నాయని తెలిపారు. అయితే ముందస్తు స్క్రీనింగ్, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్‌ను పూర్తిగా నయం చేసే అవకాశం ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్ల ద్వారా ఇంటింటి సర్వేలు నిర్వహిస్తూ క్యాన్సర్‌కు సంబంధించిన లక్షణాలను గుర్తిస్తున్నట్లు తెలిపారు.స్క్రీనింగ్‌లో లక్షణాలు గుర్తించినప్పటికీ కొంతమంది భయంతో ఆసుపత్రులకు రావడం లేదని, క్యాన్సర్ విషయంలో ఎలాంటి భయం అవసరం లేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. తిరుపతి జిల్లాలో శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ రీసెర్చ్, స్వీకార్ టాటా క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్, స్విమ్స్ వంటి అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. క్యాన్సర్‌ను స్టేజ్--1, స్టేజ్--2 దశలో గుర్తిస్తే దాదాపు వంద శాతం కోలుకునే అవకాశం ఉందన్నారు. పొగతాగడం, మద్యం సేవనం, ఊబకాయం, అసమతుల్య ఆహారపు అలవాట్లు, కాలుష్యం వంటి కారణాల వల్ల క్యాన్సర్ ప్రమాదం పెరుగుతుందని, ఇవన్నీ నివారించదగిన కారణాలేనని తెలిపారు. ముఖ్యంగా యువత చిన్న వయసులోనే పొగాకు అలవాట్లకు బానిస కావడం భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని హెచ్చరించారు.మలంలో రక్తస్రావం, నోటిలో గాయాలు, చర్మంపై కొత్త మచ్చలు, మహిళల్లో అసాధారణ రక్తస్రావం, బ్రెస్ట్‌లో గడ్డలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. గ్రామ, వార్డు సచివాలయాల్లోని ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా వర్కర్లను నిర్భయంగా సంప్రదించాలని సూచించారు.ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన పెరిగినట్లే క్యాన్సర్‌పై కూడా సమాజంలో అవగాహన పెంచుకుంటే భయాన్ని జయించి సాధారణ జీవితం గడపవచ్చని తెలిపారు. క్యాన్సర్ అనే మహమ్మారిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, ఎన్జీఓలు, రెడ్ క్రాస్ సొసైటీ, స్వచ్ఛంద సంస్థలు, ఆసుపత్రులు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ మారథాన్‌ను విజయవంతంగా నిర్వహించిన స్వీకార్ టాటా క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ మెడికల్ డైరెక్టర్ డా. ప్రశాంత్‌కు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులకు, వైద్య సిబ్బందికి, వాలంటీర్లకు మరియు పాల్గొన్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ధాన్యం వ్యాపారులు నాయుడుపేట ఏఎంసి అభివృద్ధికి సహకరించాలి

## - ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్



ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట

ధాన్యం వ్యాపారులు నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి సహకరించాలని ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ అన్నారు. బుధవారం ఏఎంసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం వ్యాపారులు రెండు శాతం మార్కెట్ ఫీజును కచ్చితంగా చెల్లించి ఏఎంసి అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ధాన్యం వ్యాపారులు అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని సానుకూలంగా తెలియజేశారు. ధాన్యం వ్యాపారులు మార్కెట్ ఫీజు చెల్లించేందుకు వీలుగా నాయుడుపేట స్టేట్ బ్యాంక్ వారితో మాట్లాడి క్యూ ఆర్ మిషన్ ను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏఎంసి సెక్రటరీ ప్రసాద్ రెడ్డి, అసిస్టెంట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు...

# దేవాలయాల పవిత్రత కాపాడటమే మా బాధ్యత

## రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో నెయ్యి కల్తీపై సమగ్ర విచారణ జరపాలి - కొప్పల లావణ్య కుమార్



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

సత్యవేడు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఈ రోజు 'పొలిటికల్ అఫైర్స్ కమిటీ' (పి ఓ సీ) ఇన్‌ఛార్జ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ వైఫల్యం, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జంతువుల కొవ్వు మరియు రసాయనాలతో కలిపిన,కల్తీ నెయ్యిని తిరుమల శ్రీవారి ప్రసాదం తయారీలో వాడటం అత్యంత దారుణమని సత్యవేడు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కొప్పల లావణ్య కుమార్ మండిపడ్డారు. భారీ అవినీతి, అర్హత లేని కంపెనీలకు కాంట్రాక్టులు కట్టబెట్టి, సుమారు 66 లక్షల కిలోల కల్తీ నెయ్యి సరఫరాలో దాదాపు 250 కోట్ల రూపాయల అవినీతి జరిగిందని,ప్రాథమిక విచారణలో తేలిందని ఆయన పేర్కొన్నారు. భక్తుల మనోభావాలు: కల్తీ నెయ్యితో 20 కోట్ల శ్రీవారి లడ్డూలు తయారు చేయడం ద్వారా భక్తుల మనోభావాలను దెబ్బతీసి, కోట్లాది మంది భక్తులకు ఘోరమైన అపచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేరుగా ప్రశ్న: "జగన్ రెడ్డి, వై.వి. సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డిలు వారి కుటుంబ సభ్యుల భోజనాల్లో ఇటువంటి కల్తీ నెయ్యిని వాడుతారా" అని ఆయన ప్రశ్నించారు. ఈ పాపానికి ప్రజల కోర్టులో వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వానికి విన్నపం, రాష్ట్రంలోని ఇతర ప్రధాన ఆలయాల్లో కూడా నెయ్యి కల్తీ జరుగుతోందని భక్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని, దీనిపై గౌరవ ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పాల్గొన్న నాయకులు కేవీబీపురం మండల అధ్యక్షులు వి. థామస్, ఈ మీడియా సమావేశంలో జనసేన నాయకులు హేమ సుందరం, ఉదయ్ కుమార్, రాజేందర్, మోహన్, దొర, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదు

## -ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్



ప్రజా భూమి ప్రతి నిది నాయుడుపేటరూరల్

పవిత్రమయిన తిరుమల లడ్డు తయారిలో కల్తీ నెయ్యి సరఫరా చేసిన అప్పటి వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు11 సీట్లకు పరిమితం చేసినప్పటికీ ఇంకా వైసీపీ నాయకులకు బుద్దిరాలేదని నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ అన్నారు.బుధవారం నాయుడుపేట పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి నాయకులు తమ తప్పుని కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలియజేశారు.కల్తీ నెయ్యిని టీటీడీ కి వైసీపీ నాయకులు సరఫరా చేయడమే గాక తిరిగి కూటమి ప్రభుత్వం పై,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల పైన అబద్దాలతో దుష్ప్రచారాలు చేయడం ఏమిటని ఉయ్యాల ప్రవీణ్ వైసీపీ నాయకులను ప్రశ్నించారు. ఎన్ డి డి బి ఇచ్చిన టెస్ట్ రిపోర్ట్ ఆధారంగా టీటీడీకి వైసిపి సరఫరా చేసిన నెయ్యిలో పాలు,పెరుగు,వెన్న లేవని తేలిందన్నారు.పూర్తిగా రసాయానాలతో తీయారుచేసిన కృత్రిమ నెయ్యిని వైసీపీ ప్రభుత్వం తిరుమల కి సరఫరా చేసిందని, సిట్ నివేదికలో ఉందని ఉయ్యాల ప్రవీణ్ తెలిపారు.పూర్తి ఆధారాలతోనే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజలకు ఈ విషయం బహిర్గతం చేశారన్నారు. వైసీపీ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి చేసిన పాపాన్ని కప్పిపుచ్చు కొని ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని,ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఉయ్యాల ప్రవీణ్ తెలిపారు.వైసీపీ నాయకులు చేసిన తప్పు ఒప్పుకుని పాపానికి ప్రాయశ్చితం చేసుకోవాలని ఉయ్యాల ప్రవీణ్ హెచ్చరించారు.లేకుంటే ప్రజలే మీకు తగిన బుద్ది చెప్తారని ఉయ్యాల ప్రవీణ్ హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం పైన పోలీస్ కంప్లైంట్ ఇవ్వడం కాదు,మీరు చేసిన పాపం మీ మనసాక్షికి తెలుసు ఏమాత్రం చిత్తశుద్ధి వున్నా వైసీపీ కి రాజీనామా చేయాలన్నారు. రాజకీయ సన్యాసం తీసుకోని పాపానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాలని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు హితవు పలికారు.

# బీసీ రచయితల సమాఖ్య ఆవిర్భావం

## పోస్టర్‌ను ఆవిష్కరించిన జూలూరు - సామాజిక న్యాయం కోసం గళమెత్తాలి - కలమెత్తాలని పిలుపు



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

బీసీల ఆర్థిక, రాజకీయ, సామాజిక న్యాయం కోసం బీసీల హక్కుల సాధన కోసం భావజాల వ్యాప్తి చేస్తూ.. గళమెత్తేందుకు, కలమెత్తేందుకు ఆవిర్భవించిందే "బీసీ రచయితల సమాఖ్య" అని తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర తొలి బీసీ కమిషన్ సభ్యులు జూలూరు.గౌరీశంకర్ తెలిపారు. బీసీలు తమ వాటా తాము సాధించకునేందుకు, "మా వాటా మాకేనంటూ"నినదింపచేస్తూ ఓట్లు మావే సీట్లు మావేనని చాటింపు వేసేందుకే "బీసీ రచయితల సమాఖ్య" మొదలయ్యిందని పేర్కొన్నారు. తెలుగు నేల పై ఎగిసిన అన్ని రకాల విముక్తి పోరాటాలు అస్తిత్వ ఉద్యమాలలో పాలుపంచుకుని అగ్ర భాగాన నిలిచి కీలక పాత్ర పోషించిన బీసీ రచయితలు, ఇప్పుడు తమ జాతుల, కులాల హక్కుల సాధన కోసం కోట్ల గొంతుకల బడుగుల మహాస్వరంగా బీసీ రచయితల సమాఖ్యగా అవతరించిందని వివరించారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో బీసీ రచయితల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ గాజోజు.నాగభూషణం, అరసం రాష్ట్ర కార్యదర్శి రాపోలు సుదర్శన్ తదితర కవులు, రచయితలతో కలిసి బీసీ రచయితల సమాఖ్య పోస్టర్‌ను జూలూరుగౌరీశంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జూలూరు మాట్లాడుతూ..రాజ్యాంగమే ప్రమాణంగా స్థానిక సంస్థల నుంచి చట్ట సభల వరకు బీసీలకు తమ వాటా ప్రకారం లభించాల్సిన సీట్లను సాధించుకునేందుకు బీసీలను ఏకం చేయటమే ఏకైక లక్ష్యంగా బీసీ రచయితల సమాఖ్య ముందుకు సాగుతుందన్నారు. కోట్లాది మంది బడుగుల సామూహిక స్వప్నమైన బీసీ రాజ్యాధికారం సాధించాలన్న ఒకే ఒక లక్ష్యంతో సాహిత్య సృష్టి చేయటమే "బీసీ రచయితల సమాఖ్య" కర్తవ్యమని తెలిపారు. నిచ్చెనమెట్ల కులవ్యవస్థలో విడగొట్టబడిన బీసీ కులాలన్నింటిని ఏకం చేస్తూ మనదంతా ఒకే బీసీకులమన్న ఐక్యతను సాధించేందుకు భావజాల వజ్రాయుధంగా "బీసీ రచయితల సమాఖ్య" పని చేస్తుందన్నారు. బీసీలది కులపోరాటం కాదని, ఇది సామాజిక న్యాయ పోరాటమని చాటి చెబుతూ పాట, కవిత, కథ, నవలా ప్రక్రియల ద్వారా సాహిత్యం సృష్టించబడాలన్నారు. బీసీల భావోద్వేగాలను చాటి చెప్తూ భావజాలాన్ని గడపగడపలదాకా..బీసీల ఎదఎదదాకా తీసుకు పోయేందుకు కృషి జరగాలన్నారు. ఇది బీసీల హక్కుల పోరాటమే కానీ, కొన్ని కులాలకు వ్యతిరేక పోరాటం కాదన్నారు. కుల అసమానతలను తొలగిస్తూ సమానత్వం కోసం, అన్ని అవకాశాలు అందరికీ అందాలన్నదే బీసీల సామాజిక న్యాయ పోరాటమని వివరించారు. పాలకులు వాగ్ధానాలు చేసి బీసీల ఓట్లను కొల్లగొట్టే రాజకీయాలకు చరమగీతం పాడాలన్నారు. చట్ట సభల్లో బీసీలకు ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల జరుగుతోన్న నష్టాల్ని తెలియజేస్తూ జరగాల్సిన ఉద్యమాలకు వెన్నుదన్నుగా సాహిత్య సృష్టి జరగాలన్నారు. మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆట, పాట, మాట రూపకల్పనలు ఎలా జరిగాయో ఇప్పుడు బీసీ ఉద్యమానికి సాహిత్య ధూంధాలు ఎగిసిపడవలసి ఉందని వివరించారు. బీసీ యోధుల చరిత్రను పలు సాహిత్య రూపాల ద్వారా కవిత, వ్యాసం, పాట, నాటిక, నాటకం, వీధినాటికలు, పలు కళారూపాల్లో సోషల్ మీడియాల ద్వారా ఈ తరం హృదయాల్లోకి తీసుకుపోయే పనిని చేపట్టాలని చెప్పారు. మెజార్టీ ప్రజలైన బీసీలను మత్తులో ముంచేస్తూ ఏలుకుంటూ వస్తోన్న తీరుకు చరమగీతం పాడాలన్నారు. మన ఓటు మనకేనన్న స్ఫూర్తి బీసీలకు కలిగినప్పుడు మాత్రమే రాజకీయ రంగంలో ఆధిపత్య రాజకీయాలను దునుమాడగలుగుతామన్న స్ఫూర్తిని రగిలించే పని చేయాలని చెప్పారు.



బీసీ కవులలు, రచయితలు తమ కుల అస్తిత్వాల గురించి మాట్లాడుతూ..తమ మూలాలను వెతుక్కునే సామాజిక అస్తిత్వం అవుతారని చెప్పారు. రాజకీయ అస్తిత్వం అన్నప్పుడు ఉమ్మడి బీసీ అస్తిత్వంగా ఐక్యమవుతారని చెప్పారు. వెనక్కి వెళ్లి చరిత్రకు రీ–కనెక్ట్ కావటం వల్ల కొత్త ఐకాన్స్ వస్తారని, ఇప్పుడు బడుగుల ఉద్యమాల కాలజ్ఞానం చెప్పే అత్యాధునిక పోతులూరి వీరబ్రహ్మాలు కొత్త కలాలై బహుజన కాలజ్ఞానాలు రాయాలన్నారు. ఆ పనిని చేయటానికి కదలించి నడిపించడానికే బీసీ రచయితల సమాఖ్య ఆవిర్భవించిందని జూలూరు తెలిపారు. బీసీ రచయితల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ గాజోజు నాగభూషణం మాట్లాడుతూ..త్వరలో 33 జిల్లాల కమిటీలను వేస్తామని తెలిపారు. బీసీ సాహిత్యాన్ని ప్రజల్లోకి తీసుకుపోవడానికి పలు రూపాల్లో కార్యక్రమాలను రూపొందిస్తామని అన్నారు. ఈ సమాఖ్య బీసీల హక్కుల సాధనకై జరిగే నిరంతర పోరాటాలకు మద్దతును కొనసాగిస్తుందని చెప్పారు. అరసం రాష్ట్ర కార్యదర్శి రాపోలు సుదర్శన్ మాట్లాడుతూ..బీసీ రచయితల సమాఖ్య భవిష్యత్తులో తన వంతుగా చారిత్రక కర్తవ్యాన్ని నిర్వహిస్తుందని ఆశిస్తున్నామన్నారు...

# గూడూరు మాలవ్యనగర్ కూడలి వద్ద అడ్డగోలుగా ఫ్లెక్సీలు - ఇబ్బందులు పడుతున్న వాహన చోదకులు



ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

రహదారులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తూ.. వాహనదారులకు ఆటంకం కలిగిస్తూ పట్టణాలు, గ్రామాల్లో అడ్డగోలుగా ఫ్లెక్సీలు ఏర్పాటు తీవ్ర సమస్యగా మారుతోంది. ఈ నేపథ్యంలో గూడూరు రెండో పట్టణ పరిధిలోని మాలవ్యనగర్ కూడలి వద్ద అడ్డగోలుగా ఫ్లెక్సీలు ఏర్పాటు అవడంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. టూటౌన్ పోలీస్ స్టేషన్ వైపు వెళ్లే మార్గంలో అటు నుండి ఇటు వైపుగా వచ్చే వాహనాలు కానరాని పరిస్థితి ఏర్పడడంతో వాహన చోదకులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. గతంలో ఫ్లెక్సీలు కారణంగా ప్రమాదాల చోటు చేసుకున్న సందర్భాలు ఉన్నాయని అంటున్నారు. అధికారుల మౌనం లేదా అనుమతితో..ఇవి ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ.. భద్రతకు ముప్పు కలిగిస్తున్నాయి. మాలవ్యనగర్ కూడలి వద్ద ఫ్లెక్సీల వల్ల వాహనదారులకు దారి కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. అనుమతులు లేకుండానే ఫ్లెక్సీలు వెలుస్తుండటం పట్ల అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పర్యావరణానికి ప్లాస్టిక్ ఫ్లెక్సీలు హాని కలిగిస్తున్నాయి. ఫిర్యాదులు చేసినా..స్థానిక అధికారులు, చర్యలు తీసుకోవడంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వుంటున్నాయి. ఇక నైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు...

# విద్యార్థి సంఘాల నేతల కిడ్నాప్ హేయం

## మోహన్ బాబు, మంచు విష్ణు లను తక్షణం అరెస్టు చేయాలి నాగరాజ్




ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

శ్రీవిద్యానికేతన్ లో విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం ఆందోళనకు వెళ్లిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, ఎస్వీయూ నాయకుడు వినోద్ లపై యాజమాన్యం దాడికి దిగి కిడ్నాప్ చేయడం హేయమైన చర్యని సీఐటీయూ ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు డిమాండ్ అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడి, కిడ్నాప్ కు వ్యతిరేకంగా మంగళవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. విద్యానికేతన్ లో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తల్లి, తండ్రులు ఆరోపిస్తున్నారని పుల్లయ్య తెలిపారు. ప్రశ్నిస్తే విద్యార్థులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థి సమస్యలపై ఆందోళన చేపట్టేందుకు వెళ్లిన ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడి చేసి కిడ్నాప్ చేయడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. ఇందుకు విద్యానికేతన్ వ్యవస్థాపకుడు మోహన్ బాబును, మంచు విష్ణును బాధ్యులను చేస్తూ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దీంతోపాటుగా విద్యానికేతన్ లో విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం విచారణ జరిపించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు నిరోధించాలి



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి రూరల్

వేలవేడులో అంగన్వాడీ టీచర్లు మహిళలతో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ గ్రేడ్ వన్ సూపర్వైజర్ హరిత మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని బాలిక 21 సంవత్సరాలు నిండని బాలుడు పెళ్లి చేసుకునే ఇద్దరిలో ఏ ఒక్కరికి వైశరీత్యా తక్కువగా ఉంటే దానిని బాల్య వివాహం అంటారు కనుక గ్రామీణ ప్రాంతాల్లో శివరాత్రి పురస్కరించుకుని ఎక్కువగా పాలివాహాలు జరిగే ప్రమాదం ఉందని అంగన్వాడీ టీచర్లు కిషోర్ బాలికలకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు ప్రగతి స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ చట్టంతో పాటు సామాజిక దృక్పథాన్ని మార్చడానికి మన వంతు ప్రయత్నాలు చేయాలి బాలికలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను వారికి అందే అందేటట్లు చేయడం యుక్త వయసులో పిల్లలతో సంఘాలు ఏర్పాటు చేసి వారికి అవగాహన పెంచడం 18 సంవత్సరాలలోపు పిల్లలను పాఠశాలలో ఉండే విధంగా చదువుకునేటట్లు తల్లిదండ్రులను ప్రోత్సహించాలి అవగాహన కల్పించాలి గ్రామస్థాయిలో అన్ని వర్గాల ప్రజలను చైతన్యపరిచి బాలికల సంరక్షణకు పనిచేస్తున్న ప్రభుత్వ స్వచ్ఛంద సంస్థలతో నిరంతరం సమావేశాలు నిర్వహించి వారిలో అవగాహన పెంచడం బాల్యవివాహాలు జరగడానికి మూల కారణాలు పేదరికం సాంప్రదాయాలు అధిక సంతానం వరకట్నం సమస్య నిరక్షరాస్యత సామాజిక భద్రత లేకపోవడం బాలల హక్కుల పట్ల అవగాహన లేకపోవడం ఆడపిల్లల పెంపకం చదువు భారంగా భావించడం బాల్యవివాహాలు వలన జరిగే అనర్ధాలు తెలుసుకో లేకపోవడం ముఖ్య కారణాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రగతి కో కన్వీనర్ రామచంద్ర మహిళా సంరక్షణ కార్యదర్శి తులసి అంగన్వాడీ టీచర్లు ముద్దుముడి ఎర్రగుడిపాడు ఓరందూరు అక్కుర్తి ఉడుములపాడు గంగులపూడి ఓబులాయిపల్లి తదితర గ్రామాల నుండి అంగనవాడి టీచర్లు మహిళలు పాల్గొన్నారు

# ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా రెడ్డివారి గురువారెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవంలో

## శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి నియోజకవర్గ ముఖ్య నాయకులు నా తండ్రి , దివంగత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కి అత్యంత సన్నిహితులైన గురువారెడ్డి కి ఈ పదవి రావడం ఎంతో సంతోషకరం. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు కూటమి ప్రభుత్వంలో ఎల్లప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందని చెప్పడానికి ఇదొక నిదర్శనం. ఈ కార్యక్రమంలో పనబాక లక్ష్మి : తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షురాలు , టిటిడి బోర్డు సభ్యురాలు. నరసింహ యాదవ్ : యాదవ కార్పొరేషన్ చైర్మన్. సుగుణమ్మ తిరుపతి ఇంచార్జ్ బ్యూటిఫికేషన్ చైర్మన్. పలువురు కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, కూటమి రాష్ట్ర నాయకులు. తదితరులు భారీగా పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్లో మరమ్మత్తులు కు రూ.2.55 కోట్లు మంజూరు- ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం

- పిచ్చాటూరు లో సంక్షేమ హాస్టల్ ను పరిశీలించిన ఎమ్మెల్యే
- బాధిత కుటుంబాలకు రూ.1.20 లక్షలు చెక్కు పంపిణీ
- శ్రీ వాలీశ్వర స్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ





ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

సత్యవేడు నియోజకవర్గంలోని 21 ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లకు రూ.2.55 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు.బుధవారం ఎమ్మెల్యే పిచ్చాటూరులోని బాలికల బీసీ సంక్షేమ హాస్టల్, బాలురు ఎస్సీ సంక్షేమ హాస్టళ్లను ఎమ్మెల్యే ఆదిమూలం పరిశీలించారు.అనంతరం స్థానిక టీడీపీ కార్యాలయానికి ఎమ్మెల్యే చేరుకొని కార్యకర్తలతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గం లోని మొత్తం 21 సంక్షేమ హాస్టళ్ల మరమ్మత్తులకు ప్రభుత్వం రూ.2.55 కోట్లను విడుదల చేసినట్లు తెలిపారు.పేద విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంలో భాగంగా తమ ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేసినట్లు ఆయన వివరించారు.అనంతరం మండలంలోని కారూరు గ్రామానికి చెందిన అనారోగ్య బాధితులు కుప్పయ్య, నాగేశ్వర రావు, ఎం.విష్ణు లకు రూ.1.20 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా పంపిణీ చేశారు.

**మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ :** మండలంలోని రామగిరి లో వెలసియున్న శ్రీ వాలీశ్వర స్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు పోస్టర్ లను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లవుల కాలం నాటి ప్రాచీన దేవాలయం అయిన శ్రీ వాలీశ్వర స్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని కోరారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు పగడ్బంది ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డీ ఇలంగోవన్ రెడ్డి, బీజేపీ నేత పాల పద్మనాభం, టీడీపీ నేతలు రవి రెడ్డి, వాసు రెడ్డి, మురళి, డిల్లీ బాబు, రవి, గవాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పన్నీరుకాల్వ చెంగారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన: ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

నియోజకవర్గం, తొట్టంబేడు మండలం మాజీ జెడ్పిటిసి పన్నీరుకాల్వ చెంగారెడ్డి (పి.సి.ఆర్ రైస్ మిల్స్ వ్యవస్థాపకులు) దశదిన కర్మకాండల కార్యక్రమానికి





హాజరై, వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు ఈ కార్యక్రమంలో బొజ్జల రిషిత రెడ్డి తొట్టంబేడు మండల అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజు నాయుడు టిడిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అన్న ప్రసాదానికి ఆలయ ఈవో బాపిరెడ్డి కి లక్ష రూపాయల విరాళాన్ని అందజేసిన హైదరాబాద్ వాస్తవ్యులు జ్యోతిర్మయి, మనోజ్

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



బిజెపితిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప మిత్రులు మనోజ్, జ్యోతిర్మయి తమ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన సందర్భంగా చంద్రప్ప స్వాగతం పలికారు అనంతరం ఆలయ పిఆర్ఓ రవి వీరికి స్వామి అమ్మవార్ల దర్శనం చేయించి వేద పండితుల ఆశీర్వచనాలు అందించారు. అనంతరం వీరు ఆలయ అన్నప్రసాద వితరణకు లక్ష రూపాయలు విరాళం డొనేషన్ కౌంటర్లో అందజేసి, ఆలయ ఈవో బాపిరెడ్డి చేతులు మీదుగా లక్ష రూపాయల రసీదును వీరికి అందించారు, ఈ కార్యక్రమంలో చంద్రప్ప కుమారుడు తరుణ్, ఆలయ పిఆర్ఓ రవి ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత బాల్‌బాడ్మింటన్ జట్టుకు నగరి విద్యార్థి

ప్రజాభూమిప్రతినిధి – నగరి



భారత బాల్‌బాడ్మింటన్ జట్టుకు నగరి పట్టణంలోని శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలలో చదివే కేసీ తేజేష్ ఎంపికైనట్లు బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పి. బాలాజి, జిల్లా అధ్యక్షులు సీహెచ్ వెంకటస్వామి, ఛైర్మన్ పి. జగన్నాథం నాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 27 నుంచి ఈ నెల 1వ తేదీ వరకు తమిళనాడు ఈరోడ్ ఎక్సెల్ కళాశాలలో జాతీయ స్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలు జరిగాయని ఈ పోటీల్లో మన రాష్ట్ర జట్టు 3వ స్థానాన్ని కైవసం చేసుకుందని వారు తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనభరచిన నగరి పట్టణానికి చెందిన కేసీ తేజేష్ మార్చి నెలలో మలేషియా, థాయ్‌లాండ్‌లో నిర్వహించే అంతర్జాతీయ టెస్ట్ సీరిస్‌కు పాల్గొనే భారత జట్టుకు ఎంపికైనట్లు ప్రకటించారు. క్రీడల్లో ప్రతిభ చూపే విద్యార్థులకు తప్పకుండా ప్రోత్సాహం అందిస్తామని, వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. భారత జట్టుకు ఎంపికైన విద్యార్థికి బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు.

## రాయలసీమ హక్కుల కోసం పోరాడుదాం




ప్రజాభూమిప్రతినిధి – నగరి

రాయలసీమ హక్కుల కోసం పోరాడుదాం అని పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, తిరుమలరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి ఆర్కేరోజా అదేశాల మేరకు 'ఛలో పోతిరెడ్డిపాడు' పోస్టర్లను విడుదలచేసి పార్టీ శ్రేణులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమకు చంద్రబాబు నాయుడు చేస్తున్న ద్రోహాన్ని తిప్పికొట్టాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న "చలో పోతిరెడ్డిపాడు" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ కన్నియప్ప, పట్టణ ఉపాధ్యక్షులు మునివేలు, నాయకులు భూపాలన్, కృష్ణమూర్తి, మురుగ, ఆనంద్, యాకోబు, సలీం, శశి పాల్గొన్నారు.

## విద్యాంజలి కార్యక్రమం పై శిక్షణ

ప్రజాభూమిప్రతినిధి – నగరి



నింద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యాంజలి కార్యక్రమం శిక్షణ జరిగింది బుధవారం మండలంలోని నింద్ర ఉన్నత పాఠశాలలో ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల ప్రధానోపాదాయులు మరియు ఎస్ఎంసి చైర్మన్ లకు శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు శ్రీధర్ రాజు వసుమతి దేవి పాల్గొన్నారు వారు మాట్లాడుతూ విద్యాంజలి 2.0 కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి ఆన్లైన్ పోర్టర్ లో నమోదు చేయడం ద్వారా దాతల సహాయంతో పాఠశాలలను అభివృద్ధి చేయడం సాధ్యమవుతుందన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసి చైర్మన్ లు పాల్గొన్నారు .

## అభివృద్ధి సంక్షేమతో కూడిన ప్రజాపాలనే నా లక్ష్యం- ఎమ్మెల్యే పులివర్తి నాని

### ప్రజా సమస్యల పరిష్కారానికి పల్లె బాట కార్యక్రమం- మీ ఊరికి.....మీ పులివర్తినాని కార్యక్రమానికి విశేష స్పందన

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం



గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సంక్షేమంతో కూడిన ప్రజాపాలన సాగించడమే నా ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్(నాని ) అన్నారు. బుధవారం మండలంలోని రావిళ్లవారి పల్లి గ్రామంలో పల్లెబాట కార్యక్రమంలో భాగంగా మీ ఊరికి....మీ పులివర్తి నాని కార్యక్రమాన్ని అటహాసంగా ప్రారంభించారు. రావిళ్ళవారిపల్లెలో టిడిపి వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రావిళ్ళవారిపల్లి, కమ్మపల్లి, గణేశ్వర పురం గ్రామాలలో ఏర్పాటుచేసిన సమావేశాలలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తున్నానన్నారు. ఏడాదన్నర కాలంలో చంద్రగిరి నియోజకవర్గంలో అవినీతి, అరాచకాలను అరికట్టి అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు సేవలు అందిస్తున్నానని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సారధ్యంలో సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు చేస్తారని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని సమస్యలు లేని, అభివృద్ధిలో పరుగులు తీస్తున్న ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు తయారుచేసి నిధులు మంజూరు చేయిస్తానని పేర్కొన్నారు. గ్రామాలలో ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు, స్మశాన వాటికలు, ఆర్వో వాటర్ ప్లాంట్ లు, మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ఎమ్ ఎస్ ఎం ఈ డైరెక్టర్ ఎన్ చిన్నబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు తీస్తున్నదని పేర్కొన్నారు. గ్రామాలలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మీ ఊరికి..... మీ పులివర్తి నాని కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, టిడిపి అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జనార్ధన్ చౌదరి, రావిళ్ల గిరి నాయుడు, రమేష్, హరి, మధు, సురేష్, మునిరత్నం నాయుడు, మాజీ సర్పంచ్ మురళి నాయుడు, జయచంద్ర నాయుడు, వసంత్ కుమార్, బాబు నాయుడు, మహేష్, బాలాజీ, సురేష్ నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క డ్వాక్రా సంఘ సభ్యురాలు స్వయం సమృద్ధి సాధించాలి- టి.ధనంజయ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి నారాయణవనం




ప్రతి ఒక్క డ్వాక్రా సంఘ సభ్యురాలు జీవనోపాదుల ద్వార స్వయం సమృద్ధి సాధించాలని సెర్ప్ సహయ ప్రాజెక్టు అధికారి టి. ధనంజయ రెడ్డి సూచించారు.బుదవారం మండల సమాఖ్య కార్యాలయం లో ఎం సి ఎల్ ఎఫ్ ఎస్ మాడ్యూల్ 3 శిక్షణ సమావేశం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళల జీవనోపాదుల ద్వార స్వయం ఉపాధి పొందుటకు ఎన్ ఆర్ ఎల్ ఎం ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మోడల్ క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్ సాధనకు అందరి బాగస్వామ్యంతో ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, సామాజిక భద్రత, ఆస్తుల సృష్టి, పరివర్తనల మార్పు, సుస్థిర జీవనోపాదులు, సామర్థ్యాల పెంపు వంటి పటిష్ట ప్రణాళికలు తయారు చేసుకొని వాటితో జీవనోపాదులు పెంపోందించుకోవడం ముఖ్యమని పేర్కొన్నారు.వచ్చే ఐదు సంవత్సరాలలో 1500 మందిని ఎంటర్ పెన్యూవర్లుగా తయారు చేయాలని తెలిపారు. వారికి బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి లక్ పతి దిదీ రుణాలు అందజేసే విధంగా ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు.బలమైన సంఘాల అభివృద్ధికి సమావేశాలలో ప్రభుత్వపథకాలను తెలిపి, వాటిని సద్వినియోగం చేసుకొని ప్రగతి బాటలో పయనించేశీదుకు వి ఓ లు కృషి చేయాలని సూచించారు. అందుకు తగిన శిక్షణలు ఇచ్చి అందరూ అన్ని అంశాలపై సంపూర్ణ విశ్వాసం పొందే విదంగా చూడాలన్నారు.మన డబ్బులు మన లెక్కలు అనే అంశాన్ని విరివిగా సభ్యులకు తెలియజేసి ప్రతి సభ్యురాలి కి ఆర్థిక అవగాహణ పొందే విధంగా చూడాలన్నారు.మహిళా సంఘ సభ్యురాల్ల ఉపాదికి ఎంసీపీ ద్వారా తాకట్టు లేని రుణాలు అందరూ పొందడం హర్షనీయమన్నారు.అన్ని శాఖల సమన్వయము తో మహిళా అభివృద్ధి పై నిరంతరం అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలని కోరారు.గ్రామ అభివృద్ధిలో పురుసులతో సమానంగా సమానత్వం పొందేదుకు అన్ని రశీగాలలో మహిళలు అవకాశాలు అందుకోవాలని సూచించారు.సొంత వ్యాపారాలు, స్వయం సశీవృద్ధి కార్యక్రమాలను ఉపయోగించుకుని ఘనసీయమైన మహిళా అభివృద్ధి సాధించాలని సూచించారు.టెక్నాలజీని ఉపయోగించుకుని తయారుచేసిన ప్రణాళిక లు అమలుచేసి రాష్ట్రములోనే ఆదర్శ మండల సమాఖ్యగ అభివృద్ధి చెందాలని తెలిపారు.ఈ కార్యక్రమశీలో ఎంఎస్ అధ్యక్షులు రామతులసి, కార్యదర్శి శాంతి, కోశాధికారి జ్యోతి, ఏపిఎం టి. ధనంజయ రెడ్డి, సిసిలు నిమ్మి, నాగేంద్ర రావు, రాజేశ్వరి, అరుణ్ కుమార్, అకౌంటెంట్ మల్లిక పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడమే నా ధ్యేయం : ఎమ్మెల్యే పులివర్తి నాని ..!

ప్రజాభూమి ప్రతినిధి ,చంద్రగిరి:



చంద్రగిరి మండలంలో కంటికి కనిపించే అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి. ఇందులో భాగంగా తొండవాడ పంచాయతీ నారా చంద్రబాబు నాయుడు కాలనీలో సుమారు 5 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు కాలనీకి విచ్చేసిన ఎమ్మెల్యే కి మండల స్థాయి అధికారులు ,కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.అనంతరం నూతన సీసీ రోడ్లకు బుధవారం ఎమ్మెల్యే పులివర్తి నానిభూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తొండవాడ ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో సుమారు 200 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగింది అని తెలిపారు. ఎన్టీఆర్ కాలనీలో ఏ విధంగా అభివృద్ధి చేశామో..... అదేవిధంగా నారా చంద్రబాబు నాయుడు కాలనీని కూడా అభివృద్ధి చేస్తానని ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల స్థాయి అధికారులు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా తిరుపతిలో 5కే వాకథాన్

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీ కాళహస్తి టౌన్




ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (తిరుపతి జిల్లా) మరియు టాటా క్యాన్సర్ కేర్ ఫౌండేషన్ సంయుక్తంగా 5 కే వాకథాన్‌ను నిర్వహించారు. ఈ ర్యాలీ ఇందిరా మైదానం నుండి ప్రారంభమై గాంధీ రోడ్ మీదుగా రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తిరుపతి జిల్లా ప్రెసిడెంట్. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి వాకథాన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుని, దురలవాట్లకు దూరంగా ఉంటే క్యాన్సర్ దరిచేరదని తెలిపారు. ఒకవేళ క్యాన్సర్ వచ్చినా, ప్రాథమిక దశలోనే గుర్తించి (ఎర్లీ స్క్రీనింగ్) చికిత్స తీసుకుంటే పూర్తిగా నయమవుతుందని తెలియజేశారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు చేపడుతున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తిరుపతి జిల్లా బృందాన్ని మరియు టాటా క్యాన్సర్ కేర్ ఫౌండేషన్ వారిని ఆయన అభినందించారు.అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ వై.డి. రామారావు మాట్లాడుతూ, తిరుపతి జిల్లాలో కొత్త కార్యవర్గం ఏర్పడిన తర్వాత ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా కార్యవర్గం ఏర్పడిన మూడు నెలల్లోనే బ్లడ్ బ్యాంక్ లైసెన్స్ తెచ్చుకోవడం శుభపరిణామమని, త్వరలో ౼వర్నర్ అపాయింట్‌మెంట్ తీసుకుని బ్లడ్ బ్యాంక్ ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తిరుపతి టాటా కేర్ ఫౌండేషన్ డైరెక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ.. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, క్యాన్సర్‌కి భయపడాల్సిన అవసరం లేదని ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వద్ద వాకథాన్‌లో పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమ విజయవంతానికి కారణమైన వారందరినీ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ వై.డి. రామారావు సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్ మయూర్ గుడ్లూరు మాట్లాడుతూ.. ఇటువంటి మంచి అవగాహన కార్యక్రమంలో భాగస్వామినవ్వడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో తన పాత ఎం.జి.ఎం విద్యార్థులను కలుసుకోవడం, వారు ప్రస్తుతం డాక్టర్లుగా పనిచేస్తున్నారని తెలుసుకోవడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తిరుపతి జిల్లా చైర్మన్ దగ్గుమాటి శ్రీహరి రావు, వైస్ చైర్మన్ డాక్టర్ మయూర్ గుడ్లూరు, ఇతర కార్యవర్గ సభ్యులు, టాటా కేర్ ఫౌండేషన్ డాక్టర్లు, తిరుపతి ప్రజలు పలు కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పథకాల సాధనతోనే ఏపీ ప్రగతి సాధ్యం సీఎం

- చంద్రబాబు మార్గనిర్దేశంలో ఆ దిశగా పనిచేస్తున్నాం ఎంపీ
- సమృద్ధి పథకం కింద ఆంధ్రప్రదేశ్కు ఎన్ని యాక్సిలరేటర్లు మంజూరైయ్యాయి
- కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ
- శాఖను వివరాలు కోరిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ
- సానుకూలంగా స్పందించిన భారత ప్రభుత్వం
- లిఖితపూర్వక సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద్

ప్రజాభూమిప్రతినిధి - చిత్తూరు బ్యూరో



ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, భారత ప్రభుత్వం ప్రవేశపెడుతున్న జాతీయ పథకాలను సాధించుకోవడం ద్వారానే ఆంధ్రప్రదేశ్ ప్రగతి వైపు పయనిస్తుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గ నిర్దేశంలో ఆ దిశగా తాము పని చేస్తున్నామని ఆయన అన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నట్లు బుధవారం ఢిల్లీలో మీడియాకు తెలిపారు. ఆంధ్రప్రదేశ్కు ప్రపంచ చిత్రపటంలో ప్రత్యేక స్థానాన్ని కల్పించడం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటున్నామన్నారు. భారత ప్రభుత్వం నుంచి ఆంధ్రప్రదేశ్కు రావలసిన హక్కులను సాధించడం పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఇందులో భాగంగా ఎప్పటికే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నో పథకాలకు సంబంధించిన వివరాలను తాను కోరి, వాటికి లిఖితపూర్వక సమాధానాలను కూడా రాబడినట్లు చిత్తూరు ఎంపి వివరించారు. తాజాగా. గత ఐదు సంవత్సరాలలో సమృద్ధ్ కార్యక్రమం కింద ఎన్ని యాక్సిలరేటర్లు ఆసక్తి వ్యక్తీకరణను సమర్పించాయి.ఎన్ని యాక్సిలరేటర్లు ఎన్నికయ్యాయి.ఈ యాక్సిలరేటర్ల పనితీరును ప్రభుత్వం నిర్వహిస్తుందా.అయితే, ఎన్నికైన యాక్సిలరేటర్లచే కార్యక్రమం కింద మద్దతు ఉన్న స్టార్ట్-అప్‌ల జాబితా.యాక్సిలరేటర్‌లకు ప్రభుత్వం నిధులు అందిస్తుందా.ప్రతి సంవత్సరం యాక్సిలరేటర్‌ల వారీగా కేటాయించి.విడుదల చేసిన మొత్తం నిధులెన్ని.అన్న అంశాలకు సంబంధించిన వివరాలను కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాదను వివరాల కోరగా, ఆయన తక్షణం స్పందించినట్లు వెల్లడించారు. అంతేకాకుండా దీనికి సంబంధించిన సమాచారాన్ని లిఖితపూర్వకంగా తమకు అందించినట్లు తెలిపారు. మీటీయ్ (మెయిటీ) స్టార్టప్ యాక్సిలరేటర్ ఫర్ ప్రొడక్ట్ ఇన్వెన్షన్, డెవలప్‌మెంట్ అండ్ గ్రోత్ (సమృద్ధ్) కార్యక్రమం, హెల్త్-టెక్, ఎడ్-టెక్, అగ్రి-టెక్, కన్స్యూమర్-టెక్, ఫిన్-టెక్, సాఫ్ట్‌వేర్ అస్ ఎ సర్వీస్ ఎస్ ఏ ఏ ఎస్ స్థిరత్వం వంటి రంగాలలో సుమారు 300 స్టార్టప్‌లను వేగవంతం చేయాలని ఎన్డీఏ సర్కార్ లక్ష్యంగా పెట్టుకుందన్నారు.సమృద్ధ్కార్యక్రమం కింద, 186 యాక్సిలరేటర్లు ఆసక్తి వ్యక్తీకరణను సమర్పించాయనీ, ఇది 16 రాష్ట్రాలలో 43 అత్యుత్తమ యాక్సిలరేటర్‌ల ఎన్నికకు దారితీసిందని,.. డిజిటల్ ఇండియా కార్పొరేషన్ డిఐసి కింద మెయిటీ స్టార్ట్-అప్ హబ్ ఎమ్మెస్హెచ్ ఎమ్మెస్హెచ్ ఎన్నికైన యాక్సిలరేటర్‌ల పనితీరును పరిమాణాత్మక, గుణాత్మక పారామీటర్ల ఆధారంగా పర్యవేక్షిస్తుందని, మరియు అంచనా వేస్తుంది, ఇది మద్దతు ఉన్న స్టార్టప్‌ల ఆదాయం, విలువ పెరుగుదలను కూడా ట్రాక్ చేస్తుందని కేంద్రమంత్రి తనకు అందించిన లిఖితపూర్వక సమాధానంలో వివరించినట్లు చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. సమృద్ధ్ ఎన్నికైన యాక్సిలరేటర్‌లకు ప్రతి స్టార్టప్‌కు 2 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది, అలాగే కార్యక్రమ మార్గదర్శకాల ప్రకారం 40 లక్షలకు మించకుండా స్టార్టప్‌లకు మ్యాచింగ్ ఫండ్‌ను అందిస్తుందన్నారు. ఎన్నికైన 373 స్టార్టప్‌లలో, 241 మ్యాచింగ్ ఫండ్‌ను సాధించాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ తెలియజేసిన అంశాలను చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు వివరించారు.

# టిప్పర్ వాహనాల పై ప్రత్యేక తనిఖీలు

- పుత్తూరు మోటారు వాహనాల తనిఖీ అధికారి పి. చంద్ర శేఖర్
- ప్రజల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- లోడ్ పరిమితిని మించకుండా వాహనాలను నడపాలి
- స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వాహనాల రాకపోకలు నిర్వహించాలి



ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:

అనుమతించిన లోడ్ పరిమితిని మించకుండా వాహనాలను నడపాలి అని పుత్తూరు మోటారు వాహనాల తనిఖీ అధికారి పి. చంద్ర శేఖర్ తెలిపారు. సత్యవేడు, శ్రీ సిటీ పరిధిలో గ్రావెల్ రవాణా చేస్తున్న టిప్పర్ వాహనాలపై ప్రత్యేక తనిఖీలను మంగళవారం, బుధవారం నిర్వహించిన పుత్తూరు మోటారు వాహనాల తనిఖీ అధికారి పి. చంద్ర శేఖర్. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా సత్యవేడు, శ్రీ సిటీ ప్రాంతాల్లో ప్రయాణిస్తున్న వాహనాల పత్రాలు పర్మిట్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్, బీమా, ఆంధ్రప్రదేశ్ వాహన పన్ను మొదలైనవి సవివరంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. తనిఖీల సమయంలో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పలు వాహనాలను గుర్తించి, సంబంధిత వాహనాలపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీల ద్వారా చలాన్ ఫీ, పన్ను రూపంలో రూ. 69620/- వసూలు చేయడం జరిగిందన్నారు. గ్రావెల్ రవాణా చేస్తున్న వాహన యజమానులు, ఆపరేటర్లు, డ్రైవర్లకు ముఖ్యమైన సూచనలు జారీ చేశామన్నారు. ప్రభుత్వ అనుమతులు, చెల్లుబాటు అయ్యే పత్రాలు కలిగి ఉన్న వాహనాలను మాత్రమే రహదారులపై నడపాలన్నారు. అనుమతించిన లోడ్ పరిమితిని మించకుండా వాహనాలను నడపాలన్నారు. స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వాహనాల రాకపోకలు నిర్వహించాలన్నారు. పాఠశాల సమయాలు, రద్దీ సమయాల్లో, గ్రావెల్ వాహనాలను నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సత్యవేడు గ్రామ ప్రజలు, శ్రీ సిటీ పరిధిలోని పరిశ్రమలు, నివాసితులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వాహనాలు నడపాలన్నారు. ధూళి మరియు శబ్ద కాలుష్యం తగ్గించే విధంగా అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అలాగే, ఈ విషయమై సామాజిక మాధ్యమాల్లో తప్పుదారి పట్టించే లేదా అసత్య సమాచారాన్ని ప్రచారం చేయవద్దని వాహన యజమానులు, ప్రజలకు విజ్ఞప్తి చేశామన్నారు. అధిక లోడ్, అతివేగం వలన వాహనాలపై నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఎక్కువగా ఉండి, ఇది తీవ్రమైన రోడ్డు ప్రమాదాలకు దారితీయవచ్చన్నారు. ప్రజల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, నిబంధనలను అతిక్రమించే వాహనాలపై ఇలాంటి ప్రత్యేక తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరస్వామి శివరాత్రి బ్రహ్మోత్సవాలకు పవన్ కళ్యాణ్ కి ఆహ్వానం

### - ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్



ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

ప్రముఖ శైవ క్షేత్రం శ్రీకాళహస్తిలో శివరాత్రి సందర్భంగా ఈ నెల 10వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ని ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ ఆహ్వానించారు. బుధవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్ కి ఆహ్వాన పత్రికతో పాటు స్వామి వారి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ అర్చకులు పవన్ కళ్యాణ్ కి వేదాశీర్వచనాలు అందించారు. ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు పగడాల మురళీ, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కళ్యాణవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు..!

- పరిసర గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం.. • తిరుమల తరహాలో ఏర్పాట్లు..
- ఆకట్టుకునేలా విద్యుత్ అలంకరణలు..
- అన్ని విభాగాల సమన్వయంతో విజయవంతం చేయాలి : టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం..



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



శ్రీనివాసమంగాపురం శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని టీటీడీ జేఈవో వి. వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. ఫిబ్రవరి 8 - 16వ తేదీ వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జేఈవో బుధవారం అధికారులతో ఆలయంలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, ఫిబ్రవరి 8వ తేదీన ధ్వజారోహణంతో ప్రారంభమై, ఫిబ్రవరి 16వ తేదీన ధ్వజావరోహణంతో ముగియనున్న బ్రహ్మోత్సవాలకు రాజీలేని విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.శ్రీనివాసమంగాపురం పరిసర ప్రాంతాల గ్రామాల్లో ప్రచార రథాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. తిరుమల తరహాలో భక్తులను ఆకట్టుకునేలా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. శ్రీనివాస మంగాపురం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ విశిష్టత, బ్రహ్మోత్సవాలు, వాహన సేవల ప్రాముఖ్యత తదితర అంశాలపై ఎస్వీబీసీ , సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. అదేవిధంగా, తిరుపతి ప్రధాన ప్రాంతాల్లో, శ్రీనివాసమంగాపురం నలుమూలల విద్యుత్ అలంకరణలు చేపట్టాలని సూచించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఫిబ్రవరి 12వ తేదీన గరుడసేవ రోజున అలంకరించేందుకు లక్ష్మీహారం శోభాయాత్ర, గోదాదేవి మాలలను ఊరేగింపుగా తీసుకొచ్చే మార్గాలను ముందస్తుగా పరిశీలించాలన్నారు. హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతి రోజూ ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు, వాహన సేవల ముందు భజనలు, కోలాటాలు భక్తులను ఆకట్టుకునేలా ఏర్పాటు చేయాలన్నారు. వాహన సేవల ఫిట్ నెస్ ను, పార్కింగ్, పుష్పాలంకరణలు, క్యూలైన్లు, చలువ పందిళ్లు, మొబైల్ మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, పారామెడికల్ సిబ్బంది, అన్నప్రసాదాలు, శ్రీవారి సేవకులు, తదితర ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. టీటీడీ విజిలెన్స్, చంద్రగిరి పోలీసులు సమన్వయం చేసుకుని పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేపట్టాలని శాఖల వారీగా అధికారులకు సూచించారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు ఇతర విభాగాల అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆలయ ప్రత్యేకశ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మీ, ఆలయ ప్రత్యేకాధికారి మరియు సీపీఆర్వో డా.రవికి సూచించారు.అనంతరం జేఈవో ఆలయ నాలుగు మాడ వీధుల్లో, వాహన మండపంలో జరుగుతున్న ఏర్పాట్లను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించి, పలు సూచనలు చేశారు.సమావేశంలో ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, డెప్యూటీ ఈవోలు వి.ఆర్. శాంతి, సెల్వం, ఎస్వీబీసీ ఇన్ చార్జ్ సిఈవో డి. ఫణికుమార్ నాయుడు, ఎస్ఇ ఎలక్ట్రికల్ వెంకటేశ్వర్లు, విజివో గిరిధర్, అదనపు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సునీల్, ఏఈవో గోపీనాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# చెత్త సంపద తయారీలో కొప్పేడు పంచాయితీకి ప్రథమ స్థానం




ప్రజాభూమిప్రతినిధి -నగరి

చెత్త నుండి సంపద తయారూ చేయు కేంద్రం - కోప్పేడు గ్రామపంచాయతీకి ఇంటింటా చెత్త సేకరణకు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం లభించింది బుధవారం చిత్తూరులో జడ్పీసమావేశ మందిరంలో రివ్యూ మీటింగ్ జరిగినది. ఇంటింటా చెత్త సేకరణకార్యక్రమంలో భాగంగా ఐ వి అర్. ఎస్ కాల్స్ నందు కోప్పేడు గ్రామపంచాయతీ రెండుసార్లు 100% రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించినందుకు కొప్పెడుపంచాయితీ అభివృద్ధి అధికారి ఎస్ వెంకటేశులు రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి కమిషనర్ విఆర్ కృష్ణ తేజ గారి నుండి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్న కొప్పేడు గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి ఎస్ వెంకటేశులు ను జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు గారు, డివిజన్ డెవలప్మెంట్ అధికారిణి ఇందిరమ్మ మేడమ్ మరియు మండల స్థాయి అధికారులు, పంచాయతీ అభివృద్ధి అధికారులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు .

# నెయ్యి కల్తీ అంశంలో వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోంది

### జనసేన పార్టీ ఇంచార్జ్ మెరుపుల మహేష్

ప్రజాభూమిప్రతినిధి - నగరి




కల్తీ నెయ్యి వ్యవహారం నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని నగరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మెరుపుల మహేష్ ఆరోపించారు. నగరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీవారి లడ్డూ ప్రసాదాంలో కల్తీ నెయ్యి వినియోగించారని సిట్ తన నివేదికలో స్పష్టంగా పేర్కొందన్నారు. దీని నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి మాజీ సీఎం జగన్ వ్యూహం ప్రకారం మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్, ఆర్కె రోజా చేత రెచ్చగొట్టే వాఖ్యలు చేయిస్తున్నారని మండిపడ్డారు. పాలు లేకుండా నెయ్యి తయారు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని విమర్శించారు. శ్రీవారి లడ్డును కల్తీ చేసి వ్యాపారంగా మార్చి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశారన్నారు. కేవలం కమిషన్ల కోసమే ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడ్డారన్నారు. వైసీపీ పార్టీలో భక్తి భావమే లేదని, అందుకే పవిత్రమైన శ్రీవారి లడ్డుపై కూడా కల్తీకి పాల్పడ్డారని విమర్శించారు. కల్తీ జరిగిందని సిట్ అధికారులు స్పష్టంగా నిరూపించినా, వైసీపీ నాయకులు కల్తీ జరగలేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.వైసీపీ పాలనలో కల్తీ జరగలేదని నిరూపించగలరా అంటూ వైసీపీ నాయకులను ప్రశ్నించారు. వైసీపీ నాయకులకు నోటి దురుసు ఎక్కువైపోయిందని, అందుకే ప్రజలు ఆ పార్టీని 11 సీట్లకే పరిమితం చేశారని తెలిపారు. దీనికి ఉదాహరణగా రెండు రోజుల క్రితం అంబటి రాంబాబు మాట్లాడిన తీరే ఇందుకు సాక్ష్యమన్నారు. గత వైసిపి పాలనా కాలంలో ప్రతి సమావేశంలోనూ, అసెంబ్లీలో కూడా వైసీపీ నాయకులు ప్రతిపక్ష నేతలను దూషించడానికే పరిమితమయ్యారని, ప్రజా సమస్యలను పూర్తిగా పక్కన పెట్టారని ఆరోపించారు. నగరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి రోజా వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని చూపించాలని డిమాండ్ చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి రోడ్లు వేసిన విషయం గ్రామస్తులను అడిగితే తెలుస్తుందన్నారు. అలాగే ఏపీఐఐసీ చైర్మన్‌గా ఉన్న రోజా రెడ్డి కోసల నగరానికి ఒక్క కంపెనీ అయినా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో .జనసేన నాయకులు కోమల శివలింగం. నాగార్జున. మోనిష్. రాజేష్. రవి రాయల్. బిజెపి నాయకులు. రాజు దొరై. తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జి ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం పై సమీక్షా సమావేశం..!

ప్రజాభూమి ప్రతినిధి ,చంద్రగిరి:

చంద్రగిరి మండలంలోని స్థానిక శ్రీ పద్మావతి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు మండల విద్యాశాఖాధికారి ఎస్.లలిత కుమారిఆధ్వర్యంలోమండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం కు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్క విద్యార్థికి జి ఎఫ్ ఎల్ ఎన్ సంబంధించిన బేస్ లైన్ పరీక్ష గత సంవత్సరం నవంబర్ నందు నిర్వహించడం జరిగినదని, ఆ ఫలితాల ఆధారంగా 75 రోజుల జి ఎఫ్ ఎల్ ఎన్ సంసిద్ధత కార్యక్రమం ప్రతి పాఠశాల నందు నిర్వహించడం జరిగిందని ,దీనిలో భాగంగా ఎండ్ లైన్ పరీక్ష నిర్వహించుటకు ప్రతి ఒక్క పాఠశాల విద్యార్థులు సంసిద్ధతను తెలియజేయుటకు ఈ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ప్రతి ఒక్క పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫిబ్రవరి- 15, ఫిబ్రవరి -28, మార్చ్-15 మరియు మార్చ్ -31 వ తేదీలలో ఏ తేదీ నందు తమ పిల్లలు ఎండ్ లైన్ పరీక్షకు సిద్ధంగా ఉంటారో తెలియజేస్తూ గూగుల్ ఫార్మ్ ను నింపవలెనని సూచించారు. ఈ సందర్భంగానే మండలంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పదవ తరగతి 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం సంబంధించిన ఫలితాలను సమీక్షించడం జరిగినది. ఈ సంవత్సరం పదవ తరగతి ఫలితాలు నందు మండలం ఉత్తీర్ణత శాతం 100% గా నమోదు కావాలని ,ఆ విధంగా ప్రతి ఒక్క ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ వంతు ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఎంఈఓ 2 భాస్కర్ బాబు, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ రెడ్డి మరియు మండలంలోని అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సి.ఆర్.ఎం టి లు పాల్గొనడం జరిగింది.






## ఘనంగా 10వ తరగతి వీడ్కోల వేడుకలు

ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య జిల్లా

స్థానిక రాయచోటి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపీటీఎఫ్ జిల్లా సెక్రటరీ జనరల్ అబ్బవరం హరిబాబు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఈ పరీక్షలు చాలా ముఖ్యమైనవి జీవితంలో టర్నింగ్ పాయింట్ ఇక్కడ నుండి మొదలవుతుంది కావున ఎవరైతే కష్టపడి పరీక్షలు రాసిఈ వంద రోజులు తర్ఫీదు కాలంలో సమయాన్ని ఉపయోగించుకొని అన్ని సబ్జెక్టుల యందు మెలకువలను అలవర్చుకొని పాస్ అయ్యే విధంగా ప్రతి ఒక్కరూ ఎగ్జామ్స్ చక్కగా రాసి అందరు కూడా ఉత్తీర్ణత పొందాలని ఆకాంక్షించారు పదో తరగతి అనేది అట్లు టీనేజ్ కి వారధి లాంటిది ఇప్పుడు ఎవరైతే కష్టపడి చదివితే నెక్స్ట్ ఉన్నత చదువులు చదవడానికి అర్హత సాధిస్తారు కావున అందరూ కూడా 10వ తరగతి పాస్ కావాలని మరియు పదో తరగతి పరీక్షల్లో జరిగే పొరపాటులను గురించి వివరించారు విద్యార్థులు ప్రశ్న జవాబుల సంఖ్యలను వేటలను భయభ్రాంతులకు లోన్ కాకుండా పరీక్షలు సక్రమంగా ప్రశాంత వాతావరణంలో రాయాలని ఆకాంక్షించారు విద్యార్థులు ప్రదర్శించిన భువన విజయ నాటకం శ్రీకృష్ణదేవరాయల కాలంలో అష్టదిగ్గజాల గురించి చక్కగా నాటికను ప్రదర్శించారు అలాగే చదువు యొక్క విలువలు అనే స్కిట్ విద్యార్థుల చేత ఉపాధ్యాయురాలు అలాగే అనేక చిత్ర నృత్య ప్రదర్శనలు చక్కగా ప్రదర్శించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రధానోపాధ్యాయురాలు సైరాబాను మాట్లాడుతూ 650 మంది చదువుతున్న ఈ పాఠశాలలో




దాదాపుగా 200 మంది పదో తరగతి పరీక్షలకు సంసిద్ధవుతున్నారు అందరూ ప్రతి ఒక్కరు కూడా 100% శాతం పాస్ కావాలని కోరారు ఈ పాఠశాలలో 2 హాస్టల్స్ అనుబంధంగా ఉన్న విద్యార్థిని విద్యార్థులు పేద విద్యార్థులు కావున కష్టపడి చదివితే తాము ఉన్నత స్థితి పొందగలరని తెలియజేశారు ఇంకా ఈ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మురళి వెంకటరమణ షహనాజ్ బేగం మొదలగు మొదలగువారు మొత్తం 29 మంది ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## సమైక్య కృషితో మండలాభివృద్ధి సాధించాలి

### అసమర్ధ శాఖ జెడి గుణశేఖర్ పెళ్లై

ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య




మండల శాఖ అధికారులు సమైక్య కృషితో మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ జెడి గుణశేఖర్ పెళ్లై పేర్కొన్నారు సంపూర్ణ అభియాగ 2.0 కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక ఎంపీడీవో సభా భవనం నందు సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి అన్ని శాఖ అధికారులు హాజరయ్యారు ఈ సందర్భంగా జెడి గుణశేఖర్ పెళ్లై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలు అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసి ఆ గ్రామాలను అభివృద్ధి చేయాల లక్ష్యంతో సంపూర్ణ అభియోగ్ 2.0 ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు ముఖ్యంగా అధికారులు అంగన్వాడి కేంద్రాలలో చిన్న పిల్లలకు శుద్ధి చేసిన నీటిని అందించాలి మంచి పౌష్టికాహార అందించాలి వారి బరువు ఎదుగుదలను గుర్తించాలన్నారు ఎంపీడీవో రెడ్డయ్య మాట్లాడుతూ వేసవి సమీపిస్తుందని గ్రామాలలో త్రాగునీటి సమస్య రోడ్డు ఇతర సమస్యలను గుర్తించి అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు సమిష్ఠ కృషితో ప్రతి అధికారి పని చేస్తే ఆ గ్రామము మండలం అభివృద్ధి చెందుతుందన్నారు అంతే కాకుండా గ్రామాలలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం త్రాగునీటి సమస్య తీర్చడం విద్యుత్తు దీపాలు అమర్చడం ఎన్నో ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల దృష్టికి తీసుకెళ్లి ఆ గ్రామాలను అభివృద్ధి చేయాలన్నారు ఐ సి డి ఎస్ సిడిపిఓ జహారాభి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చిన్న పిల్లలపై ప్రత్యేక దృష్టిలో పెట్టి వారి పాలన ఎదుగుదలకు సమిష్టి కృషి చేయాలన్నారు ప్రతి పాఠశాలలో శుద్ధి చేసిన నీటిని విద్యార్థులకు అందించాలన్నారు ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం మంచి భోజనం తో పాటు విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలన్నారు అగ్రికల్చర్ ఏ డి ఏ జయరాన్ని మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని అధిక సంఖ్యలో రాణించాలని ప్రతి రైతు ప్రభుత్వ అందిస్తున్న సబ్సిడీ విత్తనాలు సబ్సిడీ ఎరువులు సభ్యులు చేసుకొని వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు సంపూర్ణ అభియోగ్ కోఆర్డినేటర్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మూడు మండలాలను ఏడుపు పడిన ప్రాంతాలుగా గుర్తించాలని ఈ మండలాలను అభివృద్ధి కి ప్రతి ఒక్కరు కృషి కావాలన్నారు గ తేడాది అభివృద్ధిలో తృతీయ స్థానంలో ఉన్నామని జరిగే ఆరు నెలల్లో ప్రథమ స్థానం రావాలని ప్రతికారి కష్టపడాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఎస్సై గుర్రంకొండ శోభ ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ ఏపీఎం నిరంజన్ పసవత్ శాఖ అధికారి మహేష్ ఆర్డబ్ల్యూఓజెఈ కిషోర్ అన్ని శాఖల అధికారులు అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## ఏప్రిల్ నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్

### - టిడిపి బిసి విభాగం యువనేత డక్కా రమేష్

ప్రజాభూమి, వేముల




వచ్చే ఏప్రిల్ మాసం నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్ హామీ పథకం అమల్లోకి వచ్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుగుదేశం పార్టీ బిసి విభాగం యువనేత డక్కా రమేష్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మరమగ్గాలకు 500 యూనిట్లు, మగ్గాలకు 200 యూనిట్లు వరకు ఉచితంగా వినియోగించుకోవచ్చని వెల్లడించారు. ప్రస్తుతం 100 యూనిట్ల మేర ఉచిత విద్యుత్ అమలవుతున్నట్లు తెలిపారు. ఈ ఉచిత విద్యుత్ వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 1,03,534 చేనేత కుటుంబాలకు లబ్ది చేకూరుతుందన్నారు. చేనేత కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధమైనట్లు అన్నారు. అంతేకాకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పించే దిశగా అడుగులు వేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో బీసిల సంక్షేమానికి, అభివృద్ధికీ టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ బిటెక్ రవి ఎనలేని కృషి చేస్తున్నారని వివరించారు.

# పి ఎం ఉషా పనులను పరిశీలించిన తనిఖీ బృందం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని ఎన్ఎస్పీఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో పీఎం ఉషా పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర స్థాయి తనిఖీ బృందం పరిశీలించారు. బుధవారం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎంవీ రమణారెడ్డి, రాష్ట్ర పరిశీలకులు జీ.తిరుపతిరావు, డిప్యూటీ ఇంజనీర్ నౌషాద్, అసిస్టెంట్ ఇంజనీర్ శివకుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రగతిలు కళాశాలలో నిర్మాణంలో ఉన్న భవనాలను పరిశీలించారు. అదనపు తరగతి గదులు, ఆడిటోరియం నిర్మాణాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన నిర్మాణాన్ని వీలైనంత త్వరలో పూర్తిచేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు.

భవన నిర్మాణాలతో పాటు, పీఎం ఉషా పథకం క్రింద కొనుగోలు చేసిన జిమ్



పరికరాలు, కంప్యూటర్లు, డిజిటల్ స్క్రీన్లు మొదలైన ఇతర సామగ్రిని కూడా రాష్ట్ర పరిశీలకులు పరిశీలించారు. ఇదే పథకం క్రింద నిర్వహించబడుతున్న శిక్షణా కార్యక్రమాలను పరిశీలించి.

అత్యున్నత ప్రమాణాలతో నిర్వహిస్తున్న అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ప్రశంసించారు. కార్యక్రమంలో పీఎం ఉషా కో-ఆర్డినేటర్ శ్రీధర్, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశులు, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.




## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ప్రభుత్వం మాట్లాడింది కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి పేర్కొన్నారు. బుధవారం ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం నిర్వహించారు. రెడ్ రిబ్బన్, జంతు శాస్త్ర శాఖ ఆధ్వర్యంలో జరిగిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రగతి, వైస్ ప్రిన్సిపాల్ జి.వెంకటేశులు పాల్గొని క్యాన్సర్ కారకాలు, క్యాన్సర్ ఎలా వస్తుంది, ప్రభావం ఎలా ఉంటుంది దాని నివారించడానికి ఏమేమి చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూ కోఆర్డినేటర్ ఎస్ శ్రీలక్ష్మి, అధ్యాపకులు ఈ శ్రీధర్, ఎన్.సి.సి. కేర్ టేకర్ సరస్వతి, రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ ఎ.అమరేష్ జంతు శాస్త్ర అధ్యాపకులు పి.అనూష, కళాశాల సీనియర్ అసిస్టెంట్ బి. నరసింహులు, అధ్యాపకులు విద్యార్థుల పాల్గొన్నారు.

## కార్మికులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి: సిఐటియూ




ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని రహమత్ పురంలో విధి నిర్వహణలో ఉన్న పారిశుద్ధ్య కార్మికురాలు అదెమ్మపై దాడికి పాల్పడిన ఫక్రుద్దీన్ పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని సిఐటియూ జిల్లా నాయకులు విఆర్ రాము డిమాండ్ చేశారు. బుధవారం ఈ విషయంపై టూటౌన్ స్టేషన్ లో ఎస్ఐ ప్రసన్నకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐతో మాట్లాడుతూ, నిత్యం పట్టణంలో ప్రజల మల మూత్రాలను శుభ్రం చేసి, పట్టణాన్ని సర్వసుందరంగా తీర్చిదిద్దుతున్న కార్మికురాలు ఆదెమ్మపై దాడి చేశారు. ఈ ఘటనపై పోలీసులు భారతీయ శిక్షాస్మృతి కింద సెక్షన్ 323 (సాధారణ గాయపరచడం), సెక్షన్ 324 (ఆయుధంతో గాయపరచడం (కర్రను ప్రమాదకర వస్తువుగా పరిగణించిన పక్షంలో), సెక్షన్ 341 (అడ్డగించడం ఉంటే), సెక్షన్ 506 (బెదిరింపులు ఉంటే) వంటి సెక్షన్ల కింద కేసు నమోదు చేసి వెంటనే నిందితుడిని అరెస్ట్ చేయాలని సిఐటియు సంఘం డిమాండ్ చేశారు. అలాగే విధుల్లో ఉన్న మున్సిపల్ కార్మికులపై దాడి జరగడం తీవ్రమైన విషయం కాబట్టి, అవసరమైతే సెక్షన్ 353 (పబ్లిక్ సర్వెంట్ విధులు నిర్వర్తించకుండా అడ్డుకోవడం / a —డి) కూడా వర్తింపజేయాలని యూనియన్ నాయకులు కోరారు. రహమత్ పురం ప్రాంతంలో పనిచేసే మున్సిపల్ కార్మికులకు రక్షణ కల్పించడంతో పాటు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్ పెక్టర్ శంకర్, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి మురళి, అధ్యక్షులు నరసింహమూర్తి, కోశాధికారి మల్లయ్య, యూనియన్ నాయకులు రామచంద్ర, నాగేంద్ర, అంజనమ్మ, గంగ రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే మాస్టర్ రఫీక్ అహమ్మద్ మృతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కరాటే మాస్టర్ రఫీక్ అహమ్మద్

శ్రీ సత్యసాయి జిల్లా సీనియర్ కరాటే మాస్టర్ రఫీక్ అహమ్మద్ బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. పట్టణానికి చెందిన ఆయన కరాటే రంగంలో ఎనలేని సేవలను అందించారు. ఎంతో మందిని కరాటే మాస్టర్లుగా తీర్చిద్దిదాడు. కరాటే రంగానికి ఆయన అందించిన విశిష్ట సేవలు, శిష్యుల పట్ల చూపిన అపార ప్రేమ, క్రమశిక్షణతో కూడిన మార్గదర్శకత్వం ఎప్పటికీ మరువలేనివని హిందూపురం కరాటే మాస్టర్లు అన్నారు. ఇలాంటి మంచిమనసు కలిగిన గొప్ప గురువు లేకపోవడం కరాటే కుటుంబానికి తీరని లోటుగా మిగిలిందని చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శిష్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన చూపిన మార్గం. నేర్పిన విలువలు జీవితాలకు ఎల్లప్పుడూ దారిచూపుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్లు లోకేష్, రియాజ్, ఖాన్ బాబా ఫక్రోద్దీన్, జనార్ధన్, ప్రవీణ్ కుమార్, శివరాజు, లక్ష్మీనారాయణ, గంగాధర్, హరి, వినయ్. ఇలియాజ్, సాధిక్, లక్ష్మి ప్రియా, నవీన్ లు కరాటే మాస్టర్ రఫీక్ ఆహమ్మద్ నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.



## చిన్నారి సుప్రతీకకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

### చెక్కు పంపిణీ: ఎమ్మెల్యే దగ్గుబాటి

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

మానవత్వమే పరమావధిగా ప్రజా సేవలో ముందుండే అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ నేడు మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. రెండు నెలల క్రితం వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి, చెవి భాగం కోల్పోయిన సుప్రతీక అనే చిన్నారికి మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) నుండి మంజూరైన చెక్కును ఆయన స్వయంగా అందజేశారు. మెరుగైన చికిత్స కోసం బెంగళూరులో ఆపరేషన్ చేయించుకున్న చిన్నారి ఆర్థిక ఇబ్బందుల గురించి షేక్ నూర్ బాబా (టీడీపీ మైనారిటీ యువ నాయకులు) వెంటనే ఎమ్మెల్యే రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు కె.యం.షకిల్ షఫీ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి, చిన్నారి కుటుంబానికి భరోసా కల్పిస్తూ సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చేలా కృషి చేశారు. ఈ సందర్భంగా షేక్ నూర్ బాబా గారు మాట్లాడుతూ పేద ప్రజల కష్టాలను గుర్తించి ఆదుకుంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి మరియు ప్రత్యేకంగా చొరవ తీసుకున్న అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ కి రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు కె.యం.షకిల్ షఫీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జోగి రాజేంద్ర, ఖాదర్ బాషా ఒకటవ డివిజన్ యూనిట్ ఇన్చార్జ్, కృష్ణం రఘు 9వ క్లస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# చలో పోతిరెడ్డిపాడు కు సంపూర్ణ మద్దతు

## వైఎస్ఆర్ సీపీ చేపట్టిన చలో పోతిరెడ్డిపాడు కు సంపూర్ణ మద్దతు తెలిపిన రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి

ప్రజాభూమి,పుట్లూరు

శ్రీశైలం డ్యామ్ లో 102టీ ఎమ్ సీ లు పట్టని విధంగా చేరిన పూడిక వలన ప్రతి గుడ్ ఇయర్ లో తరతరాలుగా వృదాగా సముద్రము పాలు అవుతూ నష్టపోతూనే ఉన్న మన గ్రేటర్ రాయలసీమ నికర జలాల సాధన కోసం గత ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా మన వాటా కృష్ణా వరద నీటిని సాధించడానికి నిర్మించతలపెట్టిన "మన రాయలసీమ లిఫ్ట్ నిర్మాణం" పూర్తి చేయాలని వై ఎస్ ఆర్ పార్టీ వారు చేపట్టే "ఛలో పోతి రెడ్డి పాడు" కార్యక్రమం మన రాయలసీమ ప్రాంత రైతుల ఆకాంక్షలను తెలియజేసేదిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలగాలి.... ఎందుకంటే ఈ ప్రభుత్వం అమరావతి రాజధాని ప్రాంతంలోకి వచ్చే వరద నీటిని నిల్వ చేయడానికి అక్కడ రైతుల భూములను "ల్యాండ్ పూలింగ్ చట్టం" ద్వారా సేకరించి రైతులనే లేకుండా చేసి 3రిజర్వాయర్ లు నిర్మిస్తూ ఆ వరద నీటిని నేరుగా ప్రకాశం బ్యారేజి వద్ద ఉన్న కృష్ణానది లోకి ఎత్తి పోసి వృదాగా సముద్రానికి పంపడానికి వేల కోట్లు ఖర్చు చేసి335 కిలోమీటర్లు కరకట్టలు నిర్మించి 6ఎత్తిపోతల పథకాలను కూడా ఈ ప్రభుత్వం నిర్మిస్తూ ఉన్నది కానీ రాయలసీమ ప్రాంతంలో ఉన్న రైతుల కోసం మాత్రము "మన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు" ను పూర్తి చేయకుండ నిర్లక్ష్యము చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో కుట్రచేసి ఆపేయడం జరిగింది,...2014లో కూడా ఈ కూటమి ప్రభుత్వం పట్టిసీమ నీళ్లు రాయలసీమ ప్రాంతానికే ఇస్తామని చెప్పి ప్రతి సంవత్సరం కూడా దాదాపు 80టి ఎమ్ సి లు గోదావరి నది నుండి ప్రకాశం బ్యారేజి ద్వారా కృష్ణా డెల్టా స్థిరీకరణ కోసం వాడుతూ ఉన్నారు తద్వారా ఆదా అయ్యే శ్రీశైలం డ్యామ్ నీళ్లలో రాయలసీమ ప్రాంతానికి పట్టిసీమ నీళ్లు కేటాయింపు చేయకుండ చంద్రబాబు నాయుడు గారు గ్రేటర్ రాయలసీమ ప్రాంత ప్రజలను మోసము చేయడం జరిగింది,,,అంతేకాదు ఇప్పుడు గోదావరి-బనకచర్ల అంటూ కొత్త రాగంతో రాయలసీమ ప్రాంతంలో ఉన్న రైతులను,ప్రజలను మరోసారి మోసము చేయడానికి తీవ్రంగా ప్రయత్నం చేస్తూనే ఉన్నారు,,,,ఈ కూటమి ప్రభుత్వానికి ఏ మాత్రము రాయలసీమ ప్రాంతం పై ప్రేమ ఉన్న తుంగభద్ర నదిపై 2018లో శంకుస్థాపన చేసిన "గుండ్రేవుల,వేదవతి ప్రాజెక్టు" లను ఈ పాటికి నిర్మించేవారు కదా కానీ ఆ ఊసే ఎత్తడం లేదు, చంద్రబాబునాయుడు గారు నాలుగోసారి ముఖ్య మంత్రి అయినప్పటికీ రాయలసీమ ప్రాంతంలో పారుతూ ఉన్న తుంగభద్ర, కృష్ణా నదులపై ఒక ప్రాజెక్టును కూడా నిర్మించకుండా రాయలసీమ ప్రాంతం ఎడారి కావడానికి ప్రధాన కారకుడుగా చరిత్రకు ఎక్కాడు,,,రాయలసీమ ప్రాంతంలో గతంలో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి గారు పోతిరెడ్డి పాడు సామర్థ్యము పెంచే ప్రయత్నం చేసినప్పుడు చంద్రబాబు నాయుడు గారు వ్యతిరేకంగా పోరాటం చేసారు,,,గతంలో 69జీ ఓ రద్దు




చేసినప్పుడు కూడా వ్యతిరేకంగా పోరాటం చేసి రాయలసీమ ప్రాంతానికి తీరని ద్రోహము చేసారు,,,గోదావరినది వరద నీటిని రాయలసీమ ప్రాంతానికి తరలించడానికి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి గారు చేపట్టిన "దుమ్ముగూడెం టెయిల్ పాండ్" ప్రాజెక్టును చంద్రబాబు నాయుడు గారు విభజన చట్టంలో సవరణ చేసి మన రాయలసీమ ప్రాంతానికి న్యాయము చేయకుండ 2014లో ద్రోహము చేయడం జరిగింది,,కాబట్టి గ్రేటర్ రాయలసీమ ప్రాంతంలో ఉన్న ప్రతి రాయలసీమ బిడ్డా రాజకీయాలకు అతీతంగా ఏ రాజకీయ పార్టీలు చేసిన ఇలాంటి నిరసన కార్యక్రమాలకు మద్దతుగా నిలవాలని రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పి రెడ్డి నాగార్జున రెడ్డి గారు సవినయంగా మన రాయలసీమ ప్రాంతంలో ఉన్న ప్రజలను కూడా కోరుతూ ఉన్నారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

ప్రజాభూమి



గురువారం 4, ఫిబ్రవరి 2026

# రాజమహేంద్రం సమీపంలో జనారణ్యంలోకి పెద్దపులి.. ఆందోళనలో ప్రజలు



ప్రజాభూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం కొన్ని రోజుల నుండి ఉమ్మడి పశ్చిమ తూర్పు గోదావరి జిల్లాలో పెద్దపులి సంచరించడంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పలుచోట్ల పశువులపై దాడి చేసి ఆవులను గేదులను చంపేయడం జరిగింది. ఇప్పటి వరకు పాద ముద్రలను చూసిన అధికారులు ప్రజలు మంగళవారం రాత్రి పెద్దపులి రాజమహేంద్రవరం సమీపానికి రావడం కెమెరాల్లో చిక్కడంతో ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు .పెద్దపులి రాజమహేంద్రవరం సమీపంలోకి ప్రవేశించడంతో రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందులు దుర్గేష్ అటవీ శాఖ అధికారులను వివరాలడిగి తెలుసుకున్నారు. ప్రజలను అనుక్షణం అప్రమత్తం చేయాలని అలాగే పులిని బంధించడానికి అవసరమైన అన్ని చర్యలు తక్షణం తీసుకోవాలని ఫోన్లో రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందులు దుర్గేష్ అధికారులను ఆదేశించారు.

# నాటుసారా తయారీ వృత్తి నుండి బయటకు వచ్చిన వారికి 'మార్పు' కార్యక్రమం ద్వారా ప్రత్యామ్నాయ ఉపాధి



- ప్రత్యామ్నాయ ఉపాధి పొందిన వారు మళ్ళీ నాటుసారా తయారీకి వెళ్లకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి
- లబ్దిదారులకు రుణాలు అందించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), సొంగా రోషన్ కుమార్ లు
- నవోదయం-2లో మార్పు కార్యక్రమంపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి

ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

జిల్లాలో నాటుసారా తయారీ నుండి బయటకు వచ్చిన కుటుంబాలకు 'మార్పు' కార్యక్రమం ద్వారా నవోదయం-2 కి 'మార్పు' కార్యక్రమం ద్వారా ప్రత్యామ్నాయ ఉపాధితో జిల్లా యంత్రాంగం అందించిన గౌరవప్రదమైన జీవితంను సద్వినియోగం చేసుకునేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో బుధవారం నవోదయం-2 లో 'మార్పు' కార్యక్రమం ద్వారా ప్రత్యామ్నాయ ఉపాధి కార్యక్రమాల అమలుపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా రూపొందించేందుకు నాటుసారా తయారీదారులను ఆ వృత్తి నుండి బయటకు తీసుకువచ్చి వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించామన్నారు. "మార్పు" మొదటి దశలో 40 కుటుంబాలకు 31. 40 లక్షల రూపాయలు అందించామని, రెండవ విడతలో 26 కుటుంబాలకు 19 లక్షల రూపాయలు అందించి, కిరాణా, కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకం వంటి యూనిట్లు ఏర్పాటుచేయించి వారికి ఆర్థిక భద్రత కల్పించి, వారి కాళ్లపై వారు నిలబడే విధంగా పునరావాస చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలు, చేయూతతో జిల్లాలో ఎక్కడా కూడా అక్రమ మద్యం, నాటు సారా తయారీదార్లు వాటి జోలికి వెళ్లకుండా గౌరప్రదమైన జీవితం సాగిస్తున్నారన్నారు. సమస్య మూల కారణాన్ని తొలగించేందుకు, సమస్య మళ్ళీ తలెత్తకుండా ఉండేలా జిల్లా యంత్రాంగం తీసుకుని చర్యలతో సత్ఫలితాలను సాధించామని కలెక్టర్ చెప్పారు. నాటుసారా తయారీ నుండి బయటకు వచ్చిన కుటుంబాలు మళ్లీ నాటుసారా తయారీ చేపడితే వారి రుణాలను రద్దు చేయడంతోపాటు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు నిలిపివేస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రత్యామ్నాయ ఉపాధి పొందిన కుటుంబాలతో తాము మళ్ళీ నాటుసారా తయారీ చేపట్టబోమని, ప్రభుత్వం అందించిన సహకారంతో గౌరవప్రదంగా జీవిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా నాటుసారా తయారీ మానివేసి, ప్రత్యామ్నాయ ఉపాధి పొందేందుకు అంగీకరించిన 26 కుటుంబాలకు 19 లక్షల రూపాయలు రుణాలను జిల్లా కె. వెట్రిసెల్వి, ఏలూరు, చింతలపూడి ఎమ్మెల్యే లు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), సొంగా రోషన్ కుమార్లు అందించారు. కార్యక్రమంలో ఎక్సయిజ్ శాఖ డిప్యూటీ సూపరింటెండెంట్ బి. శ్రీలత, అసిస్టెంట్ కమిషనర్ ప్రభు కుమార్, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ ఆవులయ్య, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి, ప్రభృతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యామ్నాయ ఉపాధి పొందిన వారు తాము పొందిన రుణాలతో ఏర్పాటుచేసుకున్న యూనిట్లు ద్వారా అభివృద్ధి సాధించిన వివరాలు , తమ పిల్లలకు విద్య, గౌరవప్రదమైన జీవితం గురించి తెలియజేసారు.

# సత్రంపాడు ఆదిత్యలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంపై అవగాహన కార్యక్రమం




ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా సత్రంపాడు లోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో క్యాన్సర్పై అవగాహన కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ వంగా వెంకటేశ్వర రావు ప్రారంభించారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజ్, హాస్పిటల్ వైద్యులు సహకారంతో నిర్వహించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి కారణాలు, ప్రారంభ లక్షణాలు, నివారణ మార్గాలు సమయానికి చేయించుకోవాలని సూచించారు.పరీక్షల గురించి విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. పొగాకు వినియోగం, మద్యపానం వంటి చెడు అలవాట్లు క్యాన్సర్కు ప్రధాన కారణాలని పేర్కొంటూ ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, నియమిత వ్యాయామం చేయడం ద్వారా ఈ వ్యాధి ప్రమాదాన్ని తగ్గించవచ్చని సూచించారు .విద్యార్థులు వైద్యులను సలహాలు సూచనలు అడిగి సందేహాలను నివృత్తి చేసుకున్నారు .ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు యువతలో ఆరోగ్యం పై జాగ్రత్తలు పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని కళాశాల యాజమాన్యం వెల్లడించింది.

# మన నీరు- మన భవిష్యత్తు



ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

అమరావతిలో జరిగే "మన నీరు – మన భవిష్యత్తు" గురువారం జరిగే కార్యక్రమానికి ఆగిరిపల్లి మండలం లోని సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు తప్పని సరిగా హాజరుకావాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొననుండగా, రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారథి ఆధ్వర్యంలో ఆగిరిపల్లి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం సమీపంలో ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి ఉదయం 9 గంటలలోపు చేరుకోవాలని ఆగిరిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నక్కనబోయిన వేణు సూచించారు.

# ప్రజాసేవలో లాయర్ గంగారావు.. సొంత ఖర్చుతో రహదారి మరమ్మతులు






ప్రజాభూమి ప్రతినిధి – వేలేరుపాడు

అనునిత్యం ఎన్నో గ్రామాల ప్రజలు తిరిగే రహదారికి మరమ్మతులు రావడంతో ఎప్పుడు ఎవరికి ప్రమాదం జరుగుతుందో అని ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని తిరుగుతున్న సమయంలో ఏ అధికారికి చెప్పిన కనీసం స్పందించిన పాపాన పోలేదు. ఇది మండలంలోని భూదేవి పేట నుంచి కోయిదా వెళ్లే ప్రధాన రహదారి మధ్య మేళ్ల వాగుపై ఏనాడో నిర్మించిన కాజువే పూర్తిస్థాయిలో ధ్వంసమై అందులోని ఇనుప రాడ్డులు పైకి లేచి వాహన దారులకు ప్రాణాంతకంగా మారాయి. దీనితో ఎప్పుడు ఎవరికి ప్రాణాపాయం జరగనుందోనని అటుగా తిరిగే ఎంతోమంది భయాందోళనలు వ్యక్తం చేయడం జరుగుతూ వస్తుంది. ఇదే విషయంపై పలుమార్లు సంబంధిత శాఖ అధికారులకు మండల అధికారులకు తెలిపినప్పటికీ ఫలితం శూన్యంగా మారడంతో, ప్రజల గోడు తెలుసుకున్న వేలేరుపాడుకు చెందిన బడిగంటల గంగారావు అనే లాయర్ తన సొంత ఖర్చులతో ఎన్నో గ్రామాల ప్రజలకు ప్రాణభయంగా మారిన కాజువే మరమ్మత్తుల పనులకు పూనుకున్నాడు. తానే దగ్గర ఉండి మరి రహదారి మరమ్మతులను చేపించి మండల ప్రజల మన్నలను పొందడం జరిగింది.

# చిన్నతనం నుంచే జీవిత లక్ష్యాలను ఎంపిక చేసుకోవాలి

## దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

హైదరాబాద్లోని ప్రఖ్యాత రవీంద్ర భారతి ఆడిటోరియంలో సుచీర్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన సర్ సివి రామన్ టాలెంట్ టెస్ట్ విజేతల బహుమతి ప్రధాన కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన అనంతరం విజేతలకు మెమెంటోలను ప్రధానం చేశారు అనంతరం విజేతలను ఉద్దేశించి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రసంగించారు. సర్ సివి రామన్ టాలెంట్ టెస్ట్ నిర్వహించి దాదాపు 300 మందిని ఎంపిక చేసి అభినందించడం సుచీర్ ఇండియా ఫౌండేషన్ చేస్తున్న మంచి కార్యక్రమంగా, జీవితంలో నిర్దిష్ట లక్ష్యసాధనతో ప్రతి ఒక్కరు కూడా ముందుకు సాగాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఫౌండే షన్ నిర్వాహకులతో పాటు ప్రముఖ సినీ నటులు శ్రీకాంత్, శివాజీ రాజా పాల్గొన్నారు

# ఏలూరు జిల్లాలో జర్నలిస్టులకు తొలి విడతగా అక్రిడిటేషన్ల జారీకి ఆమోదం

- పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది
- జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లాలో దరఖాస్తు చేసుకున్న పాత్రికేయులతో అర్హులైన ప్రతీ ఒక్కరికీ అక్రిడిటేషన్ మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్లో బుధవారం జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వ జీవో నం 84 నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంకనూ అర్హత ఉన్న పాత్రికేయులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారికి మరియు వివిధ కారణాలతో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి తదుపరి రెండవ సమావేశంలో అక్రిడిటేషన్లు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే ఆమోదం తెలిపిన అప్లికేషన్లు మంజూరు ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ముఖ్యంగా పాత్రికేయులు సమాజానికి ప్రభుత్వానికి వారిదిగా ఉంటూ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరువుగా తీసుకెళ్లే విధంగా సమాచార శాఖతో పాటు పాత్రికేయులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు వివిధ సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించగా, పరిశీలించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు బి.కె. కిషోర్, కె. శంకరరావు, వి. విద్యాసాగర్, ఎం. శ్రీనివాసరావు, డి. వెంకటరమణ, ఎస్. శాంతకుమార్, ఎన్ . ఈశ్వర్, కె.ఎన్ .వి. శివసాగర్, జి. రఘురామ్, ఎస్. సంజయ్కుమార్, ఎం. పగడం కళ్యాణ్, ఐ. వి.వి. ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. అమృతం, కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ జి. సత్యనారాయణ, పోలీసు అధికారి కె. కేశవరావు, ప్రభృతులు పాల్గొన్నారు.

# అనుమానాస్పదంగా నిలిపి ఉన్న వాహనాన్ని గుర్తించిన వాహనదారునికి అప్పగించిన పోలీసులు




ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఆదేశాల మేరకు, ఏలూరు జిల్లా లో ఏర్పాటు చేసిన ప్రత్యేక బీట్ పర్యటన లో భాగంగా, ఏలూరు 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఏ.ఎస్.ఐ బందారు ఏసు, కానిస్టేబుల్ ఎస్. మణికంఠ బీట్ అనుమానాస్పదంగా ఉన్న ద్విచక్ర వాహనాన్ని గుర్తించారు. మూడు రోజులుగా సీ.ఎం.ఆర్ షాపింగ్ మాల్ సమీపంలో ఏపీ 39 ఈఎఫ్ 1436 నెంబర్ గల హోండా యాక్టివా వాహనం అనుమానాస్పదంగా నిలిపి ఉన్న విషయాన్ని, వాహనం రిజిస్ట్రేషన్ నెంబర్ ఆధారంగా యజమాని వివరాలను సేకరించి, తాపీ మేస్త్రి కాలనీ, ఏలూరు కు చెందిన కనకం శ్రీనివాసరావుని సంప్రదించి విచారణ నిర్వహించారు. విచారణలో ఏలూరు జాతర జరుగుతున్న నేపథ్యంలో తన ఇంటికి బంధువులు అధికంగా వచ్చిన కారణంగా, ఇంట్లో ఉండవలసిన యాక్టివా వాహనాన్ని బంధువుల్లో ఎవరో ఒక్కరు తీసుకెళ్లి ఉండవచ్చని తాను అనుకుంటున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం పోలీస్ సిబ్బంది సదరు వాహనాన్ని ఏలూరు 3 టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర రావు యొక్క ఆదేశాలపై సదరు వాహన యజమానికి సురక్షితంగా అప్పగించారు. ఈ సందర్భంగా తన వాహనాన్ని గుర్తించి తిరిగి అప్పగించిన పోలీస్ అధికారులకు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియ చేసినారు.

# కంద్రికగూడెం రోడ్డుకు నిధులు కేటాయించాలని కలెక్టర్ని కోరిన చింతలపూడి ఎమ్మెల్యే




ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

కంద్రికగూడెం రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ బుధవారం కలెక్టర్ వెట్రిస్విల్కి విజ్ఞప్తి చేశారు. చాలా కాలంగా చింతలపూడి లోని గిరిజన గ్రామ మైన కంద్రికగూడెం ప్రజలు ఈ రహదారి నిర్మాణం కోసం ఎదురు చూస్తున్నారని పూర్తిగా తిన్న ఈ రహదారి కి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు చేసి ప్రజలకు సౌకర్యం చేకూర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిధులు మంజూరు కు సంబంధించి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం



ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి విద్యుత్ ఉపకేంద్రంలో జరుగుతున్న మరమ్మతుల పనుల కారణంగా బుధవారం ఆగిరిపల్లి, చిన్న ఆగిరిపల్లి, తోటపల్లి, సర్నాల, గొల్లగూడెం గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు కరెంటు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఉపకేంద్ర అధికారి పీ. మస్తాన్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా మరమ్మతుల పనులు సుమారు నాలుగు గంటల పాటు కొనసాగనున్నందున ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానంకు పార్కింగ్ సమస్య





ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లాలో పంచరామ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవ స్థానంకు పార్కింగ్ సమస్య పట్టుకుంది. ఎంతమంది అధికారులు వచ్చిన ఈ సమస్యను పరిష్కరించడంలో విఫలమవుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దేవస్థానంకు వెళ్లి ద్విచక్ర వాహనం కాని, కనీసం సైకిల్ కూడా పెట్టుకునే పరిస్థితి లేక భక్తులు గగ్గోలు పెడుతున్నారు. సైకిల్ పెట్టుకుందాం అన్న, మోటర్ సైకిల్ పెట్టుకుందాం అన్న గుడి వద్ద చిల్లర వ్యాపారులు బండ్లు అడ్డంగా పెట్టుకుని వెళ్ళనీయలేని దుస్థితి నెలకొంది.

**దేవస్థానం వద్ద చిల్లర వ్యాపారులను తరలించడంలో అధికారుల వైఫల్యం:**

శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం వద్ద భక్తులు వాహనాలు పెట్టుకునేందుకు వీలు లేకుండా చిల్లర వర్తకుల సరుకుతో కూడిన తినుబండార బండ్లు అడ్డుగా పెట్టడంతో ఆ బండ్లను తీయమనలేక భక్తులు లోలోపల మదనపడుతూ అధికారులు వైఫల్యం వేలెత్తి చూపుతూ విమర్శిస్తున్నట్లు తెలిసింది. ఈ గుడికి వచ్చిన ఈ తిప్పలు తప్పవు ఏమో అనుకుని ఎక్కడో ఉత్తరం వైపున చివర్న వాహనాలు పెట్టుకుని మళ్ళీ ఎదరకు వచ్చి గుడికి రావాల్సి వస్తుందని భక్తులు విమర్శిస్తున్నారు. అధికారులకు, చిల్లర వ్యాపారులంటే మోహమోటం దేనికని ప్రశ్నిస్తున్నారు. మోహమో టం ఉండడం వల్లే ఇలా వారిని నియంత్రణ చేయలేక పోతున్నారు ఏమో అని మరి కొందరు ఆరోపిస్తున్నారు. గుడికి వచ్చి విరాళాల రూ పంలో ఆదాయం కల్పించే భక్తులకు ప్రాధాన్యత ఇవ్వా లా లేక చిల్లర వర్తకులకు ప్రాధాన్యత ఇవ్వాలా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. భక్తులకు ప్రాధాన్యత ఇచ్చే వారైతే భక్తుల వాహనాలు చివరకు పంపరని ఈ వర్తకుల్ని ఆ చివరకు పంపేలా చేసేవారిని అందరూ భక్తులు వ్యాఖ్యానిస్తున్నారు. దేవ స్థానంకు ఉత్తరం వైపున మెయిన్ రోడ్ లో ఈ పరిస్థితి అయితే దేవస్థానం తూర్పు వైపున ఇరుకు సందులో కూడా ఇదే పరిస్థితి. సైకిళ్లు, ద్విచక్ర వాహనాలు పెట్టు కునేందుకు వీల్లేకుండా చిన్నచిన్న దుకాణాలను పెట్టు కోవడానికి వీలు కల్పించడం వల్ల వాహందారులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది చాలదన్నట్లు బిక్ష గాళ్ళు అడ్డు ఒకటి.

**పరిష్కరించడంలో విఫలమైన అధికారులు**

**చిల్లర వర్తకులు,దుకాణాలు మెయిన్ రోడ్డు బిగ్సి ఎదురు గా దాటి రాకూడదు:**

శ్రీ క్షీరారామలింగేశ్వర స్వామి దేవస్థానం వద్ద ప్రస్తుతం ఉన్న పార్కింగ్ సమస్యను పరిష్కరించాలంటే తూర్పు వైపున చిన్న సందులో దేవస్థానం గోడ పక్కన చిన్న దుకాణాలను, అలాగే ఉత్తర వైపు మెయిన్ రోడ్ లో దేవస్థానం పక్కనే ఉన్న బండ్ల, పెట్టెలు, తట్టల వ్యాపారులు అందర్నీ కూడా బిగ్ సి షాపు ఎదురుగా తరలించాలని, తూర్పు వైపున దేవస్థానం ప్రహరీ గోడ పక్కన ఏమీ లేకుండా ఖాళీ చేయించాలని పలువురు భక్తులు సూచిస్తున్నారు. అధికారులు ఈ విధంగా చేసి భక్తులు పట్ల తమ శతశుద్ధిని నిరూపించుకోవాలని కోరుతున్నారు.

ప్రజాభూమి

జనరల్ 14

గురువారం 5, ఫిబ్రవరి 2026

## ధర్మవరం గ్రామం లో వైసీపీ నాయకుడు మురళిరాజు పర్యటన

-గంపల చంటి కుటుంబాన్ని పరామర్శించిన మురళిరాజు



ప్రజాభూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామం లో గంపల చంద్రరావు కుమారుడు చంటి ఇటీవల కాలంలో మరణించారు.ఆయన కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చంటికి పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్ధించి వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకుడు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన ముదునూరి మురళీకృష్ణం రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు ,జువ్వల దొరబాబు కాపరపు బుజ్జిబాబు ,జెడ్డా శీను ,అంబటి గణేష్ ,అంబటి సత్తిబాబు మారెళ్ళ అప్పనబాబు గంపల వారి కుటుంబ సభ్యులు ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం ఈవోగా జె. వెంకటరావు

ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ



సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఈవోగా సీనియర్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ జె. వెంకటరావును ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం కాకినాడ జిల్లా రెవెన్యూ ఆఫీసర్‌గా ఉన్న ఆయన సేవలను రెవెన్యూ (ఎండోమెంట్స్) శాఖకు అప్పగిస్తూ, తొలుత ఒక సంవత్సరం కాలానికి ఈ బాధ్యతలు అప్పగించింది.అదే సమయంలో అనంతపురం జిల్లా కేఆర్ఆర్‌సీలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న డి. తిప్పే నాయక్ ను కాకినాడ జిల్లా రెవెన్యూ ఆఫీసర్ (డీఆర్ఓ)గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## సైనిక్ వెల్ఫేర్ నిధికి మెప్మా స్వయం సహాయక సంఘాల రూ.5.85 లక్షల విరాళం



ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి జిల్లా సైనిక్ వెల్ఫేర్ నిధికి జిల్లాలోని 2 మునిసిపాలిటీలు, 1 నగర పాలక సంస్థ పరిధిలోని మెప్మా స్వయం సహాయక సంఘాల మహిళలు తమ వంతు సహకారంగా రూ.5,85,288 విరాళాన్ని కలెక్టర్ కీర్తి చేకూరి వారి చేతుల మీదుగా సైనిక్ వెల్ఫేర్ అధికారులకు అందజేశారు. మెప్మా పట్టణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రతి ఒక్కరూ రూ.10 చొప్పున స్వచ్ఛందంగా విరాళం అందించి దేశ రక్షణ కోసం విధులు నిర్వహిస్తున్న సైనికుల సంక్షేమానికి తమ మద్దతు తెలియజేయడం అభినందనీయమని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు.దేశ రక్షణ కోసం సేవలందిస్తున్న సైనికుల సంక్షేమం మనందరి మీద ఉన్న గురుతరమైన బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సైనిక్ వెల్ఫేర్ నిధికి విశేష సహకారం అందించిన మెప్మా పిడి టి. కనక రాజు, మెప్మా జిల్లా సమాఖ్య సభ్యులు, సిబ్బంది మరియు స్వయం సహాయక సంఘాల మహిళలను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.బుధవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్‌లో మెప్మా పిడి టి. కనక రాజు, స్వయం సహాయక సంఘాల మహిళలు ఫ్లాగ్ డే కాంట్రిబ్యూషన్ చెక్‌ను గౌరవ కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమములో మెప్మా, ప్రాజెక్ట్ డైరెక్టర్ టి కనకరాజు, జిల్లా సమాఖ్య ప్రెసిడెంట్ యస్. బాల సరస్వతి మరియు సభ్యులు, జిల్లా సిబ్బంది పి. శ్రీ దేవి, యమ్.ఇ ఫణి కుమార్, ఎస్ హెచ్ జీ మహిళలుఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## "స్వయం" పేరుతో డ్వాక్రా ఉత్పత్తులకు బ్రాండింగ్

జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లను ఆకట్టుకునేలా బ్రాండింగ్

సెర్ప్, మెప్మాపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

డ్వాక్రా ఉత్పత్తులకు బ్రాండింగ్ కోసం "స్వయం" అనే పేరును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఖరారు చేశారు. డ్వాక్రా మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పించే అంశంపై బుధవారం సీఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్షించారు. బ్రాండింగ్ కల్పించే ప్రక్రియలో భాగంగా అధికారులు ప్రతిపాదించిన వివిధ పేర్లు.. లోగోలను సీఎం పరిశీలించారు. అధికారులు ప్రతిపాదించిన రెండు లోగోలను పరిశీలించిన సీఎం... లోగో ఖరారుపై డ్వాక్రా సంఘాల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశించారు. మెజార్టీ అభిప్రాయం మేరకు లోగో ఖరారుపై నిర్ణయం తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."డ్వాక్రా మహిళలు అద్భుతమైన ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. వారికి మంచి మార్కెటింగ్ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. స్థానికంగా ఉండే మార్కెట్లే కాకుండా.. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లను కూడా ఆకర్షించేలా.. మహిళా ఉత్పత్తులకు డిమాండ్ పెరగాలంటే అదే స్థాయిలో బ్రాండింగ్ ఆకర్షణీయంగా ఉండాలి. బ్రాండ్ పేరు, లోగో ఆకట్టుకునేలా ఉండాలి. బ్రాండ్ పేరు, లోగోతోనే కాన్సెప్ట్ అందరికీ అర్థమయ్యేలా ఉండాలి. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఉత్పత్తులను తెస్తున్నారు కాబట్టి... స్వయం అనే పేరు బాగుంటుంది. అదే తరహాలో లోగో డిజైన్ కూడా ఉండాలి."అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సెర్ప్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## స్క్రీనింగ్ ద్వారా క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తించవచ్చు

ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం



క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే చికిత్స మరింత సులభమవడమే కాక రోగికి త్వరగా స్వస్థత చేకూరుతుందని ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. శారద పేర్కొన్నారు. స్క్రీనింగ్ పరీక్షల ద్వారా క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తించే అవకాశం ఉందని, దీనివల్ల మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆమె తెలిపారు.బుధవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాల, రాజమహేంద్రవరం లో వైద్య విద్యార్థులు నిర్వహించిన క్యాన్సర్ అవగాహన ర్యాలీని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. శారద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలని, దీనికోసం ప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేస్తోందని తెలిపారు. క్యాన్సర్‌కు సంబంధించి ఉచిత పరీక్షలు, చికిత్స, మందులు అందుబాటులో ఉన్నాయని, జీజీహెచ్ రాజమహేంద్రవరం లో 222 నంబర్ ప్రత్యేక ఓపీ విభాగం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రజలు ఈ సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు.కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా. బి. శ్రీనివాస్ నాయక్, మాట్లాడుతూ అవగాహన లోపం మరియు ముందస్తు పరీక్షలు చేయించుకోకపోవడమే క్యాన్సర్ మరణాలకు ప్రధాన కారణమని తెలిపారు. ముఖ్యంగా 30 సంవత్సరాలు పైబడిన మహిళలు తప్పనిసరిగా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఎంత త్వరగా లక్షణాలను గుర్తిస్తే అంత త్వరగా నయం చేసుకోవచ్చని, ప్రస్తుతం క్యాన్సర్‌కు సంబంధించిన పరీక్షలు, చికిత్సలు పూర్తిగా ఉచితంగా అందుతున్నాయని తెలిపారు. మంచి పోషకాహారం తీసుకోవడం, ప్రతి రోజూ వ్యాయామం చేయడం, ప్రశాంత జీవితం గడపడం ద్వారా క్యాన్సర్‌ను నివారించే అవకాశం ఉందని హితవు పలికారు. సమాజంలో ఎక్కువ కేసులను గుర్తించేందుకు విస్తృతంగా స్క్రీనింగ్ పరీక్షలు జరగాలని డా. ప్రశాంత్ కుమార్, నోడల్ ఆఫీసర్ పేర్కొన్నారు. స్క్రీనింగ్, గుర్తింపు, చికిత్సకు ముందు తీసుకోవాల్సిన చర్యలు, రోగులకు మానసికంగా ధైర్యం చెప్పే విధానాలను వివరించారు.ఈ క్యాన్సర్ అవగాహన ర్యాలీలో డా. వి.వి. దుర్గాప్రసాద్, అసోసియేట్ ప్రొఫెసర్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగం బోధన, బోధనేతర సిబ్బంది, అలాగే ప్రభుత్వ వైద్య కళాశాల ఇతర విభాగాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని క్యాన్సర్‌పై పోరాడేందుకు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైద్య విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నన్నయ పూర్వ రిజిస్ట్రార్ బట్టు గంగారావు మృతికి సంతాపం

ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం




కోవిడ్ కాలంలో ఆదికవి నన్నయ యూనివర్సిటీకి రిజిస్ట్రార్ గా సేవలందించిన ఆచార్య బట్టు గంగారావు మృతికి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అధికారులు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. బుధవారం యూనివర్సిటీ సెమినార్ హాల్లో నిర్వహించిన సంతాప కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి స్వామి మరియు విశ్వవిద్యాలయ సిబ్బంది బట్టు గంగారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య కె.వి స్వామి మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా, ఆంధ్ర యూనివర్సిటీ ఫార్మసీ ప్రొఫెసర్ గా బట్టు గంగారావు విశేష సేవలు అందించారని ఆయన ఆకస్మిక మృతి దిగ్భ్రాంతికి గురి చేసిందని సంతాపాన్ని తెలిపారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ గా2020 నుండి 2021 వరకు సేవలందించారని, ఆ సమయంలో కోవిడ్ పరిస్థితులను అధిగమించడం, తాడేపల్లిగూడెం క్యాంపస్ లో ఫార్మసీ కోర్సు అభివృద్ధి చేయడం జరిగింది అన్నారు. సుమారు మూడు దశాబ్దాలకు పైగా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అధ్యాపకునిగా విశేష సేవలు అందించారని స్మరించుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ఆదరణ కలిగే విధంగా భగవంతుని ప్రార్థించాలన్నారు. విసి ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ బట్టు గంగారావు మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. విశ్వవిద్యాలయ అధికారులు అధ్యాపకులు ఆధ్యాపకేతర సిబ్బంది ఆచార్య భట్టు గంగారావు తో ఉన్న పరిచయాన్ని గుర్తు చేసుకుంటూ తమ అభిప్రాయాలను పంచుకొని సంతాపాన్ని తెలియజేశారు. అందరూ రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపాన్ని ప్రకటించారు.

## నేతన్నల హామీలు నెరవేర్చుతున్నాం

-రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

చేనేతలకు గౌరవప్రదమైన జీవనం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. చేనేత రంగ అభివృద్ధికి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని స్పష్టంచేశారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను బుధవారం ఏపీ పద్మశాలీ సంఘం, చేనేత సంఘ ప్రతినిధులు వేర్వేరుగా మర్యాద పూర్వకంగా కలిశారు. మగ్గం నేతన్నలకు 200 యూనిట్లు, మరమగ్గం నేతన్నలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందజేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడంపై వారు హర్షం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ కు, మంత్రి సవితకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితను దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, టీడీపీ ప్రభుత్వాల పాలనలోనే చేనేతకు స్వర్ణయుగమన్నారు. ఆనాడు ఎన్టీఆర్... నేతన్నలకు అండగా నిలిచారన్నర్లు. నేడు సీఎం చంద్రబాబునాయుడు చేనేత రంగ అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు నిర్వహించిన యువగళం పాదయాత్రలో నేతన్నల కష్టాలను మంత్రి నారా లోకేశ్ ప్రత్యక్షంగా చూశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, చేనేతలకు మేలు చేసేలా నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, ఎన్నికల హామీలను నెరవేర్చుతున్నారన్నారు. నేతన్నలకు 50 ఏళ్లకే రూ.4 వేల పెన్షన్ అందజేస్తున్నామన్నారు. నూలు కొనుగోలుపై 15 శాతం రాయితీ అందజేస్తున్నామన్నారు. జనవరిలో చేనేత సహకార సంఘాలకు రూ.7 కోట్ల బకాయిలు అందజేశామని, రూ.1.67 కోట్ల త్రిఫ్ట్ నిధులు ఆయా బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని మంత్రి తెలిపారు. నేతన్నలకు ఉచిత విద్యుత్ అందజేయాలని నిర్ణయించామన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఈ పథకం అమల్లోకి రానుందన్నారు. మగ్గం నేతన్నలకు 200 యూనిట్లు, మరమగ్గం నేతన్నలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందజేయనున్నామన్నారు. ఈ పథకం వల్ల 1,03,454 కుటుంబాల్లో నాలుగు లక్షల మందికి లబ్ధి చేకూరనుందన్నారు.రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ సహకాయంలో టెక్స్ టైల్స్ పార్కులు, మెగా క్లస్లర్లు, క్లస్టర్ల నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవ నం కల్పించడమే కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబునాయుడు ప్రధాన లక్ష్యమన్నారు. అంతకుముందు ఏపీ పద్మశాలీ సంఘ ప్రతినిధులు మంత్రి సవితను కలిసి, పలు సమస్యల పరిష్కారానికి వినతిపత్రం అందజేశారు.

## రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధిపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తో మంత్రి కందుల దుర్గేష్ సమీక్ష

- పర్యాటక రంగ బ్రాండింగ్, మార్కెటింగ్ కోసం రూ. 150 కోట్ల ప్రతిపాదన
- విశాఖ, తిరుపతిలను అంతర్జాతీయ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం.. అన్ని జిల్లాల్లో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నదే తమ ధ్యేయమని మంత్రి దుర్గేష్ వెల్లడి



ప్రజా భూమి ప్రతినిధి-అమరావతి

2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, పర్యాటక రంగ అభివృద్ధి, నిధుల కేటాయింపులపై వెలగపూడి సెక్రటేరియట్‌లో కీలక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాఖాధిపతులు భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని పరుగులు పెట్టించేందుకు అవసరమైన నిధులపై ఈ సమావేశంలో చర్చించారు. రాష్ట్ర పర్యాటక రంగానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బ్రాండింగ్, మార్కెటింగ్ కల్పించడంతో పాటు వివిధ పర్యాటక ఉత్సవాల నిర్వహణకు రూ. 150 కోట్లు కేటాయించాలని మంత్రి దుర్గేష్ ఆర్థిక మంత్రిని కోరారు. విశాఖపట్నం, తిరుపతి నగరాలను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక తోడ్పాటు అందించాలని చర్చించారు. అదే విధంగా అన్ని జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. ఇందుకు ఆర్థిక సహకారం కావాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రసాద్ , స్వదేశీ దర్శన్ 2.0, సీబీడీడీ, శాస్కి మరియు 'పూర్వోదయ' పథకాల ద్వారా వచ్చే నిధులను సమర్థవంతంగా వినియోగించుకుని, కనెక్టివిటీని మెరుగుపరచాలని నిర్ణయించామన్నారు. వివిధ వేదికలపై పర్యాటక రంగానికి మరింత ప్రాచుర్యం కల్పించేందుకు అవసరమైన నిధులు కేటాయించి అనంతరం త్వరితగతిన విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా 2014-19 కాలానికి సంబంధించిన పాత బకాయిల చెల్లింపులపై కూడా సానుకూలంగా చర్చించి, తగు నిర్ణయం తీసుకుంటామని ఆర్థిక మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన పర్యాటక ఉత్సవాల అంశం చర్చకు వచ్చింది.ఈ సమీక్షా సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, సెక్రటరీ రోనాల్డ్ రాస్, పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అంతకుముందు పర్యాటక శాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమైన మంత్రి దుర్గేష్.. ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులను పూర్తి చేయాలని, పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పీపీపీ విధానంలో సాగుతున్న ప్రాజెక్టులు, కొత్తగా చేపట్టాల్సిన క్యాపిటల్ వర్క్స్, పార్కుల అభివృద్ధి మరియు పర్యాటకుల భద్రతపై అధికారులకు మంత్రి కందుల దుర్గేష్ దిశానిర్దేశం చేశారు. తూర్పు భారతదేశంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు , పర్యాటకం, సంస్కృతిని ప్రోత్సహించేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ కు సంబంధించిన పర్యాటక ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. పూర్వోదయ క్రింద పర్యాటక సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేయడం, కనెక్టివిటీని మెరుగుపరచడం మరియు పర్యాటక సంబంధిత కార్యకలాపాల ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థలను పెంచడం, పర్యాటకాభివృద్ధి చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు ఈ సందర్భంగా అధికారులు వివరించారు.

## కాకినాడలో క్రీడల అభివృద్ధికి కేంద్ర సహకారం

### కాకినాడలో క్రీడల అభివృద్ధికి కేంద్ర సహకారం

ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

క్రీడల అభివృద్ధికి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తున్నారని షాప్ చైర్మన్ రవి నాయుడు అన్నారు. బుధవారం కాకినాడకు విచ్చేసిన ఆయన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కాకినాడ పార్లమెంట్ పరిధిలోని కాకినాడ డీఎస్సీ మైదానం, జేఎన్టీయూ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కాకినాడకు రావడం జరిగిందని షాప్ చైర్మన్ అనిముని రవి నాయుడు తెలిపారు.ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయాన్ని కూడా సందర్శించడం జరిగిందన్నారు.క్రీడల అభివృద్ధికి ఎంపీ సానా సతీష్ బాబు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తున్నారని ఆయన ప్రశంసించారు. ఒక్క క్రికెట్‌కే పరిమితం కాకుండా, అనేక ఇతర క్రీడా కార్యక్రమాలు, స్పోర్ట్స్ యాక్టివిటీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులు రాబట్టడంలో ఎంపీ గారు కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు.కాకినాడపై ప్రత్యేక దృష్టి సారించి, క్రీడల మౌలిక వసతులు మరింత మెరుగుపడేలా స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిల్డింగ్‌కు సంబంధించి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని రవి నాయుడు పేర్కొన్నారు. అలాగే ఎంపీ కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన వ్యవస్థ తనను ఎంతో ఆకట్టుకుందని తెలిపారు. గ్రీవెన్స్ పరిష్కారం, కార్యకర్తలతో అనుసంధానం, పేద ప్రజల సమస్యలకు గౌరవంగా స్పందించే విధానం, వచ్చిన ప్రతి సమస్యను ట్రాక్ చేస్తూ పరిష్కార దిశగా ముందుకు తీసుకెళ్లే విధానం చాలా అద్భుతంగా ఉందన్నారు.



ఎన్నో కార్యాలయాలు చూసినప్పటికీ, ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కారానికి నిజమైన మోడల్‌గా ఉందని అభిప్రాయపడ్డారు.ఇలాంటి నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్న రవి నాయుడు, కాకినాడ అభివృద్ధికి, ముఖ్యంగా క్రీడల రంగంలో విశేషంగా కృషి చేస్తున్న రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయం ఇన్చార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి ఘనంగా సత్కరించి జ్ఞాపకం అందజేశారు. కార్యాలయం సిబ్బందిని శాప్ చైర్మన్ రవి నాయుడుకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ యు సి సి సభ్యులు ముత్యాల అనిల్ కుమార్ ,న్యూటన్ ఆనంద్, సిరియాల కొండబాబు, అంకం రెడ్డి రామునాయుడు, ఉదయ్ పనసపాడు సర్పంచ్ చీకట్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.